అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 25-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 93 | Published from Khammam, Hyderabad, Rangareddy, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

డీయూ ప్రతిపాదన వివాదాస్పదం

- అంబేద్కర్ ఫిలాసఫీపై యూజీ కోర్సు తొలగింపునకు సిఫారసు
- సంబంధిత విభాగం, విద్యావేత్తల నుంచి విమర్శలు



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఫిలాసఫీపై అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) కోర్సును తొలగించాలన్న ఢిల్లీ యూనివర్సిటీ (డీయూ) ప్రతిపాదన వివాదాస్పదమవుతున్నది. డీయూ స్టాండింగ్ కమిటీ చేసిన ఈ ప్రతిపాదనపై యూనివర్సిటీ ఫిలాసఫి డిపార్ట్‌మెంట్ నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోర్సును అలాగే ఉంచాలని సదరు విభాగం డీయూ వైస్ ఛాన్సలర్‌ను కోరింది. ఈ విషయంలో ఇటు దేశంలోని విద్యావేత్తలు, నిపుణుల నుంచి సైతం వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంబేద్కర్ మహనీయుడి ...9లో



బాయ్‌కాట్...

పార్లమెంట్ భవన ప్రారంభానికి ప్రతిపక్షాలు దూరం

రాష్ట్రపతిని విస్మరించడం ప్రజాస్వామ్యంపై దాడేనని మండిపాటు

రాజ్యాంగ స్ఫూర్తికి భంగమని విమర్శ

పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి దూరంగా ఉండాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. తాము ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు 20 పార్టీలు ప్రకటించాయి. కాంగ్రెస్, ఆమ్ఆద్మీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సీపీ (ఐ) ఎం, సీపీఐ, ఆర్ఎస్పీ, ఆర్జేడీ, జేడీయూ, ఎన్సీపీ, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), జేఎంఎం, వీసీకే, ఆర్ఎల్డీ, ఎండీఎంకే, ముస్లింలీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు బుధవారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి.

న్యూఢిల్లీ :నూతన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి కాకుండా తానే ప్రారంభించాలని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని ఇరవై ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో నిరసిం చాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాజకీయ ప్రయోజనం పొందేందుకే ప్రధాని ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డాయి.

కనీసం రాష్ట్రపతికి ఆహ్వానం సైతం అందించక పోవటం దుర్మార్గమని విమర్శించాయి. పైగా జాతీయోద్యమం నుంచి పలాయనం చేసి, బ్రిటీష్ వారి సేవలో మునిగిన కరడుకట్టిన హిందూత్వ వాది వీడీ సావర్కర్ జయంతి రోజు పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడాన్ని కొన్ని పార్టీలు తప్పుపట్టాయి. ప్రతిపక్షాల నిర్ణయంపై బీజేపీ నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అందరినీ ఆహ్వానించామని, రావడం రాకపోవడం వారి విజ్ఞతకే వదిలేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రతిపక్షాలు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ కోరారు.

మోడీ నిర్ణయం అప్రజాస్వామికం

'రాష్ట్రపతిని పూర్తిగా విస్మరించి, తానే పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని మోడీ నిర్ణయించడం మన ప్రజాస్వామ్యానికి అవమానకరమే కాకుండా దానిపై దాడి చేయడమే అవుతుంది. రాష్ట్రపతి పదవిని కించపరచడానికే ఇలాంటి అమర్యాదకరమైన చర్యకు పాల్పడుతున్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి కూడా ఇది భంగకరం. రాష్ట్రపతి పదవిని తొలిసారిగా మహిళా ఆదివాసీ నేత చేపట్టినందుకు జాతి యావత్తూ సంబరాలు జరుపుకుంటుంటే ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం ఆ స్ఫూర్తిని తక్కువ చేయడమే అవుతుంది. అప్రజాస్వామిక చర్యలు ప్రధానికి కొత్త కావు. ఆయన పార్లమెంటును ఏనాడూ ఖాతరు చేసింది లేదు. ప్రతిపక్ష సభ్యులను అనర్హులను చేశారు. సభ నుండి సస్పెండ్ చేశారు. వారు ప్రజా సమస్యలను లేవనెత్తితే మౌనం వహించారు. ప్రజాస్వామ్య ఆత్మను పార్లమెంట్ నుండి గెంటివేస్తే కొత్త భవనంలో ఏమి విలువ ఉంటుంది?' అని ప్రతిపక్షాలు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించాయి.

రాష్ట్రపతే ఎందుకు ప్రారంభించాలి?

ఈ నెల 28న జరిగే పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధానికి దారితీస్తోంది. ఈ భవనాన్ని ప్రధాని మోడీ ప్రారంభించడాన్ని ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయి. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి, పార్లమెంటుకు విడదీయరాని సంబంధం ఉంది. పార్లమెంటులో రాష్ట్రపతి ఒక భాగం. అందుకే నూతన భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ నేతలు మనీష్ తివారీ, శశి థరూర్‌లు ఇదే డిమాండ్ వినిపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి తప్పుడు భాష్యం చెబుతోందని కేంద్ర మంత్రి హర్‌దీప్ పూరి విమర్శించారు. అయితే దీనిపై తివారీ ఘాటుగానే స్పందించారు. పూరి వేరే రాజ్యాంగాన్ని చదువుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగంలోని 79వ అధికరణను ప్రస్తావించారు. దేశానికి పార్లమెంట్ ఉండాలని, అందులో రాష్ట్రపతి, ఉభయసభలు భాగస్వాములని ఆ అధికరణ చెబుతోందని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి కార్యనిర్వాహక, శాసనపరమైన, న్యాయపరమైన, అత్యవసర, సైనిక అధికారాలు ఉంటాయి. శాసనపరమైన అధికారాలలో ఉభయసభలు.... (ఎగువసభ రాజ్యసభ, దిగువసభ లోక్‌సభ) కూడా ఉంటాయి. రాజ్యాంగంలోని 74(1) అధికరణ ఏం చెబుతోందంటే... ప్రధాని నాయకత్వంలో మంత్రిమండలి పనిచేస్తూ రాష్ట్రపతికి ...9లో

ఇంకా నిర్ణయం తీసుకోలేదు : ఎంపీ కేకే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి వెళ్లేది.. లేనిది గురువారం చెబుతామని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎంపీ కే.కేశవరావు తెలిపారు. పార్లమెంట్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలన్న అంశంపై ఇంకా తమ పార్టీ నిర్ణయం తీసుకోలేదని, దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

జార్ఖండ్‌లో రాష్ట్రపతి



న్యూఢిల్లీ : వివిధ కార్యక్రమాలకు హాజరయ్యే నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం జార్ఖండ్ చేరుకున్నారు. ఆమె మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారు. రాంచీలో నిర్మించిన హైకోర్ట్ నూతన భవనాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. కుంతిలో కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ గురువారం నిర్వహించే ...9లో

11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాల్సిందే

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై కొన్ని సెక్షన్లలో అసంతృప్తి

- అపరిష్కృత సమస్యలపై జూన్‌లో ఆందోళనా పోరాటాలు
- 111 జీవోపై పారదర్శకంగా విపక్షాలతో చర్చించాలి
- లెఫ్ట్ తోడ్పాటుంటే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కమ్యూనిస్టుల తోడ్పాటు ఉంటేనే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వచ్చే అవకాశముందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఆ ప్రభావం ఉంటుందని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశానంతరం బుధవారం తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించామని చెప్పారు. రాజకీయ బలాబలాలను అంచనా వేశామన్నారు. ప్రస్తుతానికి బీఆర్ఎస్ మొదటిస్థానంలో, కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంటాయని వివరించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వంపై కొన్ని సెక్షన్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నదని అన్నారు. పదేండ్ల నుంచి అధికారంలో ఉండడం వల్ల సహజంగానే అసంతృప్తి ఉంటుందన్నారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు జరపకపోవడం వల్ల, అనేక విషయాల్లో అప్రజాస్వామిక పద్ధతులను అవలంభించడం కారణంగా ఈ అసంతృప్తి పెరుగుతోందని చెప్పారు. ఇటీవల కొన్ని సెక్షన్ల డిమాండ్లు నెరవేర్చడంపై సీఎం కేసీఆర్ దృష్టి సారించారని వివరించారు. వీఆర్ఏలు, జేపీఎస్‌లు, కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ, బీసీలకు లక్ష రూపాయల సాయం వంటి చర్యలతో ఈ అసంతృప్తి కాస్త తగ్గిందన్నారు.

వచ్చేనెల 24 నుంచి పోడు భూములకు పట్టాలను పంపిణీ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామమేగానీ, ఎంత మందికి ఇస్తారనేదానిపై అయోమయం సరికాదన్నారు. అర్హత ఉన్న గిరిజనులందరికీ పోడు పట్టాలు వస్తాయా?అన్నది చర్చనీయాంశంగా మారిందని చెప్పారు. 11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాల్సిందేనని ఆయన ...3లో

కేరళలో నేటి నుంచి ఈ-పాలన



తిరువనంతపురం : ఎల్డీఎఫ్ పాలనలో కేరళ రాష్ట్రం మరో ఘనతను సొంతం చేసుకుంటున్నది. నేటి నుంచి ఆ రాష్ట్రం పూర్తి స్థాయి ఈ-పాలన రాష్ట్రంగా అవతరించనున్నది. ఈ విషయాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించనున్నారు. ఈ-పాలనతో ప్రభుత్వ సేవలు డిజిటల్ రూపంలో, పారదర్శకంగా, శీఘ్రంగా అందనున్నాయి. డిజిటల్ అక్షరాస్యతను సాధించటంతో పాటు కేరళను 'మొత్తం ఈ-పరిపాలన గల రాష్ట్రం'గా ప్రకటించటం అనేది విజ్ఞాన ఆధారిత సమాజం, ఆర్థిక వ్యవస్థ వైపు దక్షిణాది ...2లో

ఇంకెప్పుడు కొంటారు..?



- ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై రైతుల ఆగ్రహం
- తడిచిన, మొలకెత్తిన ధాన్యం కొనట్లేదని ఆవేదన
- సొసైటీ కార్యాలయం ఎదుట ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన

నవతెలంగాణ-బోధన్ / భువనగిరిరూరల్/ మహబూబాబాద్

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనుకున్న రైతన్నలు సొసైటీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్ల తీరుతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అసలే కొనుగోళ్లలో ఆలస్యం.. మిల్లర్ల దోపిడీతో సతమతమవుతుండగా.. మరోవైపు అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయి రంగు మారి మొలకెత్తింది. అయితే, ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా క్షేత్రస్థాయిలో జరగడం లేదు. దాంతో విసుగు చెందిన ఓ రైతు మొలకెత్తిన ధాన్యాన్ని బుధవారం సొసైటీ ఎదుట కుమ్మరించి తన ఆవేదన వ్యక్తం చేశాడు. మరోచోట క్వింటాకు 5 కిలోల తరుగు తీస్తుండటంతో రైతులు రాస్తారోకో చేశారు. ఇంకోచోట ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ వడ్లకు నిప్పు పెట్టారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...

నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రానికి చెందిన రైతు కుంట్ల సాయిలు ధాన్యం వర్షానికి తడిసి రంగు మారింది. దాన్ని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు తీసుకోవడం లేదని విసుగుచెంది బుధవారం ఒక ట్రాలీ లోడు ధాన్యాన్ని సొసైటీ ఎదుట గుమ్మరించాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలాగే ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. ఈ సందర్భంగా రైతు కుంట్ల సాయిలు మాట్లాడుతూ.. గత నెలలో కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోయి రంగు మారి మొలక వచ్చిందని తెలిపారు. అయినా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రకటనలు చేస్తున్నా కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి రంగు మారిన, ...3లో

ఐఆర్బీ సంస్థకు టెండర్ ఎలా ఇస్తారు..?



- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆ సంస్థకే వంత పాడుతున్న కేటీఆర్ : రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఓఆర్ఆర్ టెండర్ దక్కించుకున్న ఐఆర్బీ సంస్థ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చిన 30 రోజుల్లో..టెండర్ మొత్తంలో 10 శాతం అడ్వాన్స్‌గా చెల్లించాలి. ఆ ప్రకారం ఐఆర్బీ సంస్థ రూ. 7,388 కోట్లలో రూ.738 కోట్లను ...9లో





గుడిసెల కూల్చివేత.. ఉద్రిక్తత

అడ్డుకున్న మహిళలు

- అటు అరెస్టులు.. ఇటు కూల్చివేతలు
- వందలాది మంది అరెస్ట్
- ప్రజా ప్రతిఘటనతో వెనుతిరిగిన అధికార యంత్రాంగం

నవతెలంగాణ-మహబూబాబాద్

రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలపై అధికార యంత్రాంగం మూకుమ్మడిగా దాడి చేసింది. గింత జాగ కోసం పోరాడుతున్న పేదలపై కనికరం చూపకుండా గుడిసెలు వేసుకుంటా వుంటే.. తొలగిస్తూ వస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీసులను తోడు తీసుకొచ్చుకుని తెల్లవారు జామునే గుడిసెల ప్రాంతానికొచ్చారు. అడ్డుకున్న పేదలను ఓ వైపు అరెస్టు చేస్తూనే.. మరోవైపు కూల్చివేతలు కానిచ్చారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమీపంలోని కురవి రహదారి వెంట బుధవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. సర్వే నెంబర్ 255లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ దాదాపు రెండు వేల మంది ...9లో

జూన్ డెడ్‌లైన్ ?

బండిని మార్చాలి..కవితను అరెస్టు చేయాలి



అంతా పైకి బాగానే కనిపిస్తున్నప్పటికీ తెలంగాణ బీజేపీలో అంతర్గత పోరు తారాస్థాయికి చేరుకున్నట్టు కనిపిస్తున్నది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్ష సీటు చుట్టూ రాజకీయం నడుస్తున్నది. బండి సంజయ్‌ని అధ్యక్ష స్థానం నుంచి తప్పిస్తేనే రాష్ట్రంలో బీజేపీ మరింత ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అధిష్టానంపై అసంతృప్తి గ్రూపు తీవ్రస్థాయిలో ఒత్తిడి పెంచుతున్నట్టు తెలిసింది. ఈ విషయంలో ఆ పార్టీ అధిష్టానానికి జూన్ నెలాఖరు వరకు డెడ్‌లైన్ విధించినట్టు ప్రచారం జరుగుతున్నది.

- కేసీఆర్ ఆస్తులపై విచారణ జరపాల్సిందే
- బీజేపీ అధిష్టానానికి అసంతృప్తుల అల్టిమేటం
- లేకుంటే మా దారి మేం చూసుకుంటామని హెచ్చరిక
- రాజగోపాల్‌రెడ్డితో దిగ్విజయ్ సింగ్ చర్చలు !

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధానంగా బండి సంజయ్ స్థానంలో ఈటలను అధ్యక్షునిగా నియమించాలనీ, కవితను అరెస్టు చేయడంతో పాటు కేసీఆర్ కుటుంబం ఆస్తులపై విచారణ జరిపించాలనే డిమాండ్లను ప్రధానంగా ప్రస్తావించినట్టు తెలిసింది. జూన్ నెలాఖరులోగా అధ్యక్షున్ని మార్చకపోతే తమ దారి తాము చూసుకుంటామని అల్టిమేటం జారీచేశామని రాజగోపాల్‌రెడ్డి తన అనుచరుల వద్ద బహిరంగంగానే చెప్పినట్టు ప్రచారం జరుగుతున్నది. తనతో కాంగ్రెస్ నేత దిగ్విజయ్‌సింగ్ సంప్రదింపులు జరిపి ఆ పార్టీలోకి తిరిగి రావాలని కోరారని కూడా ఆయన అనుచరుల వద్ద ప్రస్తావించినట్టు వినికిడి. అయితే, రాజగోపాల్‌రెడ్డి ఇప్పటికైతే తన నిర్ణయాన్ని స్పష్టంగా తెలపలేదని తెలిసింది. ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తదితర అసంతృప్త నేతలు దక్షిణ భారతదేశ రాజకీయాలకు సంబంధించిన బ్లూప్రింట్‌ను అధిష్టానం వద్ద ఉంచినట్టు ప్రచారం జరుగుతున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో సీఎం ఎవరు?, ప్రతిపక్ష పార్టీల అధ్యక్షులు ఎవరు? వారిలో బలమైన నేతలెవరు? అనే అంశం కూడా ఎన్నికల ఫలితాల్లో కీ రోల్ పోషించే అవకాశం ఉంటుంది. మొదటి నుంచీ దక్షిణాది రాష్ట్రాల్లో మత విద్వేషాలను ప్రజలు సహించరు. వాటిని భుజాన వేసుకుని వచ్చే పార్టీలకు తగిన బుద్ధి చెబుతూనే ఉంటారు. విద్వేషపూరిత రాజకీయాలు చేస్తే ప్రజలు మరింత దూరమయ్యే ప్రమాదముంది. ఈ పరిణామాలన్నింటినీ వివరిస్తూ ఇందిరాగాంధీ హత్య తర్వాత దేశమంతటా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీయగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన ఫలితాలు, రాష్ట్ర ఏర్పాటు తర్వాత వచ్చిన ఎన్నికల రిజల్ట్, తాజాగా కర్నాటకలో బీజేపీకి ఎదురైన పరాభవం, బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు, ఇలా ప్రతి అంశాన్నీ అధిష్టానం ఎదుట పూసగుచ్చినట్టు వివరించినట్టు తెలిసింది. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ...2లో

హైదరాబాద్‌లో స్టెమ్‌క్యూర్స్ ల్యాబ్

దేశంలోనే అతిపెద్ద ప్రయోగశాల ఏర్పాటు : కేటీఆర్



నిక్కీహాలితో కేటీఆర్...

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకు మరో పెట్టుబడి రానున్నది. స్టెమ్ క్యూర్స్ కంపెనీ హైదరాబాద్‌లో తయారీ ల్యాబ్‌ని ఏర్పాటు చేసేందుకు ముందు కొచ్చింది. ఈ ల్యాబ్ ప్రధానంగా స్టెమ్ చికిత్సపై దృష్టి సారిస్తుంది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద స్టెమ్ సెల్ మ్యానిఫ్యాక్చరింగ్ ప్లాంట్. దాదాపు 54 అమెరికన్ మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ తయారీ యూనిట్‌తో 150 మందికిపైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ స్టెమ్ క్యూర్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సాయిరాం అట్లూరితో ...2లో

హైదరాబాద్‌లో స్టెమ్‌క్యూర్స్ ల్యాబ్

(మొదటిపేజీ తరువాయి)

బోస్టన్ నగరంలో సమావేశం అయ్యారు. అమెరికాలో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాన్ని భారతదేశానికి తీసుకొచ్చి తీవ్రమైన వ్యాధులకు స్టెమ్ సెల్ ఉత్పత్తులతో చికిత్సను అందించడమే ఈ కంపెనీ లక్ష్యం.

ప్రపంచ మెడికల్ ఇన్నోవేషన్‌కు తన సొంత నగరమైన హైదరాబాద్ హబ్‌గా మారిందని సాయిరాం అట్లూరి సంతోషం వ్యక్తం చేశారు. తమ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి కేటీఆర్ అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

స్టెమ్ క్యూర్స్ కంపెనీని హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. కంపెనీ పెట్టుబడి ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన సంస్థకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అత్యంత తీవ్రమైన వైద్య, ఆరోగ్య సమస్యలకు స్టెమ్ సెల్ థెరపీతో పరిష్కారం లభిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ అత్యాధునిక చికిత్సా విధానాలు దేశంలో విస్తృతంగా అందుబాటులోకి రావాలన్నారు. స్టెమ్ క్యూర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ల్యాబ్‌తో దేశంలో ఈ చికిత్సా విధానాలు అందరికి అందుతాయన్న ఆశాభావాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు.

నల్లగొండలో ఐటీ టవర్
త్వరలోనే ప్రారంభం
ముందుకొచ్చిన సొనాటా సాఫ్ట్‌వేర్

నల్లగొండ పట్టణానికి ఐటీ పరిశ్రమ రానున్నది. త్వరలో ప్రారంభం కానున్న ఐటీ టవర్‌లో తన కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ సొనాటా ముందుకొచ్చింది. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా నల్గొండ ఐటీ టవర్‌లో సుమారు 200ఉద్యోగాలను సొనాటా సాఫ్ట్‌వేర్ కల్పించనున్నది.

సొనాటా సాఫ్ట్‌వేర్ కార్య నిర్వాహక ఉపాధ్యక్షులు శ్రీని వీరవెల్లి మంత్రి కేటీఆర్‌తో అమెరికాలోని బోస్టన్ నగరంలో సమా వేశం అనంతరం ఈ ప్రకటన వెలువడింది. బ్యాం కింగ్, ఫైనాన్షియల్ సెక్టార్, ఆరోగ్య రంగం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో సేవలు అందించేందుకు అవసర మైన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ ఇన్నోవేషన్ల కోసం సొనాటా కార్యకలాపాలు నిర్వహించనున్నది. ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించనున్న కంపెనీ స్థానిక యువతకు టెక్నాలజీ రంగంలో నైపుణ్య శిక్షణ కల్పించ నుంది. మంత్రి కేటీఆర్ తో జరిగిన సమావేశంలో తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్నాథ్‌రెడ్డి ఉన్నారు.

ఇంజినీరింగ్ ప్రిన్సిపాళ్ల విద్యార్హతలపై విచారణ చేపట్టాలి

డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంజినీరింగ్ కాలేజీల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్ల విద్యార్హతలపై విచారణ చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని జేఎన్టీయూహెచ్ పరిధిలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా సరైన విద్యార్హత లేని వ్యక్తులను యాజమాన్యాలు ప్రిన్సిపాళ్లు గా నియమిస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటా ఇంజినీరింగ్ కళాశాలల్లో ర్యాటిఫికేషన్ పేరుతో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ, యాజమాన్యాల పైరవీలకు తలొగ్గి అనుమతులిస్తున్నారని తెలిపారు. ఫలితంగా నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేస్తున్నారని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం, యాజమాన్యాల బాధ్యతా రాహిత్యం మూలంగా విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో తనిఖీల సందర్భంగా ర్యాటిఫికేషన్ కోసం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తే వాటిల్లో కేవలం పది మంది లోపు మాత్రమే అర్హతలు ఉన్నట్టు గుర్తిస్తున్నారని తెలిపారు. ఏఐసీటీఈ నిబంధన ప్రకారం 15 ఏండ్ల బోధనానుభవంతో పాటు పీహెచ్‌డీ కలిగి ఉంటేనే ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పని చేసేందుకు అర్హులని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేరుమోపిన ఇంజినీరింగ్ కళాశాలలన్నీ ఏఐసీటీఈ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తూ నాణ్యతా ప్రమాణాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

మా భూముల జోలికొస్తే దేనికైనా సిద్ధమే

- అసైన్డ్ భూ బాధితుల హెచ్చరిక

అండగా ఉంటాం : అఖిల పక్ష సమావేశంలో కోదండరాం, సర్వే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మా తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్నాం. అవే మాకు జీవనాధారం. లేఅవుట్‌ల పేరుతో ప్రభుత్వం అసైన్డ్ భూములను గుంజుకుంటున్నది. మా భూముల జోలికొస్తే దేనికైనా సిద్ధమే' అని భూ బాధితులు హెచ్చరిస్తున్నారు. బాధితులకు అండగా ఉంటామని అఖిలపక్షపార్టీల నేతలు భరోసా ఇచ్చారు. 'ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వాలు కేటాయించిన అసైన్డ్ భూములను అక్రమంగా గుంజుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి' అంశంపై తెలంగాణ భూ రక్షణ సమితి(టీబీఆర్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం సోమాజీగుడ ప్రెస్‌క్లబ్‌లో బుగ్గ మైసయ్య అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ భూమి ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని, వెట్టి నుంచి విముక్తి చేసిందని అన్నారు. భూమినే నమ్ముకుని బతుకుతున్న రైతును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తున్నదని విమర్శించారు. రైతుల భూములను కబ్జాదారులు అక్రమిస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేవారని, కానీ నేడు ప్రభుత్వమే కబ్జా చేస్తున్నదని ఎద్దేవా చేశారు. రైతుల దగ్గర భూమి తగ్గిపోతున్నదని, ఫామ్‌హౌస్‌లు పెరుగుతున్నాయని తెలిపారు. పరిశ్రమల పేరుతో అసైన్డ్ భూములను ప్రభుత్వం గుంజుకుంటున్నదని చెప్పారు.

లేఅవుట్లు, రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ పేరుతో అసైన్డ్ భూములను తీసుకుంటున్న ప్రభుత్వానికి పరిహారం ఇవ్వడానికి చేతులురావడంలేదని విమర్శించారు. జూన్ 2 నుంచి కేసీఆర్ భజన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, అందులో ఒక రోజు సంక్షేమ దినంగా పాటించాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ దినం రోజునే భూ బాధితులంతా నిరసన దినంగా పాటించాలని, తమ మద్దతు కూడా ఉంటుందని పిలుపునిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ దళిత ద్రోహి అని అన్నారు. పేదల భూములను లాక్కొని పెద్దలకు మేలు చేయడానికే ధరణి తీసుకొచ్చారని విమర్శించారు. పేదలకు సంబంధించిన అసైన్డ్ భూముల్లో లేఅవుట్లు చేస్తున్న ప్రభుత్వం పెద్దల భూముల్లో చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. అసైన్డ్ భూములను లాక్కోవడానికి అప్పటి సీఎం వైఎస్ఆర్ ప్రయత్నిస్తే తాము అడ్డుకున్నామని చెప్పారు. కోనేరు రంగారావు సిఫార్సులను అమలుచేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు.

తన వల్లే తెలంగాణ వచ్చిందని, పార్లమెంట్‌లో తెలంగాణ గురించి మాట్లాడింది తానేనని చెప్పారు. తెలంగాణ రావడానికి తాను, మీరాకుమార్, సుశీల్‌కుమార్ షిండేనే కారణమని, వీరంతా మాదిగ బిడ్డలని గుర్తుచేశారు.

తెలంగాణ భూ రక్షణ సమితి అధ్యక్షులు బుగ్గ మైసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 6లక్షల ఎకరాల భూదాన్ భూముల్లో వినోబావే లక్ష ఎకరాలు పేదలకు పంచారని, మరో 5లక్షల భూములు కేసీఆర్ చేతిలో ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం 12ఏండ్లపాటు సాగుచేస్తే అసైన్డ్ భూములు పట్టా భూములుగా మారుతాయని, అయినా రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా గుంజుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూ రక్షణ సమితి చైర్మెన్ రాపోలు రాములు, సలహాదారులు చింతా స్వామి, భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

జూన్ డెడ్‌లైన్ ?

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో బీజేపీ మరింత దూకుడు పెంచాలంటే బండి సంజయ్ సామర్థ్యం సరిపోదని కూడా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. బండిని తొలగిస్తే పాత బీజేపీ శ్రేణుల్లో వ్యతిరేకత వస్తుందని భావిస్తే...సంజయ్‌కి గౌరవప్రదంగా మరో పదవి ఇచ్చి అయినా సరే పక్కకు తప్పించాలని ఒత్తిడి పెంచినట్టు తెలిసింది. తామంతా కేసీఆర్ బాధితులమనీ, ఆయన్ను ఓడించే లక్ష్యంతో పనిచేస్తున్నామని కుండలు బద్దలు కొట్టినట్టు సమాచారం. రాష్ట్ర అధ్యక్షున్ని మార్చకుండా, కేసీఆర్ కుటుంబంపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి చేయకుండా ఉంటే తాము మరో ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి ఉంటుందని అల్టిమేటం జారీచేసినట్టు విశ్వసనీయ సమాచారం.

కేరళలో నేటి నుంచి ఈ-పాలన

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రయాణంలో ఒక ప్రధాన అడుగు అని కేరళ ప్రభుత్వం తాను విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది. కేరళ సంపూర్ణ అక్షరాస్యత కలిగిన భారత రాష్ట్రంగా అవతరించి, సంపూర్ణ ఈ- అక్షరాస్యత సమాజంగా మారాలనే తపనను ప్రారంభించిన దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ అద్వితీయ విజయం.. ప్రభుత్వం కోరుకునే దూర దృష్టితో కూడిన విధాన కార్యక్రమాల ద్వారా గ్రహిం చబడిందని వెల్లడించింది. కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ (కేఎఫ్ఓఎన్) ఈ దిశలో నిర్ణయాత్మక ముందడుగు అవుతుందనీ, ఇంటర్నెట్ యాక్సెస్ పౌరుల హక్కుగా ప్రకటించిన భారత రాష్ట్రంగా కేరళ నిలుస్తుందని వివరించింది. భారత ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ ఈ-సర్వీస్ డెలివరీ అంచనాలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది అని పేర్కొన్నది.

ఇలా ఇచ్చి..అలా గుంజుకున్నారు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు అందని పరిహారం

- ఏండ్లు గడుస్తున్నా ఎదురుచూపులే
- పెరుగుతున్న దాడులు
- పట్టించుకోని పాలకులు
- అటకెక్కిన హైపవర్ కమిటీ

ఎస్సీ ఎస్టీ లైంగిక దాడి బాధితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రభుత్వం అలా చూపించి..ఇలా తిరిగి తీసుకుంది. వారికి చెందాల్సిన రూ.10 కోట్ల నిధులను దారి మళ్ళించింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో రూ.5 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 5 కోట్లను జమచేసి మొత్తం పది కోట్లకు బడ్జెట్ రిలిజ్ అర్డర్ ఇచ్చింది. అయితే ఆ డబ్బును కలెక్టర్‌ల ఖాతాలకు పంపిన గంట వ్యవధిలో తిరిగి ప్రభుత్వ ఖాతాలోకి మళ్లించింది. దీంతో బాధితులకు అందాల్సిన పరిహారం ఆలస్యమవుతున్నది.అది ఎప్పుడొస్తదా అని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారు. చెప్పులరిగేలాగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అదిగో..అదిగో అంటూ అధికారులు బాధితులను మభ్యపెడుతున్నారు తప్పితే, వారికి పరిహారం అందించటంలేదు. తక్షణ సహాయం, నష్టపరిహారం, పునరావాసం భిక్ష కాదు.. అది బాధితుల చట్టబద్ధమైన హక్కు అని మరిచి పోతున్నారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదైన ఏడు రోజుల్లో మొదటి దశ నష్టపరిహారం చెల్లించాలి. చార్జీషిటు వేసిన తర్వాత రెండో దశను పూర్తి చేయాలి. నిందితులకు శిక్ష పడిన తర్వాత చివరి దశ నష్టపరిహరం చెల్లించి పునరవాసం కల్పించాలి. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 వేల మంది బాధితులకు నష్టపరిహారం అందాల్సి ఉంది. మొదటి, రెండో, మూడో దశల్లో చెల్లించాల్సిన నష్టపరిహారం బాధితులకు సక్రమంగా అందటం లేదు. వారికి పునరావాసం కల్పించాలని చట్టం చెబుతున్నా..ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవటం లేదు. చట్ట నిబంధనలను సర్కార్ ఖాతరు చేయటంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెరుగుతున్న దాడులు..

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తొమ్మిదేండ్ల కాలంలో అవి 836 శాతం పెరిగాయి. రాష్ట్రం వచ్చిన కొత్తలో 287 అట్రాసిటీ కేసులు నమోదైతే.. 2020-21 నాటికి వాటి సంఖ్య 2,689కి పెరిగింది. తెలంగాణ అవిర్భావం తర్వాత ఒకే ఏడాదిలో అన్ని కేసులు నమోదు కావడంపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నమోదైన కేసులే ఇన్ని ఉంటే..ఇక స్టేషన్ వరకు రాని కేసులెన్నో..పెద్ద మనుషుల ఒప్పందాలతో పరిష్కారమైన కేసులు ఇంకెన్నో.. మరో పక్క కేసులు పెట్టడానికి బాధితులు స్టేషన్‌కు వెళ్లిన సమయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా బాధితులు ఆ కమిషన్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసులమంటూనే బాధితుల పట్ల ఇలా వ్యవహరించటమేంటని సామాజిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ఇది వేధింపుల లెక్క

సంవత్సరం	ఎస్సీ	ఎస్టీ	మొత్తం
2014-15	204	83	287
2015-16	620	167	787
2016-17	794	213	1,007
2017-18	937	306	1243
2018-19	875	277	1152
2019-20	908	276	1184
2020-21	1768	921	2689
2021-22	-	-	-
2022-23	-	-	-
మొత్తం	6106	2243	8818

(2021,2022-23 సంవత్సరాల కేసులు వెల్లడి కానందున ఇక్కడ పొందుపర్చలేదు.)



ఒక్క ఎస్సీలపైనే 6,106 దాడులు

రాష్ట్రంలో ఇప్పటి దాకా 8,818 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. అందులో ఎస్సీలపైనే 6,106 దాడులున్నాయి. ఎస్టీలకు సంబంధించి 2,243 కేసులు నమోదయ్యాయి. 2014లో 204 మంది దళితులపై దాడులు జరగ్గా, 2020-21 నాటికి వాటి సంఖ్య 1,768కు పెరిగింది. వీటిలో మహిళలపై లైంగిక వేధింపుల కేసులు కూడా ఉన్నాయి. ఇవి నమోదైన కేసులే. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా రాజీ చేసుకున్న కేసులు ఇంకా చాలానే ఉన్నాయి.

పరిహారమూ ఇవ్వలే..

మామూలుగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైతే.. రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ కింద బాధితులకు అందే పరిహారంలో మైనర్ అయితే 25 శాతం, మేజర్ అయితే 50 శాతాన్ని ముందే అందించాల్సి ఉంటుంది. అది కూడా వారంలోగా ఇవ్వాలి. మిగతా మొత్తం చార్జిషీట్ నమోదయ్యాక ఇవ్వాలి. కానీ ఒక్క కేసులోనూ సమయానికి పరిహారం అందలేదు. లైంగిక దాడి, హత్య వంటి కేసుల్లో అదనపు పరిహారం కింద కుటుంబానికి మూడునెలలకు సరిపోయే రేషన్ ఇవ్వాలి. మూడు నెలల్లోపు అర్హతను బట్టి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇల్లు, గ్రామాల్లో అయితే మూడెకరాల భూమి ఇవ్వాలి. దీంతోపాటు ఇంట్లో పెద్ద మనిషి ఉంటే పింఛను కూడా ఇవ్వాలి. కానీ.. ఒక్క కేసులోనూ ఈ పరిహారం ఇవ్వకపోవటం గమనార్హం.

ఆలస్యంతో అవస్థలు..

సంబంధిత వ్యవస్థల నిర్లక్ష్యం మూలంగా కేసుల పరిష్కారంలో తీవ్ర ఆలస్యం జరుగుతున్నది. కేసుల నమోదును జిల్లాల్లో అయితే డీఎస్పీ, పట్టణాల్లో అయితే ఏసీపీని దర్యాప్తు అధికారిగా నియమించాలి. నెలలోపు దర్యాప్తు పూర్తి చేసి... రెండు నెలల్లోగా కోర్టులో చార్జిషీటు వేయాలి. తర్వాత 60 రోజుల్లోని కోర్టులో విచారణ జరగాలి. కానీ, ఇవేవీ సమయానికి జరగటం లేదని బాధితులు చెబుతున్నారు. 33 జిల్లాలకు 10 స్పెషల్ కోర్టులున్నాయి.

ఇందులో ఎస్సీ, ఎస్టీ కేసుల కంటే ఇతర కేసులే ఎక్కువగా విచారణకు వస్తున్నాయి. హత్య జరిగితే 6 నెలల్లోపే కేసును పూర్తి చేయాల్సి ఉన్నా ఆరేడేండ్లయినా కేసులు పూర్తి కావట్లేదు. 4,100 కేసుల విచారణలు ఇంకా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉండటాన్ని బట్టి పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

హైపవర్ కమిటీ ఊసే లేదు

ఎస్సీ, ఎస్టీలపై వేధింపులు, దాడులకు సంబంధించి చట్టబద్ధంగా సీఎం అధ్యక్షతన హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ ఏడాదికి రెండు సార్లు సమావేశం కావాలి. దీనిలో అట్రాసిటీ చట్టం అమలు, బాధితులకు పరిహారం, దర్యాప్తు వంటి విషయాలపై చర్చించాలి. ఇంత ముఖ్యమైన ఈ కమిటీ ఏర్పాటు ఊసే లేదు. ఆ కమిటీని ఎందుకు ఏర్పాటు చేయలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ ఏర్పాటు కాలేదు. నాలుగేండ్లుగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్, పాలకమండలి సభ్యుల నియామకం జరగలేదు. జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఉన్నప్పటికీ మూడు నెలలకోసారి జరగాల్సిన సమీక్షా సమావేశాలు జరగటం లేదు.

దళితులంటే నిర్లక్ష్యమెక్కువ..



తరతరాలనుంచి దళితులంటే అంటరాని వారుగా సమాజం చూస్తున్నది. అగ్రకులాలు ఆధునిక సమాజంలోనూ..ఈ వైఖరి కలిగి ఉన్నారు. అందుకే పెత్తందార్లు ఎస్సీ, ఎస్టీలపై నిత్యం ఎక్కడో ఒక చోట దాడులు చేస్తూనే ఉన్నారు. కుల అహంకార దాడులు చట్ట ప్రకారం నేరం. అయినా నిత్యకృత్యంగా జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు, కోర్టులు ఏమీ చేయలేవన్న ధైర్యం పెత్తందార్లలో ఉన్నది. తమకు అనుకూలంగా ఆ చట్టాలను మలుచుకోవచ్చని భావిస్తున్నారు. వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తే..కొంతలో కొంతైనా ఈ నేరాలు తగ్గుతాయి. కానీ..అమలులో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

శంకర్ జాతీయ కార్యదర్శి దళిత బహుజన ఫ్రంట్

చట్టాలున్నా.. అమలులో నిర్లక్ష్యం



దళితులపై పెత్తందారుల దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై లైంగిక వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు చట్టాలున్నా..వాటిని అమలు చేయటంలో నిర్లక్ష్యం కొనసాగుతున్నది. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక విచ్చల విడి దాడులు పెరుగుతున్నాయి. మనుధర్మాన్ని పాటించాల్సిందేనని చెబుతున్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా సనాతన ధర్మాలను ముందుకు తెస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రమాదకర పరిస్థితులు ఉత్పన్నమయ్యే స్థితి ఉన్నది. రాజ్యాంగ రక్షణకు సంఘటితంగా ఉద్యమించాల్సిందే.

టి స్కైలాబ్ బాబు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బాధితులకు నష్టపరిహారంలో నిర్లక్ష్యం తగదు..



ఎస్సీ, ఎస్టీ బాధితులకు పరిహారాన్ని అందించటంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. కేసులు నమోదు చేసుదే తక్కువ. నమోదైన కేసులకు పరిహారం చట్టబద్ధంగా చెల్లించటానికి తాత్సారం ఎందుకు? హైదరాబాద్‌లో నమోదైన కేసులకు రెండు కోట్లు అవసరమైతే.. రూ.40 లక్షలు, సిరిసిల్లా జిల్లాకు రూ.40లక్షలు అవసరమైతే కేవలం రూ.9లక్షలు మాత్రమే విడుదల చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. చట్ట ప్రకారం సమయానుకూలంగా నష్టపరిహారం అందించాలి.

బత్తుల రాంప్రసాద్ ఎంఎస్ఎస్ అధ్యక్షులు

---

11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. మూడు, నాలుగు లక్షల ఎకరాలకు పట్టాలిస్తారంటూ ప్రచారం జరుగుతున్నదని, అదే నిజమైతే దాన్ని సరిచేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పీఆర్సీ, డీఏల మంజూరు, ఇతర సమస్యలు, కార్మికులకు కనీస వేతనాల జీవో సవరణ, పంచాయతీ కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాలపై సీఎం కేసీఆర్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలంటూ తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం నిర్ణయించిందన్నారు.

బీజేపీ పెరుగుదలకు బ్రేక్

కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తున్నదని తమ్మినేని చెప్పారు. ఆర్నెళ్ల కిందే రాష్ట్రంలో బీజేపీ పెరుగుదల ఆగిపోయిందన్నారు. ఆ పార్టీ నాయకుల్లో అంతర్గత కుమ్ములాటలు బయటపడుతున్నాయని అన్నారు. కర్నాటక ఫలితాల ప్రభావం కాంగ్రెస్‌లో తాత్కాలికమే తప్ప రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ఉండకపోవచ్చని అన్నారు. అయితే బీఆర్ఎస్ చెప్తున్నట్టుగా వందకుపైగా సీట్లు సాధించే అవకాశం లేదన్నారు. 70 నుంచి 80 సీట్లతో అధికారంలోకి రావొచ్చని చెప్పారు.

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కమ్యూనిస్టుల తోడ్పాటు ఉంటే మరిన్ని ఎక్కువ సీట్లు సాధించే అవకాశం ఉంటుందన్నారు. కేంద్రం విధానాలపై వామపక్షాలను కలుపుకుని ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో బీఆర్ఎస్ చొరవ చూపడం లేదని, ఈ లోపాన్ని సరిచేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అపరిష్కృత సమస్యలపై వచ్చేనెలలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఇండ్లు, ఇండ్లస్థలాలు, పోడు భూములకు పట్టాలు, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ధరణి, రైతుల ఇబ్బందులు, పంట నష్టపరిహారం అందజేత వంటి సమస్యలపై ఆందోళనా పోరాటాలను నిర్వహిస్తామని వివరించారు. 111 జీవోను మరింత పారదర్శకంగా అన్ని పార్టీలతో చర్చించి ముందుకు సాగాలని కోరారు.

రాజకీయ లబ్ధికోసమే రూ.2 వేల నోట్ల రద్దు

రూ.రెండు వేల నోట్ల రద్దు అనవసర చర్య అని తమ్మినేని విమర్శించారు. రాజకీయ లబ్ధి పొందడం కోసమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల నల్లధనం నియంత్రణ, దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడేది ఏమీ లేదని చెప్పారు. గతంలో రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసినప్పుడే అది రుజువైందని వివరించారు. ఇప్పుడు రూ.రెండు వేల నోట్లు రద్దు చేయడం వల్ల వచ్చే ప్రయోజనం శూన్యమని విమర్శించారు.

లెఫ్టినెంట్ గవర్నర్లు, గవర్నర్ల వ్యవస్థ పనికిరానివని అన్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలపై ఆంక్షలు సరైనవి కావని చెప్పారు. ప్రభుత్వాలకే పూర్తి అధికారాలుండాలని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పును సీపీఐ(ఎం) బలపరుస్తున్నదని అన్నారు. ప్రతిపక్షాల ఐక్యతకు సంబంధించి రకరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రాల స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా అన్ని శక్తులూ ఏకం కావాలని చెప్పారు. ఎన్నికల తర్వాత బీజేపీయేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సరైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవి రాఘవులుతోపాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి ఉరివేసేందుకు మోడీ కుట్ర

ఏటా నిధుల కేటాయింపులో కోత

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



నవతెలంగాణ-మునగాల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ఉపాధికి ఉరేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని గణపవరం, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను ఆయన సందర్శించారు. కూలీలతో మాట్లాడారు యూపీఏ ప్రభుత్వం హయాంలో పోరాడి సాధించుకున్న చట్టాన్ని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక అనేక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. బడ్జెట్‌లో నిధులను కుదించి ఈ పథకాన్ని క్రమంగా కూలీలకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర బడ్జెట్‌లో 2 లక్షల 50 వేల కోట్లు కేటాయించాల్సింది పోయి ఈ ఏడాది రూ.65 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల వల్ల సాధించుకున్న ఈ చట్టాన్ని నీరుగారిచ్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి చట్ట రక్షణ కోసం జరిగే ఉద్యమంలో వ్యవసాయ కూలీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగటంతో పని దినాలు పడిపోతున్నాయని, ఫలితంగా వ్యవసాయ కూలీలు వలసలు పోతున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేందుకు సంవత్సరానికి ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు.. రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ పర్యటనలో ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు వేలిది పద్మావతి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య జిల్లా సహాయ కార్యదర్శి పటాన్ మైబెల్లి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు తదితరులు ఉన్నారు.

విత్తన భాండాగారంగా తెలంగాణ

ఈ ప్రాంతం విత్తనోత్పత్తికి అనుకూలం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- రాజేంద్రనగర్‌లో "విత్తన మేళా -2023" ప్రారంభం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణను ప్రపంచానికే విత్తన భాండాగారంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే రాష్ట్రం కొన్ని రకాల విత్తనాల్ని దిగుమతి చేసుకుంటున్నదని, భవిష్యత్తులో దీన్ని అధిగమించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన "విత్తన మేళా-2023"ను మంత్రి ప్రారంభించారు. కొంత మంది రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల్ని అమలు చేస్తుందని తెలిపారు. సాగునీటి సౌకర్యం పెరిగిందన్నారు. తెలంగాణ ప్రాంతం విత్తనోత్పత్తికి చాలా అనుకూలమైందని చెప్పారు. రైతాంగం ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణలో తయారయ్యే విత్తనాలకి ఇతర ప్రాంతాల్లో విపరీతమైన ఆదరణ ఉందన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ప్రపంచానికంతటికీ విత్తనాలు సరఫరా చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ విషయాలపై శాస్త్రవేత్తలు రైతులకి నిరంతరం అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పశుపోషణకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆహారశుద్ధి పరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని చెప్పారు. వివిధ వంగడాలపై విశ్వవిద్యాలయం రూపొందించిన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ప్రదర్శనల్ని తిలకించి విత్తనాలు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ కొండ బాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ కె.హనుమంతు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధీర్ కుమార్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.వెంకటరమణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ సుధారాణి, విత్తన సంచాలకులు డాక్టర్ పి.జగన్‌మోహన్ రావు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. విత్తన మేళాకు రైతులు తరలి వచ్చారు.

ఇంకెప్పుడు కొంటారు..?

(మొదటిపేజీ తరువాయి)

మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై సాలుర సొసైటీ సెక్రటరీ బస్వంతరావును వివరణ కోరగా, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారుల నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు రాలేదని చెప్పారు. అందువల్లే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. ఈపాటికే సాలుర కొనుగోలు కేంద్రంలో 4 వేల బస్తాలకు పైగా మొలకెత్తిన ధాన్యం ఉందని తెలిపారు.

ఐదు కిలోల తరుగు తీయడంపై ఆగ్రహం

తరుగు పేరుతో క్వింటా ధాన్యానికి ఐదు కిలోలు తగ్గించడాన్ని నిరసిస్తూ రైతులు యాదాద్రిభువనగిరి జిల్లా అనాజిపురం స్టేజి వద్ద ధర్నా నిర్వహించారు.పలువురు రైతులు మాట్లాడుతూ.. పరీక్షించిన తర్వాత సర్టిఫైడ్ చేసిన ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరుతో ఐదు కిలోలు తగ్గించడం సరైనది కాదన్నారు. మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సర్పంచ్ ఎదునూరి ప్రేమలతా మల్లేశం మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పోలీసులు, మిల్లర్ సంఘటనా స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. తరుగు తీయబోమని చెప్పడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, ఎదునూరి వెంకటేశం, గోగు శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, చంద్రయ్య, మహిళా రైతులు పాల్గొన్నారు.

ధాన్యానికి నిప్పు పెట్టి రాస్తారోకో

మహబూబాబాద్ జిల్లా ఈదులపూసపెల్లి గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆగ్రహించిన రైతులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామ శివారులో రహదారిపై పంటకు నిప్పు పెట్టి.. రాస్తారోకో చేశారు. సీఐ రమేష్ బాబు తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి రైతులను సముదాయించారు. అధికారులు వస్తే తప్ప రాస్తారోకో విరమించేది లేదని రైతుల మొండికేశారు. దీంతో పీఏసీఎస్ అధికారులు వచ్చి.. నేటి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వారం రోజులుగా కొనుగోలు కేంద్రానికి లారీలు రావడం లేదని, మిల్లుల్లో ధాన్యం అన్‌లోడ్ కాక ఎక్కడి లారీలు అక్కడే నిలిచిపోతున్నాయని వాపోయారు. దాంతో పీఏసీఎస్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రావుల వెంకటరెడ్డి ధాన్యం కొనుగోలు చేసేది లేదని చేతులెత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఔరంగాబాద్‌లో రోడ్డు ప్రమాదం

- సిద్ధిపేటకు చెందిన నలుగురు అన్నదమ్ములు మృతి
- బతుకుదెరువు కోసం వెళ్తుండగా ఘటన



నవతెలంగాణ-అక్కన్నపేట

మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లికి చెందిన నలుగురు మృతిచెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఎరుకుల కృష్ణ, సంజీవ్, సురేష్, వాసుగా పోలీసులు గుర్తించారు. అన్నదమ్ములు నలుగురూ కొన్నేండ్ల కిందట బతుకుదెరువు కోసం గుజరాత్‌లోని సూరత్‌కు వెళ్లారు. ఐదురోజుల కిందట వీరి స్వగ్రామమైన చౌటపల్లిలో బంధువు ఎరుకల కనుకయ్య మృతిచెందారు. అతడి అంత్యక్రియల కోసం ఈ నలుగురూ కుటుంబ సభ్యులతో కలిసి చౌటపల్లికి వచ్చారు. కుటుంబ సభ్యులను చౌటపల్లిలోనే ఉంచి అన్నదమ్ములు తిరిగి సూరత్‌కు మంగళవారం కారులో బయల్దేరారు. అదే రోజు రాత్రి మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు.

సంపాదకీయం

ఆణిముత్యాలు...

ప్రతిభ అన్నది ఏ ఒక్కరి సొత్తూ కాదు. పరికించి చూస్తే... నిశితంగా పరిశీలిస్తే ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక టాలెంట్ దాగుంటుంది. అలా ఒక్కొక్కరిలో దాగున్న ప్రతిభను వెలికితీసి... సానబడితే మట్టిలోంచి మాణిక్యాలు బయటకొస్తాయి. ఆ ఆణిముత్యాలు.. జాతిరత్నాలవుతాయి.

> ఈ విజేతల్లో అనేక మంది తొలి ప్రయత్నంలోనే విజయం సాధించలేదనే వాస్తవాన్ని గుర్తెరగాలి. వీరేగాదు... ఇప్పుడు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఉన్నతస్థాయి అధికారుల్లో పలువురు పది, ఇంటర్ తప్పిన వారు కూడా ఉన్నారనే విషయాన్ని గమనించాలి. ఆ తర్వాత వారు తమ బలహీనతలను అధిగమించి, బలాలను అంచనా వేసుకుని తమను తాము మలుచుకున్న తీరును, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వైనాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి.

మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో అలాంటి ఆణిముత్యాలే అద్భుతాలు సృష్టించాయి. ఇందులో 46 తెలుగు తేజాలు కూడా వికసించాయి... వందలోపు ర్యాంకుల్లో పదింటిని సాధించి... 'శభాష్...'అనిపించాయి. తద్వారా సరైన లక్ష్యం, కృషి ఉంటే దేన్నయినా సాధించవచ్చని ఆయా విజేతలు ప్రపంచానికి చాటి చెప్పారు. తద్వారా నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు.

ఈ టాపర్లలో మూడో ర్యాంకు సాధించిన నూకల ఉమా హారతి తెలంగాణ బిడ్డ. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఈ అమ్మాయి తన వైఫల్యాల నుంచి బయటపడి విజేతగా నిలిచిన తీరుకు మనం జేజేలు పలకాల్సిందే. 2017 నుంచి సివిల్స్ ప్రయత్నాలు మొదలెట్టిన ఈమె... 2019 నుంచి వరసగా సంబంధిత పరీక్షలను రాయటం... విఫలమవటం... నిరాశా నిస్పృహలకు లోనుకావటమనేది కొనసాగుతూ వచ్చింది. అయినా వైఫల్యాలకు వెరవకుండా, లోపాలు, లోటుపాట్లను సరిదిద్దుకుని ముందుకు సాగారు. పట్టువదలని విక్రమార్కుడిలా కఠోర శ్రమ చేసి... ఐదోసారి గమ్యాన్ని ముద్దాడారు.. లక్ష్యాన్ని చేరుకున్నారు. ఇది ఉమా హారతి విజయగాథ.



ఇక కుమురం భీం జిల్లాకు చెందిన డోంగ్రీ రేవయ్యది మరో కన్నీటి వ్యథ. బాల్యంలోనే తండ్రిని కోల్పోయినప్పటికీ అది ఆయన విద్యాతృష్ణను అడ్డుకోలేకపోయింది. మధ్యాహ్న భోజన కార్మికురాలైన ఆయన తల్లి... తద్వారా వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోకపోవటంతో కూలి పనులకు వెళ్లేది. చిన్నతనంలోనే ఇలాంటి ఎన్నో కష్టాలు... కన్నీళ్లను చవి చూసిన రేవయ్య... ఏనాడూ చదువు మీద మమకారాన్ని కోల్పోలేదు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుకున్న ఆయన... ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, మద్రాసు ఐఐటీలో 737 ర్యాంకు సాధించారు. కానీ అక్కడికి వెళ్లటానికి సైతం డబ్బుల్లేని దైన్యస్థితి. అప్పుడు మానవత్వం ఉన్న కొంతమంది దాతలు ఆదుకోవటంతో ఆయన అక్కడ కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి... తనేంటో, తన ప్రతిభేంటో చాటి చెప్పారు. ఓఎన్‌జీసీలో అత్యున్నత స్థాయి ఉద్యోగం వచ్చినా... తన జీవితాశయాన్ని నెరవేర్చుకోవటానికి సివిల్స్ వైపు అడుగులేశారు. గతేడాది రెండు మార్కుల తేడాతో తృటిలో అవకాశాన్ని కోల్పోయినా నిర్లిప్తతకు, నైరాశ్యానికి ఎక్కడా చోటివ్వలేదు. 'శ్రమ నీ ఆయుధమైతే.. విజయం నీ బానిస అవుతుంది...' అనే రీతిలో మరోసారి ప్రయత్నించి విజయకేతనం ఎగరేశారు రేవయ్య.

ఇది ఒక్క ఉమా హారతికి సంబంధించిన విషయమో... రేవయ్యకు చెందిన అంశమో కాదు... సివిల్స్‌లో విజయం సాధించిన అందరి విజేతల సంకల్పానికి నిదర్శనం. 'సముద్ర కెరటం నాకు ఆదర్శం... లేచి పడుతున్నందుకు కాదు... ఎన్నిసార్లు పడినా మళ్లీ లేస్తున్నందుకు...' అని ఓ కవి రాసుకున్నారు. ఇవి చూడటానికి ఐదారు పదాలే. కానీ వాటిలో జీవిత సత్యం దాగుంది. ఇటీవల ఇంటర్ ఫలితాలు వచ్చినప్పుడు దాదాపు పది మంది పిల్లలు... పరీక్ష తప్పామనే కారణంతో ఆత్మహత్యలు చేసుకుని కన్నోళ్లకు కడుపుకోతను మిగిల్చారు. విషాదమేమంటే... ఫలితాలు రాకముందే ఒక విద్యార్థి ఫెయిలవుతాననే భయంతో 'ఉసురు' తీసుకున్నాడు. ఫలితాలు వచ్చాక చూస్తే... అతడు మంచి మార్కులతో పాసయ్యాడు. అప్పుడు మార్కుల మెమోను పట్టుకుని అతడి కన్నతల్లి పెట్టిన కంటతడిని ఎవరూ ఆపలేకపోయారు... మరెవ్వరూ ఆమెను ఓదార్చలేకపోయారు.

ఇలాంటి ఆత్మనూన్యతా భావంతో ఉన్న పిల్లలు, విద్యార్థులు, యువకులందరూ నేటి సివిల్స్ ర్యాంకర్లను ఆదర్శంగా తీసుకోవాలి. ఈ విజేతల్లో అనేక మంది తొలి ప్రయత్నంలోనే విజయం సాధించలేదనే వాస్తవాన్ని గుర్తెరగాలి. వీరేగాదు... ఇప్పుడు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఉన్నతస్థాయి అధికారుల్లో పలువురు పది, ఇంటర్ తప్పిన వారు కూడా ఉన్నారనే విషయాన్ని గమనించాలి. ఆ తర్వాత వారు తమ బలహీనతలను అధిగమించి, బలాలను అంచనా వేసుకుని తమను తాము మలుచుకున్న తీరును, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వైనాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి. అలా వారు విజయావకాశాలు ఒడిసి పట్టేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తగిన తోడ్పాటునందించాలి. సభ్య సమాజం ఆ రకమైన వాతావరణాన్ని కల్పించాలి. ప్రభుత్వం తన బాధ్యతగా కోచింగ్ సెంటర్లు, స్టడీ సర్కిళ్లు, హాస్టళ్లను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలి. అందుకు తగినన్ని నిధులు కేటాయించాలి.

ప్రత్యేక మతం కోడ్‌తోనే ఆదివాసీల ఉనికి సాధ్యం


ఆత్రం తనుష్

కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఆదివాసీల ఉనికి నేడు ప్రశ్నార్థకంగా మారింది. అడవులను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం కోసం ఆది వాసీల గొంతు నొక్కుతున్నారు. ప్రకృతి, భూమి ఆధారంగా జీవించే వారి బతుకులను బుగ్గిపాలు చేస్తున్నారు. కులం, మతం పేరుతో ప్రజల్ని విభజించి పాలించే బీజేపీ కుట్రలు దేశమంతా చూస్తున్నాం. కానీ అడవిలో ఉండే క్రూర మృగాలైన వన్యప్రాణులతో నిత్యం సావాసం చేసే ఆదివాసీలు నేడు పాలకులను చూస్తే భయపడాల్సిన పరిస్థితి. దానికి కారణాలనేకం. ఏండ్లుగా ఆదివాసులకు ప్రత్యేక మతం ఉండాలనే డిమాండ్ వస్తున్న నేపథ్యంలో వారి జీవనంపై ఆధిపత్య ధోరణి, విషసంస్కృతి, మతఛాందసాలు అలుముకుంటున్నాయి. రోజురోజుకూ కనుమరుగ వుతున్న జాతిని కాపాడుకోవడమే ధ్యేయంగా పోరాటాలు అనివార్యమయ్యాయి. దేశ వ్యాప్తంగా 705 ఆదిమ తెగలు ఉన్నాయి. దాదాపు అన్ని

> వేగవంతమైన సామాజిక మార్పుల వల్ల ఆదిమ తెగలు తమ ఉనికిని కోల్పోయే పరిస్థితి లేకపోలేదు. ఆదిమ తెగల జీవన విధానం, వారి ప్రత్యేక సాంస్కృతికను కోల్పోతున్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఆదిమ తెగలకు సంబంధించిన ప్రజలు ఆదివాసీ యేతర ఆధిపత్య సాంస్కృతిని వారు అలవర్చుకుంటున్నారు. దీంతో వారి గుర్తింపును, ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉంది. ఎక్కడ నివాసం ఉన్నా తమ గుర్తింపును, ఉనికిని కాపాడుకో వడానికి తమ సాంస్కృతిని సంరక్షిచుకోవాలన్నా, వారికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నా ఆదిమ తెగలకు జనాభ లెక్కల్లో ప్రత్యేక మతం గుర్తింపును ఇవ్వడమే అంతిమ పరిష్కారం.

ఆదిమ తెగలు తమకంటూ ప్రత్యేక సాంస్కృతిక, జీవన విధానం, ఆచార వ్యవహారాలను పాటిస్తాయి. ఇతర మతాలకు సంబంధించిన సాంస్కృతిక, సాంప్ర దాయపు విధులు ఆయా మతాలకు సంబంధించిన మతగ్రంథల ఆధారంగా ఉంటాయి. అంటే హిందువులకు పురాణాలు, ఉపనిషత్తులు, క్రైస్తవులకు బైబిల్, ముస్లింలకు ఖురాన్ ఆధారంగా తీసుకొని తమ సాంప్రదాయక కార్యక్రమాలు చేపడతారు. కానీ ఆదిమ తెగలలో ప్రతీ ఒక తెగకు ఆ తెగకు సంబంధించి సాంస్కృతిక సాంప్రదాయ, ఆచారా వ్యవహారాలు తమ ప్రకృతి పరిసరాలు ఆధారంగా పురాతనంలోనే రూపుదిద్దుకున్నాయి. ఆదిమ తెగలలో కులాన్ని లేదా వర్గాలను పాటించరు.

దేశంలో 2011వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం ఆదిమ తెగల జనాభా 10కోట్లా 40లక్షలు (అంటే దేశ జనాభాలో ఆదిమ తెగల జనాభ 8.6శాతం). ఆదిమ తెగల వారు ఏ మతానికి సంబంధం లేకుండా, తమ ప్రత్యేక ఆచారాలను పాటిస్తారు. వీరిని ప్రకృతి ఆరాధకులుగా నిర్ధారించవచ్చు. కాలానికి అనుగుణంగా సమాజంలో వచ్చిన అనేక మార్పులు ఆదిమ తెగల ఉనికిని, అస్తిత్వాన్ని కనుమరుగు చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలు లేదా మైదాన ప్రాంతాలకు బతుకుతెరువు, ఉపాధి ఉద్యోగాల రీత్య వచ్చిన ఆదివాసీలు స్థానికంగా ఉండే ఆదివాసీ యేతర ఆధిపత్య సంస్కృతి, ఆచార వ్యవహారాలను అలవరుచుకోవడంతో వారి ఆదిమ తెగలకు సంబంధించిన ఆచారాలు వారి తరువాతి తరాలకు అందజేయడంలో విఫలమై వారి ఉనికిని కోల్పోయే పరిస్థితికి వచ్చారు. ఒక సమూహాన్ని ఆదిమ తెగగా లేదా షెడ్యూల్డ్ తెగగా గుర్తించాలంటే ఇప్పటి వరకు వచ్చిన కమిషన్లు ఆ సమూహం ప్రత్యేక సాంస్కృతిక పైనే ప్రాథమిక ఆధారంగా తీసుకోవాలని సూచిస్తున్నాయి. 1965వ సంవత్సరంలో లోకూర్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఒక సమూహాన్ని షెడ్యూల్డ్ తెగగా గుర్తించాలంటే ఐదు లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది. 1.ఆ సమూహంలో ప్రాథమిక దశలోని జీవన విధానం అంటే అటవి ఉత్పత్తుల సేకరణ, వేట, ప్రకృతి ఫలాలపై ఎక్కువగా ఆధారపడడం మొదలైనవి. 2. భిన్నమైన (ప్రత్యేక) సాంస్కృతి :ఆ సమూహంలో ఇతర ఏ మతానికి సంబంధం లేకుండా ప్రత్యేక సాంస్కృతిక, భాషా, ఆచార వ్యవహారాలు, పూజా పద్ధతులు ఉండడం. 3. ఇతరులతో కలవడానికి సిగ్గుపడటం లేదా భయపడటం: తమ తెగకు చెందిన వారు కాకుండా లేదా బయటి వ్యక్తులతో మాట్లాడటానికి మరియు పరిచయాలు పెంచు కోవడానికి భయపడటం లేదా సిగ్గుపడటం. 4. భౌగోళిక నిర్బంధం: భౌగోళికంగా తమ సరిహద్దులను ఏర్పర్చు కొని బయటి వ్యక్తులు తమ సరిహద్దులు దాటి లోపలికి రానియకుండా, లేదా తాము ఆ సరిహద్దులు దాటకుండా ఉండే భౌగోళిక నిర్బంధమైన లక్షణం. 5. వెనుకబాటుతనం: ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఆ సమూహం సాధారణ సమాజం కంటే వెనుకబడటం. ఈ ఐదు లక్షణాలను ప్రామాణికంగా తీసుకొని ఒక సమూహాన్ని షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలని లోకూర్ కమిటీ సూచించింది.



ఆదివాసీలకు ప్రత్యేక మతం ఎందుకు అవసరం?

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిషు ప్రభుత్వం ఆదిమ తెగలను ఆనిమిష్ట్ (Animist)గా పరిగణించింది. ఆనిమిష్ట్ అంటే జీవాత్మను నమ్మడం. సాధారణంగా చెప్పాలంటే ప్రతీ జీవి, ప్రతీ వస్తువు, ప్రతీ ప్రాంతం, అడవి, కొండా, చెట్టూ పుట్టా అన్నిట్లో జీవం ఉందని భావనతో దైవంగా కొలిచేవారు. స్వాతంత్ర్య అనంతరం 1951వ సంవత్సరం మొట్టమొదటి జనగణనలో ఆదిమ తెగలను 'ట్రైబ్' (Tribe)గా గుర్తించేందుకు 9వ కాలంని ఏర్పాటు చేసింది. ఆ తరువాత 1961వ సంవత్సరం జనగణనలో 'ట్రైబ్' అనే కాలంని తీసివేసి "ఇతరులు"లో కలిపేయడంతో ఆదిమ తెగల జనగణన స్పష్టంగా తెలుసుకునేందుకు వీలులేకుండా పోయింది. నేటి ఆర్థిక రాజకీయ పరిస్థితుల్లో ముఖ్యంగా దేశంలోని మెజారిటీగా ఉన్న హిందువులు, క్రైస్తవులు తమ సంఖ్యను ఎక్కువగా చూపించేందుకు విఫల ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివాసీలు కొందరు హిందువులుగా, ఇంకొందరు క్రైస్తవులుగా, ఇతరాత్ర మతాలలో తమ గుర్తిపును నమోదు చేసుకోవడం వల్ల ఆదివాసీల జనాభా విభాజితమై ఉంది. దీనితో ఆదిమ తెగల జనాభా స్పష్టంగా తెలిసేందుకు అవకాశం లేదు. ఆదిమ తెగలకు ప్రత్యేక మతంగా జనగణనలో నమోదు చేసినప్పునట్టైతే అన్ని 705 ఆదిమ తెగల జనాభా సంఖ్య అనేది స్పష్టంగా తెలుసుకోవచ్చు. తద్వారా ప్రభుత్వాలకు ఆయా ఆదిమ తెగల ఆర్థిక సామాజిక పరిస్థితులను స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వ పథకాలు, ప్రత్యేక నిధులతో వారిని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉంది. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ -244 అంశంలోని 5వ, 6వ షెడ్యూల్ సూచించిన దాని ప్రకారం ఆదిమ తెగల సాంస్కృతిక భూభాగాలు వారి ప్రత్యేక ఆచారా వ్యవహారాలతో పాటు అడవిని, ప్రకృతిని ప్రభుత్వం రక్షించవచ్చు.

ప్రత్యేక మతంగా గుర్తించకపోతే జరిగే నష్టాలు

ఆదివాసీలకు ప్రత్యేక మతంగా గుర్తించకపోతే జనగణనలో వారి గుర్తింపుని ఇతర మతాలలో నమోదు చేసుకుంటారు. వారి ప్రత్యేక సంస్కృతి, వారి తెగ భాషను కోల్పోతారు. వారి ఉనికి, ప్రత్యేక గుర్తింపు ఉండదు. వారు ఫలానా ఆదివాసీ తెగకు సంబంధించిన వారు అని ధృవీకరణ చేసుకునేందుకు ఎటువంటి ఆధారాలు ఉండకపోవడం వల్ల వారు రిజర్వేషన్ ఫలాలను కోల్పోయే అవకాశం ఉంది. ఆదిమ తెగల జనాభా ఇతర మతాలలో విభాజితమై ప్రభుత్వాలు ఆదిమ తెగలకు అందించే ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడకపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

జరిగే లాభాలు:ఆదివాసీలకు ప్రత్యేక మత గుర్తింపు ఇస్తే వారు జనగణనలో వారికి సంబంధించిన తెగలోనే వారి గుర్తింపుని నమోదు చేసే అవకాశం ఉంది. వారి ప్రత్యేక సాంస్కృతి, ప్రాచీన ఆచారాలను తరువాతి తరాలకు అందిస్తు వాటిని పరిరక్షించవచ్చు. వారి తెగ భాషను వారి సాధారణ జీవనంలో వినియోగించడం వల్ల వారి ప్రాచీన తెగల భాషను కాపాడుకోవచ్చు.వారు తమ ఉనికిని, ప్రత్యేక గుర్తింపును తరతరాలకు కాపాడుకోవచ్చు. వారికి తమ ప్రత్యేక గుర్తింపు ఉండటం వల్ల వారు ఫలాన ఆదిమ తెగకు సంబంధించిన వారిగా ధృవీకరించి, రిజర్వేషన్ ఫలాలు అందించవచ్చు. ఆదిమ తెగల జనభా సంఖ్య ప్రత్యేక మతంలో ఉండటం వల్ల ప్రభుత్వాలు చేపట్టే ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహనతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు.

ఆదివాసీలకు ప్రత్యేక మత గుర్తింపు సాధ్యమేనా?

దేశంలోని దాదాపు అన్నీ తెగలకు ఏ మత గ్రంథం ఆధారంగా లేకుండా తమదైన ప్రత్యేక సాంస్కృతి, ప్రత్యేక ఆచారాలతో ప్రకృతి ఆరాధన ఆధారంగా మతం గుర్తింపును ఇవ్వవచ్చు. జనాభా రీత్యా చూసినప్పుడు దేశంలో 8.6శాతంగా ఉంది. దీని కంటే ఇతర మైనారిటీ మతాల జనాభ సంఖ్య తక్కువ, సిక్కులు 1.7శాతం, బౌద్ధులు 0.7శాతం జైనులు 0.4శాతాలకు ప్రత్యేక మత గుర్తింపు ఉన్నది. అలా చూసినప్పుడు 8.6శాతంగా ఉన్న ఆదివాసీల జనాభాకు ప్రత్యేక మత గుర్తింపు ఇవ్వాల్సిందే. 2011లో నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆదిమ తెగలను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపింది. కానీ కేంద్రం దానిపైన దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2022లో జార్ఖండ్ ప్రభుత్వం అక్కడి సంతాల్ ఆదిమ తెగకు "సర్నా" మతం కోడ్ జనగణనలో కేటాయించాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంట్లో చర్చకు పెట్టాలని పంపింది. కానీ ఇప్పటి వరకు దానిపైన ఎటువంటి స్పందన లేక పోవడం ఆదివాసీల అభివృద్ధిపైన బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా భావించవచ్చు. అదేవిధంగా మధ్యప్రదేశ్‌లోని గోండులు, 'గోండీ ధర్మ' కోయలు, "కోయా పున్నెం' గుర్తింపుకోసం ఉద్యమాలు చేస్తుండడం ఈ మధ్య కాలంలో గమనించవచ్చు.

> ఆదివాసీలకు ప్రత్యేక మత గుర్తింపు ఇస్తే వారు జనగణనలో వారికి సంబంధించిన తెగలోనే వారి గుర్తింపుని నమోదు చేసే అవకాశం ఉంది. వారి ప్రత్యేక సాంస్కృతి, ప్రాచీన ఆచారాలను తరువాతి తరాలకు అందిస్తు వాటిని పరిరక్షించవచ్చు. వారి తెగ భాషను వారి సాధారణ జీవనంలో వినియోగించడం వల్ల వారి ప్రాచీన తెగల భాషను కాపాడుకోవచ్చు.వారు తమ ఉనికిని, ప్రత్యేక గుర్తింపును తరతరాలకు కాపాడుకోవచ్చు. వారికి తమ ప్రత్యేక గుర్తింపు ఉండటం వల్ల వారు ఫలాన ఆదిమ తెగకు సంబంధించిన వారిగా ధృవీకరించి, రిజర్వేషన్ ఫలాలు అందించవచ్చు. ఆదిమ తెగల జనభా సంఖ్య ప్రత్యేక మతంలో ఉండటం వల్ల ప్రభుత్వాలు చేపట్టే ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహనతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు.

వేగవంతమైన సామాజిక మార్పుల వల్ల ఆదిమ తెగలు తమ ఉనికిని కోల్పోయే పరిస్థితి లేకపోలేదు. ఆదిమ తెగల జీవన విధానం, వారి ప్రత్యేక సాంస్కృతికను కోల్పోతున్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఆదిమ తెగలకు సంబంధించిన ప్రజలు ఆదివాసీ యేతర ఆధిపత్య సాంస్కృతిని వారు అలవర్చుకుంటున్నారు. దీంతో వారి గుర్తింపును, ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉంది. ఎక్కడ నివాసం ఉన్నా తమ గుర్తింపును, ఉనికిని కాపాడుకో వడానికి తమ సాంస్కృతిని సంరక్షిచుకోవాలన్నా, వారికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నా ఆదిమ తెగలకు జనాభ లెక్కల్లో ప్రత్యేక మతం గుర్తింపును ఇవ్వడమే అంతిమ పరిష్కారం.

సెల్: 9490469720



'ఉద్యోగ' క్యాలెండర్ ప్రకటించాలి

'మోచేతికి బెల్లం పెట్టి నాకమన్నట్లు' అనేది తెలంగాణలో ఇచ్చే ఉద్దేశం, ఆశలను తీర్చే ఉద్దేశం లేనప్పుడు చేసే పనులను తెలుపడానికి విరివిగా వాడే సామెత. గిప్పుడు తెలంగాణ నిరుద్యోగుల పట్లా తెలంగాణ ప్రభుత్వం తీరు గూడా గిట్లనే ఉన్నది. మొత్తంగా తెలంగాణ ఉద్యమంలో యువత ముందువరుసలో నిలబడి కొట్లాడింది తమ ఉద్యోగాలు తమకు దక్కుతాయని. కొత్త ఉద్యోగాల సృష్టి జరిగి తమ కలలు నెరవేరుతాయని. వందల మంది యువత ప్రాణాలను అర్పించింది. బలిదానాలు భవిష్యత్తు యువత జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశతోనే. కానీ వారి బలి దానాల విలువలేకుండా పోయింది. నిరుద్యోగ యువత ఆశలు నీరుగారి పోతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుండి ఏ ఒక్క నాడు నిరుద్యోగుల గురించి, నూతన ఉద్యోగాల కల్పన గురించి ఆలోచించిన పాపాన పోలేదు. పైగా 'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింద'న్న చందంగా ఉన్న ఉద్యోగాలను ఊడబీకడం కాదు సుమా వీఆర్‌వోలను తొలగించి ఆ వ్యవస్థనే లేకుండా చేసింది.


వి. దిలిప్
8464030808

మొత్తం తెలంగాణలో ప్రభుత్వం శ్రద్ధతో నింపిన ఉద్యోగాలు ఏవైనా ఉంటే అవి కేవలం పోలీస్ ఉద్యోగాలు మాత్రమే. వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే టీఆర్‌టి పేరుతో వందల్లో నామ్‌కే వాస్తు నింపి చేతులు దులుపుకున్నది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పేద విద్యార్థుల మెరుగైన విద్యకోసం అని కేసీఆర్ మానస పుత్రిక అయిన కేజీ టూ పీజీ విద్యను అందించడం కోసమని 500పై చీలుకు నూతన గురుకులాలను స్థాపించడం స్వాగతించాల్సిన విషయం. కానీ ఇన్ని గురుకులాల్లో పూర్తి స్థాయిలో ఇప్పటి వరకు బోధన, బోధనేతర ఇతర అన్ని రకాలా సిబ్బందినీ నియమించలేదు. ఇది ఆక్షేపనీయమే కాక పేద ప్రజల విద్య పట్లా ప్రభుత్వాల ఉదాసీనతకు తార్కాణం.

ప్రభుత్వమే ఉద్యోగాల కల్పన,నియామకాల పట్లా నిర్లక్ష్యంగా ఉన్నదనడానికి టిఎస్‌పిఎస్ పేపర్లలీక్ ఒక పెద్ద ఉదాహరణ. ఆ ఒక్క ఘటన స్వరాష్ట్రంలో ఉన్నత కొలువులో ఉండాలని ఆశించిన ఎంతో మంది నిరుద్యోగుల మానసిక స్థైరాన్ని, స్వరాష్ట్రం సాధన పట్లా వారి నమ్మకాన్ని ఎంత పోగొట్టింది అనేది ఈ పాలకులకు ఏమి పట్టడం లేదు. పాలకుల పాపానికి ప్రతిసారీ తెలంగాణ నిరుద్యోగ యువతే భంగపాటుకు గురవుతున్నది. ఏ ఏడు కాయేడు ప్రత్యేక ఉద్యోగ క్యాలెండర్ తీసి దాని ప్రకారం ఉద్యోగాలు నింపాల్సింది పోయి అసలు ఎప్పుడూ ఎట్లా నిర్వహిస్తాయో తెలియని అయోమయ స్థితికి తెలంగాణ ప్రభుత్వమే తీసుకుపోయింది. కనీసం ఉద్యోగ అర్హతకు సంబంధించిన పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించని స్థితిలో ఉన్నది ఇప్పుడు. ఏడాదికి రెండు సార్లు నిర్వహించాలన్న టెట్‌నీ నిర్వహించడం లేదు. ఏడాదికొకసారి నిర్వహించాలన్న సెట్‌నీ సరిగా నిర్వహించక పోవడం వల్ల వేలాది ఉపాధ్యాయ, అధ్యాపక అభ్యర్థులు తీవ్ర అసంతప్తితో ఉన్నారు. నలుగురు కలిసిన చోట నిరుద్యోగ యువత మన మెడమీద మనమే కత్తి పెట్టుకున్నమార ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ తెచ్చుకుని అని నిరాశతో అనుకుంటున్నారు. రాష్ట్రం వచ్చి పదేండ్లు దగ్గరికి వస్తున్న ఇప్పటివరకు ఒకసారి కూడా ఉన్నత విద్యా శాఖలో డిగ్రీ కళాశాల అధ్యాపక కొలువులు నింపలేదు. మూడేండ్లుగా సెట్ నిర్వహించలేదు. ఇప్పుడు గురుకుల డిగ్రీ కళాశాలలో అధ్యాపక కొలువుల నియామక నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ కొత్తగా సెట్ అర్హత సాధించి అధ్యాపక కొలువు సాధించాలని కలలు కంటున్న వారికి మాత్రం అది చేదు గులికే అవుతున్నది.

ప్రభుత్వం సెట్ పరీక్షను ఆలస్యంగా పెట్టడమే కాకుండా నియామక నోటిఫికేషన్ కంటే ముందుగా అర్హత సాధించిన వారు మాత్రమే అర్హులు అని తెలుపడం ద్వారా ఇటీవల ప్రభుత్వం 29సబ్జెక్టుల్లో నిర్వహించిన సెట్ పరీక్షల్లో అర్హత సాధించిన 2857మంది అప్లై చేసుకునే గడువు ఉన్నా ప్రభుత్వ నిబంధనలతో అనర్హులుగా మారుతున్నారు. 'అంగట్ల అన్ని ఉన్న అల్లుని నోట్లే శని ఉన్నది' అనే మాదిరిగా ఉన్నది నూతన సెట్ అర్హత సాధించిన అభ్యర్థుల పరిస్థితి. ప్రభుత్వం సక్రమంగా సెట్, అర్హత పరీక్షలను సక్రమంగా నిర్వహిస్తే నిరుద్యోగులు, ఆశావహ అభ్యర్థులు ఇంత ఆందోళన పడకపోదురు. ప్రభుత్వాల తప్పిదాలకు నిరుద్యోగ యువతను బలిచేయకుడదు. ఇప్పటికే అర్హత సాధించిన అభ్యర్థులందరికీ అప్లై చేసుకునే అవకాశం కల్పించాలి. ఇట్లా అవకాశం కల్పించడం ద్వారా కొత్త వారిని సెట్ చేస్తే ప్రభుత్వం ఎంతో కొంత తనపైన గల నిరుద్యోగుల అసంతృప్తులను ఎంతో కొత్త తగ్గించు కోగలదు. ఏ ఆశలతో తెలంగాణ కోసం యువత కొట్లాడింద్రో ఆ ఆశలను నెరవేర్చడానికి సక్రమమైన ప్రణాళికతో ఉద్యోగ నియామకాల క్యాలెండర్ ప్రకటించాలి. ఔట్ సోర్సింగ్, ఒప్పంద ప్రాతిపదిక నియామకాల స్థానే శాశ్వత ఉద్యోగాల నియామకం జరిపినప్పుడు మాత్రమే బంగారు తెలంగాణ నిర్మాణం అవుతుంది. బలిదానం చేసుకున్న విద్యార్థి, యువత బలిదానాల ప్రయోజనం నెరవేరినట్టు అవుతుంది.


ప్రజాస్వామ్యం రాజ్యాంగబద్ధమైనప్పుడే సత్ఫలితాలు


జి. తిరుపతయ్య
9951300016

"డెమోక్రసీ ఇస్ ది గవర్నమెంట్ ఆఫ్ ద పీపుల్, ఫర్ ద పీపుల్ అండ్ బై ద పీపుల్" అని అబ్రహం లింకన్ ఇచ్చిన నిర్వచనాన్ని అర్థం చేసుకోవడం కొంత కఠినంగానే అనిపించినా, రకరకాల పరిపాలన విధానాలలో జవాబు దారితనానికి ప్రతీకగా నిలిచేది ప్రజాస్వామ్యం మాత్రమే. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రభావవంతమైనది ఓటు. ఎన్ని ఎత్తులు వేసినా ఓటు తూటాకు అందరూ బద్ధులై ఉండవలసిందే. కర్నాటక రాష్ట్ర శాసనసభ ఫలితాలకు ముందు ఒక భయానక, దిగ్భ్రాంతి కలిగించే వాతావరణం కనిపించింది. ఇప్పుడది పటాపంచలై స్వేచ్ఛా వాయువు లేవో వీస్తున్నంత స్వాంతన చేకూరింది. రాళ్ళల్లో నిప్పు ఎలా వచ్చిందో తెలుసా... అంటూ మా నానమ్మ నాకు చిన్నప్పుడు ఒక కథ చెప్పింది. అదేమంటే... ఒకానొకనాడు వానదేవుడు అగ్నిదేవుడు (నీరు, నిప్పు) "నేను గొప్ప... నేను గొప్ప" అంటూ పోటీ పెట్టుకున్నారట. నిప్పు ఒక్కసారిగా తన ప్రతాపాన్నంతా చూపిస్తూ దావానంలా వ్యాపించి సర్వాన్ని దహించి వేస్తున్నదట, అప్పుడు నీరు... తరంగములై ఉరకలేస్తూ వెంటాడి వేటాడి నిప్పుపై విరుచుకు పడిందట, నీటి ధాటికి తట్టుకోలేని నిప్పు, రాళ్ళల్లో తనని తాను దాచుకున్నదట. ఇది కొంచెం అతిశయోక్తిగా అనిపించినా కర్నాటక ఫలితాల అనంతరం సద్దుమణిగిన కాకి గోలను చూస్తే గుర్తుకు వచ్చింది.

ఒకవైపు బజరంగభలి నినాదాలు... మరోవైపు కేరళ స్టోరీ అంటూ విద్వేషాలు... ఇంకోవైపు లింగాయతులు మఠాధిపతులు... మరింకోవైపు మత ప్రాతిపదిక రిజర్వేషన్లు... అంతకుముందు హలాల్ మాంసం, హిజబ్... అంతకుముందే గౌరీ లంకేష్, కల్బుర్గి హత్యలు... ఎన్ని రకాల అస్తిత్వ వాదనలో ఎన్ని రకాల విభజన ప్రసంగాలో... ఇలాంటి వాదనలకు సునాయాసంగా సాధారణ మనుషులందరూ ప్రభావితం అవడం మామూలు విషయం. రాజ్యాంగబద్ధమైన లౌకిక ప్రజాస్వామ్యం కాకుండా ఒక మతతత్వ వాదనతో కూడిన పరిపాలన జరిగే దేశమైతే పైన పేర్కొన్న అస్తిత్వ వాదాల నుండి బయటపడటం అంత సులభం కాకపోయి ఉండేది. మత పెద్దలు సాంప్రదాయ వాదులు ఓటర్లను పూర్తిగా ప్రభావితం చేసి ఉండేవారు. స్వాతంత్రోద్యమ పెద్దలు అందించిన మహాగ్రంథం 'రాజ్యాంగం' సర్వసత్తాక గణతంత్ర దేశంగా అభివర్ధించిన కారణంగా నేడు లౌకిక ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం విరాజిల్లుతున్నది. అందులో భాగంగానే రాజ్యాధికారం కోసం జరిగే ఎన్నికలలో ప్రజలే అంతిమ నిర్ణేతలుగా నిలుస్తున్నారు. ఇక్కడ భారతీయ జనతా పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు సంబరపడుతూ చెప్పడం లేదు. సామాజిక సమస్యకు శాస్త్రీయ పరిష్కారాన్ని ఇవ్వవలసిన రాజకీయాలు, అసంబద్ధ ఆధ్యాత్మిక, అపరిపక్వ మత అవగాహనలతో ప్రజలను ఒక గూటిలో దూర్చాలన్న దురుద్దేశాల నుండి జనం బయటపడినందుకు మాత్రమే కొన్ని అంశాలను వక్కాణించడం జరుగుతుంది. నేడు కర్నాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ తప్పుడు పరిపాలన చేసినా, పాలించడం మరిచి విభజించడాకి పూనుకున్నా, వారిని గద్దెదించి బీజేపీకో లేదా మరొకరికో అధికారాన్ని అప్పగించే అవకాశం ఈ ప్రజాస్వామ్య విధానంలో ఉన్నది. అందుకు తప్పకుండా అందరం సంబర పడవలసినదే. అందుకే, బహుళత్వాన్ని కోరుకునే మనుషులకు, కర్నాటక ఫలితాలు మండుతూ ఓట్టిపోయిన ఎడారిలో మట్టి నుంచి ఉబికిన వయాసిస్ లాంటివి.

ఎన్నికలు జరిగేది అధికారం కోసం, ఆ అధికారం ప్రజలను పాలించడం కోసం, ఆ పాలనలో రాజకీయ సామాజిక అంశాల మెరుగుదలపై విధానాలు ఉండాలి. ఇవి కాకుండా 50సంవత్సరాల క్రితం మీ రాష్ట్రానికి చెందిన ఒక మిలిటరీ కమాండర్‌ను ఫలానా నాయకుడు అవమానపరిచాడు, మీ రాష్ట్రానికి దక్కవలసిన గౌరవాన్ని ఫలానా పార్టీ చేజార్చింది... అంటూ



చారిత్రక వాస్తవాలను తప్పుడుగా వల్లిస్తూ ఓట్లను రాబట్టుకునే ప్రయత్నం అతి జుగుప్సాకరమైనది. బలవంతపు మతమార్పిడులు, ఉగ్రవాద కార్యక్రమాల వైపు అతి బలవంతపు ప్రోత్సాహం దేశంలో జరుగుతున్నట్లు కేవలం ఒక సినిమా ద్వారా దేశ అత్యున్నత పాలకులు తెలుసుకోవడం, దాన్ని ఎన్నికల ప్రసంగాలలో మాత్రమే ఉటంకించడం బాధ్యతారాహిత్యం కాదా? ఇప్పటికైనా సదరు అంశాలు నిజమైతే తక్షణ చర్యలకు ఉపక్రమించాలి. అక్రమ చొరబాట్లకు ఆనవాళ్లుగా పేర్కొనే రోహింగ్యాల అంశం కూడా ఎన్నికల ప్రచారానికి అస్త్రంగా మారకూడదు. ఇలాంటివన్నీ సాధారణ ప్రజలు నిషితంగా గమనిస్తారు కాబట్టే 26కిలోమీటర్ల రోడ్డు షోలు నాలుగు గంటల పాటు నిర్వహించి, భజరంగబలి నినాదాలు ఇచ్చినప్పటికీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతో కొందరి భవిష్యత్తును నిర్ణయించారు. అయితే ఈ కర్నాటక ఫలితాలతో అస్తిత్వవాదానికి పూర్తిగా తెరపడింది అన్న భ్రమలు కూడా లేవు, ఉండకూడదు కూడా. మతం, జాతి అనే అస్తిత్వవాదాలు కూడు గూడు గుడ్డ సమకూర్చడంలో ఏ విధమైన పాత్ర పోషించనప్పటికీ, తమను తాము ఆత్మాహుతి దళంగా మార్చుకునే మూఢత్వపు శక్తిని మనిషికి ఇస్తాయి. ఈ అస్తిత్వవాదాలకు భక్తి తోడైనప్పుడు ఇక పట్టవశంగానంత ప్రమాదం. 'ఒకరి అవసరాలకు మరొకరు' అన్న ప్రాపంచిక దృక్పథమే కాదు 'ఎవ్వరికీ కూడా మరొకరిని ఎల్లకాలమూ అణిచిపెట్టడం సాధ్యం కాలేదు' అన్న చారిత్రక సత్యాన్ని గ్రహించినప్పుడే బహుళత్వాన్ని గుర్తించ గలుగుతాం, దాని స్థాపనకు పాటుపడ గలుగుతాం.

నేడు లౌకికవాదం పై దుష్ప్రచారం బాగా జరుగుతుంది. లౌకికవాదం అంటే ఇతర మతాలకు ముఖ్యంగా మైనారిటీ మతాలకు ప్రాధాన్యతను ఇవ్వడం అని చెపుతుంటారు. ఇది తప్పు. లౌకికవాదం అంటే రాజ్యానికి మతం లేదు. రాజ్యం లేదా పరిపాలన మత సంబంధిత విషయాలలో కల్పించుకోకూడదు అదేవిధంగా మతం కూడా పరిపాలన సంబంధిత అంశాలలో జోక్యం చేసుకోకూడదు. రాజ్యం ప్రజల అభిష్టాలకు అనుగుణంగా చట్టాలకు లోబడి సౌకర్యాలను కల్పించాలి. ఇలా కాకుండా మతపరమైన రాజ్యాలు ఏర్పడితే, పరిపాలనలో ఎన్నికైన నాయకులకు కాకుండా మత పెద్దలకు మఠాధిపతులకు అధికారం సొంతం అవుతుంది. అలాంటప్పుడు చట్టాలకు లోబడి కాకుండా మత సాంప్రదాయాలకు లోబడి పాలన చేయవలసి వస్తుంది. మత సాంప్రదాయాల్లో ఉన్న ప్రధానమైన లోపం మనుషులందరూ సమానం అనే ధోరణి లేకపోవడం. అనగా మనుషులను వివిధ స్థాయిల్లో విభజించి ఒకరికి మరొకరు జవాబుదారిగానో లేదా సహాయకారిగానో ఉండే విధానాలు ఉన్నవి. ఇవి కుల వ్యవస్థ రూపంలో హిందూమతంలో పెద్ద సవాలుగా ఉన్నవి. ఇతర మతాలలో కూడా లింగ సమానత్వం వర్ణ సమానత్వం ఇప్పటికి కొరవడినవి. అంచేత గురజాడ చెప్పినట్లు "మతములన్నియు మాసిపోవును, జ్ఞాన మొక్కటే (మానవత్వమే) నిలిచి వెలుగును" అనేది ఎప్పటికైనా నిజం కావాలి.

> నేడు లౌకికవాదం పై దుష్ప్రచారం బాగా జరుగుతుంది. లౌకికవాదం అంటే ఇతర మతాలకు ముఖ్యంగా మైనారిటీ మతాలకు ప్రాధాన్యతను ఇవ్వడం అని చెపుతుంటారు. ఇది తప్పు. లౌకికవాదం అంటే రాజ్యానికి మతం లేదు. రాజ్యం లేదా పరిపాలన మత సంబంధిత విషయాలలో కల్పించుకోకూడదు అదేవిధంగా మతం కూడా పరిపాలన సంబంధిత అంశాలలో జోక్యం చేసుకోకూడదు. రాజ్యం ప్రజల అభిష్టాలకు అనుగుణంగా చట్టాలకు లోబడి సౌకర్యాలను కల్పించాలి. ఇలా కాకుండా మతపరమైన రాజ్యాలు ఏర్పడితే, పరిపాలనలో ఎన్నికైన నాయకులకు కాకుండా మత పెద్దలకు మఠాధిపతులకు అధికారం సొంతం అవుతుంది.

వరిగడ్డి వామి దగ్ధం

20 వేల ఆస్తి నష్టం

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధి వాచ్యానాయక్ తండ గ్రామంలో గురువారం బానోత్ రామదాస్ సుమారుగా 4 ఎకరాల వరి గడ్డి వామీ ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. సమాచారం తెలుసుకున్న కల్లూరు పోలీసులు సత్తుపల్లి లోగల ఫైర్ ఇంజన్ కు రప్పించి ఎస్సై పూదరి రఘు సహాయంతో వారు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారుగా 20 వేల ఆస్తి నష్టం జరిగింది.

ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మం

ప్రమాదవశాత్తు చనిపోయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బుధవారం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లాలో సభ్యత్వ నమోదు నమోదు చేసిన కూసుమంచి మండల గంగబండ గ్రామంలోని వడిత్య లాల్ సింగ్, ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పేరెల్లి కోటయ్యలు చనిపోయారు. వారి కుటుంబ సభ్యులు వదిత్యా రంగమ్మ, పేరెల్లి లక్ష్మి లకు ఒక్కొక్కరికీ రెండు లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, పెంద్ర అంజయ్య, తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-మధిర

మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన రైతుల రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. రెండు రోజుల క్రితం రాత్రిపూట గాలి దుమ్ము వర్షానికి కరెంటు సిమెంట్ స్తంభం విరిగి విద్యుత్ వైర్లు కింద పడటం వల్ల అటుగా నీళ్లకి వస్తున్న రెండు పాడి గేదెలు తగిలి మృతి చెందాయి. అదే విధంగా మరొక కోతి కూడా చనిపోయినది.

మచ్చలేని మహానేత గిరిప్రసాద్

వర్థంతి సభలో బాగం

నవతెలంగాణ-ఖమ్మం

తుదిశ్వాస వరకు నిబద్ధతకు, పట్టుదలకు కట్టుబడి పేదల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన గిరిప్రసాద్ మచ్చలేని మహానేత అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బుధవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంలో మహ్మద్ సలాం అధ్యక్షతన గిరిప్రసాద్ 26వ వర్ధంతి సభ జరిగింది. తొలుత పాత బస్టాండ్ వద్ద గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిప్రసాద్ విగ్రహం వద్ద సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా వీరోచిత పోరాటాన్ని నిర్వహించి పాల్వంచ ఏరియాలో వేలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన మహోన్నతుడు గిరిప్రసాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కే జానిమియా, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో మేడేపల్లి విద్యార్థినీల ప్రతిభ

అభినందించిన ఎంపీపీ, పాఠశాల హెచ్‌ఎం, సర్పంచ్

నవతెలంగాణ-ముదిగొండ

యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈనెల 22, 23 తేదీలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలు పోటీల్లో మండలం నుండి మహిళా ఫుట్‌బాల్ జట్టులో పాల్గొన్న మేడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలకు పి.యామిని, ఎం.యువవర్షిని ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య తెలిపారు. మేడేపల్లి హైస్కూల్లో విద్యతోపాటు, క్రీడా పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి హైస్కూల్ కు పేరు తెస్తున్నారు. సీఎం కప్ క్రీడల పోటీలకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన యామిని,యువవర్షిని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ తోపాటు, హైస్కూల్ హెచ్‌ఎం కె భాగ్యలక్ష్మి,గ్రామ సర్పంచ్ సామినేని రమేష్, పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు అభినందించారు.



అప్పారావు మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నివాళులు అర్పించిన జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని స్థానిక అగ్రహారం కాలనీలో నివాసం ఉంటున్న సిపిఎం పార్టీ గ్రామ నాయకులు కామ్రేడ్ అప్పారావు మంగళవారం రాత్రి కన్నుమూశారు. వారి భౌతిక కాయాన్ని నున్నా నాగేశ్వరరావు సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అప్పారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా అప్పారావు పాల్గొనేవారు అతను విప్లవ స్ఫూర్తితో ముందుకు నడవాల్సిన అవసరం వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.విక్రమ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, సిపిఎం అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ రావు, మండల నాయకులు బొడ్డు పద్మ , గ్రామ నాయకులు ఎం.పుష్ప, నాగమ్మ ఆకుల నరసింహారావు, మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

'దూదేకులను బీసీ-ఈ లో కలపాలి'

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలోని తృదేకులను బీసీ–ఈ లో కలపాలని నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాష డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకులను గత ప్రభుత్వాలు బీసీ–ఈ లో కలపకపోవడంతో రిజర్వేషన్లు తమ పిల్లలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు ఎస్.కె లాల్జాన్ భాష, సీనియర్ నాయకులు ఎస్కే సైదులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎస్కే జానీ బేగం, జిల్లా నాయకులు ఎస్.కె రహీం భాషా, నాయకులు రహీం, సైదులు లాలు, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు సబీనాబీ తదితరులు పాల్గొన్నారు.

1059 దరఖాస్తులు ఆమోదం

నవతెలంగాణ–అశ్వారావుపేట

ఈ నెల 24 వరకు నియోజక వర్గం వ్యాప్తంగా 2214 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి 1059 మందికి ఓటుకు ఆమోదం పొందారని మండల ఎన్నికల అధికారి, తహాశీల్దార్ లూదర్ విల్సన్ తెలిపారు. ఓటరు జాబితా పురోగతి పై వారం వారం సమీక్షలో భాగంగా శుక్రవారం తన కార్యాలయంలో పార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. పాత ఓటరు జాబితాలోని తప్పులను, పొరపాట్లను నూతన దరఖాస్తులు పరిశీలనను బిఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్ళి నివేదిక తయారు చేస్తున్నారని, వీరికి పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.టి సుచిత్ర, ఎలక్షన్ డీటీ లావణ్య, నాయకులు చిరంజీవి (సీపీఎం), చెన్నకేశవరావు (కాంగ్రెస్), బండి పుల్లా రావు (బీఆర్ఎస్), రామక్రిష్ణ (సీపీఐ) పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మధిర

మధిర పట్టణంలోని వైరా రోడ్డు కనకదుర్గ వైన్స్ పైన బిల్డింగ్ లో 60 సంవత్సరాల వ్యక్తి ఉరివేసుకొని అనుమానాస్పంద స్థితిలో బుధవారం మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి మధిర ఎంప్లాయిస్ కాలనీకి చెందిన వంకదారి వెంకట్ నారాయణగా గుర్తించారు. రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మృతదేయాన్ని పోలీసుల సమక్షంలో ఆర్కే ఫౌండేషన్ రిస్క్యూటీం దోర్నాల రామకృష్ణ జ్యోతి, సుదర్శన్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఆత్మ రక్షణ కోసం కరాటే

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలో వైరా రోడ్డులోని పాత ఎల్ఐసి ఆఫీస్ పక్కన స్పందన ఫుడ్ కోర్ట్ పైన క్యాంపస్‌లో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సెలెన్స్ (విహే) ఆధ్వర్యంలో ఉచిత ఆత్మరక్షణ కోసం శిబిరాన్ని ప్రారంభించారు. సెల్ఫ్ డిఫెన్సె ట్రెనింగ్ క్యాంపులో బాలికలు, యువతులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లేందుకు, ఒంటరిగా ఉన్నప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు, మానసికంగా, శారీరకంగా, దృఢంగా తయారయ్యేందుకు కావలసిన మెలకువలు, నైపుణ్యాలు బాలికలకు, యువతులకు వారం రోజులపాటు నేర్పిస్తామని ఫౌండర్ దేవకీ వాసుదేవరరావు అన్నారు. డిస్ట్రిక్ పోలీస్ అకాడమీ ప్రముఖ ట్రెనర్ బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ కుమారి సాయి రేఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ



ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు ఈ కింద నెంబర్ కి 8466056999 సంప్రదించగలరు అని కోరారు. ఈ కార్యక్రమం లో విహే బాధ్యులు రాగిణి , రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు రెగ్యులరైజ్ చేసుకోవాలి..

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ప్రభుత్వ స్థలాల్లో నివాసం, వ్యాపార నిర్మాణాలు చేపట్టి రెగ్యులరైజ్ నిమిత్తం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత తహాశీల్దార్లు, ఆర్.డి.ఓ. లను ఆదేశించారు. ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్వర్వు నెం.59, కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జి.ఓ. 59 కింద దరఖాస్తు చేసుకొని పెండింగ్ చెల్లింపులపై సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర సందర్శన చేయాలని, డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు. క్రమబద్ధీకరణతో సర్వ హక్కులు వస్తాయనే విషయాన్ని తెలియజేయాలన్నారు. బ్యాంకర్లు నిర్మాణాలు తదితర అవసరాలకు రుణాలు అందజేస్తారనే విషయాన్ని వివరించాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తెలపాలన్నారు. డిమాండ్ మేరకు చెల్లింపులు చేసి, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయిలో చెల్లింపులు చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్ పెండిరగ్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే జాబితాను పంపాలన్నారు. పంచాయతీ సెక్రటరీల ద్వారా వివాహ ధృవీకరణ పత్రాలను వెంటనే జారీచేసేవిధంగా చూడాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరితగిన పూర్తయ్యేలా చూడాలన్నారు. లబ్ధిదారుల కేటాయింపు పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పట్టాల జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాసులు, కలెక్టరేట్



పర్యవేక్షకులు సత్యనారాయణ, రాంబాబు, వెంకటేశ్వరరావు, డి.టి రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీప ప్రాంతాలదిరేలా... బ్లాస్టింగ్ చేయొద్దు

- శబ్దకాలుష్యం లేకుండా బ్లాస్టింగ్ చేయాలి
- కోల్‌లోడింగ్ పాయింట్ నుంచి దుమ్ము లేవొద్దు
- కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేశ్

నవతెలంగాణ-సత్తుపల్లి

ఓసీలకు సమీపంలో ఉండే ప్రాంతాలు అదిరిపోయేలా బాంబ్ బ్లాస్టింగ్స్ చేయొద్దని, నిబంధనల మేరకు శబ్దకాలుష్యం లేని బ్లాస్టింగ్‌తోనే బొగ్గు పెళ్లలను పెకిలించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ ఎక్స్‌ప్లోజివ్ కాంట్రాక్ట్ బాధ్యులను ఆదేశించారు. బుధవారం జీఎం రమేశ్ సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఓసీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఓసీలో బ్లాస్టింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం పీవో కార్యాలయంలో పలు అంశాలపై సంబంధిత అధికారులతో జీఎం చర్చించారు. పునరావాస ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్, కమ్యూనిటీహాలు, రామాలయం, చర్చిలపై జీఎం రమేశ్ సమీక్షించారు. కిష్టారం చెరువుకు నీరు వచ్చేలా కాలువ కట్ట నిర్మాణం చేపట్టాలన్నారు. కిష్టారం పంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌కు సమీపంలో ఉన్న కోల్‌లోడింగ్ పాయింట్ నుంచి దుమ్ము, దూళి లేవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కిష్టారం ఓసీ నుంచి కిష్టారం గ్రామాల మధ్య ఎత్తైన బండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టారం



ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ప్రాజెక్టు ఇంజినీరు టి.రమణారావు, మేనేజర్ రామకృష్ణ, సర్వే అధికారులు శ్రీనివాస్, గోపీ, ఎస్టేట్ ఆఫీసర్ సదానందం, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోడీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇంకేప్పుడు ఇస్తారు..?

- నిరుద్యోగ భృతిని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయాలి
- పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జీతో కేసిఆర్ ఎందుకు విచారణ జరపడం లేదు..?
- పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.
- 27, 28న హైదబాద్‌లో డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశాలు.
- డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్

నవతెలంగాణ-రఘునాదపాలెం

ఢిల్లీలో మహిళ మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ని అరెస్ట్ చేసి, భర్తరఫ్ చేయాలని, మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇంకెప్పుడు ఇస్తారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ ప్రశ్నించారు. స్థానిక రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు చింతల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీలో నెల రోజుల నుండి మహిళ మల్ల యోధులపై లైంగిక వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ని వెంటనే అరెస్ట్ చేసి, భర్తరఫ్ చేయాలని ఆందోళనలకు చేస్తున్న మోడీ, బీజేపీ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు. మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి తొమ్మిదేళ్ళ అవుతున్న ఇంకేప్పుడు ఇస్తారో యువతకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణలో పేపర్ లికేజిలపై ఏర్పాటు



చేసిన సిట్ విచారణ నత్తనడకన నడుస్తుందని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి కేసిఆర్ ఎందుకు భయపడుతున్నాడో సమాధానం చెప్పాలని,నిరుద్యోగులు తీవ్ర నిరాశలో గందరగోళంలో ఉన్నారని భవిష్యత్ లో నిర్వహించే పరిక్షలనైన పకడ్బందీగా నిర్వహించలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు మార్గదర్శకాలు ప్రకటించకుండా, అమలుకు నోచుకోవడం లేదని, వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మే 27, 28 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే డి.వై.యఫ్.ఐ కేంద్ర కమిటీ సమావేశాలను,మే 26న నేషనల్ సెమినార్ నీ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు జోనెబోయిన.నవీన్, గణేష్, కొచ్చర్ల. అజయ్, జోనెబోయిన.సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్జేసి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన త్రివేణి విద్యార్థులు

నవతెలంగాణ-ఖమ్మం

ఎస్ఎస్సీ, టీఎస్ఆర్జేసి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన త్రివేణి విద్యార్థులను డీఈవో సోమశేఖర్ శర్మ, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రావు అభినందించారని త్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఎస్ఎస్సీ ఫలితాల్లో తమ విద్యార్థులు ఘన విజయం సాధించారని, 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు 11, 9.8 పైన 20 మంది 9.7 పైన 36 మంది 9.5 పైన 50 మంది 9.3 పైన 66 మంది 9.2 పైన 79 మంది 9 పైన జీపీఏ సాధించిన విద్యార్థులు 93, 100 శాతం ఉత్తీర్ణత సాధించి త్రివేణి పాఠశాల విద్యార్థులు మరొకసారి ఫలితాల్లో రికార్డు సృష్టించారని తెలిపారు. వీటితో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల కళాశాలల ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మణి చంద్ర సాయి 128 మార్కులు, ప్రకాష్ 117 మార్కులు ,శ్రావణ్ 106 మార్కులు, వంద మార్కులకు పైగా ముగ్గురి తోపాటు ఆరుగురు త్రివేణి విద్యార్థులు 90మార్కులకు పైగా సాధించారని పేర్కొన్నారు. ఈ అద్భుత ఫలితాలు సాదించన విద్యార్థిని విద్యార్థులను ఖమ్మం డిఈవో సోమశేఖర శర్మ, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారని తెలిపారు. ఇంతటి అద్భుత విజయాలు సాధించడానికి త్రివేణి సంస్థలు పాటిస్తున్న విద్యా విధానం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల అకుంఠితమైన పట్టుదల కారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి సంస్థల



అధిపతి వేంకటేశ్వర రావు, సిఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అకాడమిక్ ఇంచార్జి ముస్తఫా, ఐఐటీ అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జనకు 300 బస్సులు

విస్తృత ప్రచారం - భారీ జన సమీకరణ

సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం

సిపిఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జూన్ 4న జరగనున్న ప్రజాగర్జన సభకు ఖమ్మం జిల్లా నుంచి 300 బస్సులు పెద్ద సంఖ్యలో ఇతర వాహనాల ద్వారా ప్రజలు తరలనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఖమ్మం నగరంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సిపిఐ కార్యకర్త బహిరంగ సభకు హాజరయ్యేవిధంగా కృషి జరుగుతుందన్నారు. ఖమ్మం టూటౌన్, వన్ టౌన్ ప్రాంతంలోని పలు వార్డుల్లో పర్యటించి బహిరంగ సభకు తరలి రావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, పోడు భూములు సహా పలు సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం నుండి 30వ తేదీ వరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని, ఈ సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్త ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొంటారన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు కె. నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్ జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్

టీఎస్ఈఈయూ- 327

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మందపాటి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ఈఈయూ) - 327 రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మందపాటి సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. హనుమకొండలో యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాలను ఎన్నికల అధికారి రాజిరెడ్డి బుధవారం హైదరాబాదు నుండి జారీ చేశారు. సత్యనారాయణరెడ్డితో పాటు జిల్లా నుంచి రాష్ట్ర అడిషనల్ సెక్రటరీగా ఎ. రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వల్లాల యుగేందర్ నియమితులయ్యారు. జిల్లా నుంచి రాష్ట్ర కమిటీ లో ముగ్గురికి చోటు లభించడంతో 327 యూనియన్ లో హర్షాతిరేఖాలు వెల్లువెత్తాయి. తన ఎన్నికకు సహకరించిన యూనియన్ రాష్ట్ర నాయకత్వం, నాయకులు మోహన్ రెడ్డికి సత్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అర్బన్ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులో ప్రభుత్వం ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్ నందు మహిళా శిశు వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ వారిచే జిల్లా బాలుర పరిరక్షణ విభాగం ఖమ్మం వారి ఆధ్వర్యంలో 22వ వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అర్బన్ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ప్రజల్లో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెరిగి బాల్యవివాహాలను నిషేధించడం, పునర్వివాహాలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో అక్కడక్కడా అడపాదడపా ఇలాంటి బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కూడా జరగకుండా ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్టివ్ యూనిట్ ఇన్స్టిట్యూషనల్ కేర్ ఆఫీసర్, సిడిపిఓ శారద శాంతి, ఏసిడిపిఓ వీరభద్రమ్మ, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు నిర్మల, రాణి, వెంకట కుమారి, ఆయుష్ ఫామ్ అసిస్టెంట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే సీతారాం ప్రాజెక్టు సొరంగ మార్గం

తిరుమలాయపాలెం : పోరాటాల ఫలితమే సీతారాం ప్రాజెక్టు సొరంగ మార్గం మంజూరు అని సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి కొమ్ము శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షుడు బింగి రమేష్, కార్యదర్శి తుళ్లూరు నాగేశ్వరావు చెప్పారు. మండలంలో బీరోలు, తాళ్లచెరువు, ఏలువారు గూడెం, దమ్మాయిగూడెం రైతాంగం సీతారామ ప్రాజెక్టు వల్ల ఎకరాల కొద్ది నష్టపోతున్న రైతులను సమీకరించి అఖిల పక్షం, రైతు సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి భూమి సొరంగ మార్గం ద్వారా కాలువ ఏర్పాటు చేయాలని చెప్పేసి అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సొరంగం మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. ఎప్పుడైనా ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఐక్యంగా పోరాడితే విజయం సాధించలేనిది ఏదీ లేదని మనకి ఒక ఉదాహరణ అన్నారు.

పేరుపల్లి రైల్వే గేటు మూడు రోజులు మూసివేత

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని పేరుపల్లి, మాధారం వెళ్లు రైల్వే గేట్ లెవల్ క్రాసింగ్ వద్ద పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా పేరుపల్లి రైల్వే గేట్‌ను 25వ తేది నుంచి 27వ తేది వరకు మూడు రోజుల పాటు మూసి వేస్తున్నట్లు రైల్వే ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ప్రజా సమాచారం కోసం రైల్వే అధికారులు తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చారు. పేరుపల్లి, మాధారం గేట్ మీదిగా వెళ్ళు రాకపోకలను సూర్యతండా ఆప్పాయిగూడెం మీదిగా మళ్లింపు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి

సీపీఎం నాయకులను విడుదల చేయాలి - వ్యకాస

నవతెలంగాణ-కారేపల్లి

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ వెనక గల సర్వేనెం.255 ప్రభుత్వ భూమిలో గుడిసులు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇండ్ల జాగా చూపక పోవటంతో తప్పని పరిస్థితిలో గుడిసెలు వేసుకోవల్సి వచ్చిందన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి ఇండ్లు నిర్మాణం చేయాలన్నారు. పేదలకు మద్దతుగా వెళ్ళిన సీపీఎం నాయకులు ఆకుల రాజు, ఆల్వాల వీరయ్య, సమ్మెట రాజమౌళి, దుడ్డెల రాంమ్మూర్తి లను అరెస్టు చేయటాన్ని ఆయన ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో పేదల పోరాటాలను అణచలేరన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు పట్టాలివ్వాలన్నారు.

బాలసాహిత్య సమ్మేళనంలో పాల్గొన్న 'బొల్లేపల్లి'

నవతెలంగాణ-సత్తుపల్లి



హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో మంగళవారం జరిగిన బాలసాహిత్య సమ్మేళనంలో సత్తుపల్లికి చెందిన ప్రముఖ కవి, జాతీయ ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొల్లేపల్లి మధుసదనరాజు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి మాతృమూర్తి కోడూరి శాంతమ్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, వక్తలను ఆహ్వానించగా, సత్తుపల్లి నుంచి రాజు ఆహ్వానం అందుకుని సమ్మేళనంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలసాహిత్యంలో పలు సూచనలు చేశారు. అనంతరం నిర్వాహకులు రాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు, గరిపెల్లి అశోక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి

చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-కల్లూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడి వ్యక్తి చికిత్స పొందుతూ ఖమ్మం ఆసుపత్రిలో బుధవారం మృతి చెందాడని ఎస్ఐ రఘు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 7వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో అల్లారం మండలం లక్ష్మీపురం గ్రామం నుండి శీలం వెంకటేశ్వర్లు రెడ్డి (55) మోటార్ సైకిల్ పై తిరువూరు వెళ్తుండగా ఖాన్ ఖాన్ పేట సమీపంలో వెనక నుండి స్కూటీపై వస్తున్న డి.సాయి లోకేష్ వెనక నుండి వచ్చి స్పీడ్ గా ఢీకొట్టడంతో వెంకటేశ్వర రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మంలోని చికిత్స పొందుతూ మతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమాజసేవతో ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్

ఎమ్మెల్యే రాములు నాయక్

నవతెలంగాణ-వైరా

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నంబూరు మధు ఆధ్వర్యంలో కాపా మురళీకృష్ణ హాస్పిటల్ నందు మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వేసవి తాపానికి ఉపశమనం కలిగించేందుకు మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయటం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, దిశా కమిటీ సభ్యులు కట్ల కృష్ణార్జున రావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుపులేటి మోహన్ రావు, డాక్టర్ కోటయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు మద్దుల రవి, మహిళా విభాగ అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే బీభ, టీఆర్ఎస్ వాణిజ్య విభాగ అధ్యక్షులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రామాలయం ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, తదితరులు పాల్గొన్నారు.



దీక్ష ఉపసంహరింపజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వైరా

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సర్వే నెంబర్ 8391లో బల్వతి ఇనాం పట్టా భూములు ఏడు ఎకరాల 16 గుంటలను సమగ్ర సర్వే చేయాలని కోరుతూ, ఇనాం పట్టా వారసులకు ఇవ్వాలని, కాలనీ యువకులు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్ష శిబిరాన్ని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం సందర్శించి అట్టి భూములో ఎలాంటి కట్టడాలు నిర్మించడం లేదని, అక్కడ నిర్మించ తలపెట్టిన ప్రాథమిక ఉప కేంద్రాన్ని వేరే చోటికి మార్చడం జరిగిందని, వారికి న్యాయం చేస్తానని హామీతో నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, ఆర్ఐ వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, టౌన్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ సభ్యులు కట్ల కృష్ణార్జున రావు, పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి మోహన్ రావు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే బీభ, పట్టణ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ ఫారం ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ 13వ వార్డు నందు గత కొంతకాలంగా లో వోల్టేజి సమస్యతో ప్రజలు బాధపడుతున్నారు. లో వోల్టేజి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫారంను బుధవారం వైరా మున్సిపాల్టీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జనరావు, ముసలమడుగు సర్పంచ్ చింతనిప్పు కరుణాకర్, వార్డు ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఏసీపీ ఎన్.రామోజీ రమేష్ కు ఉద్యోగోన్నతి

ప్రత్యేక అభినందనలు తెలిపిన తోడేటి లింగరాజు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.రామోజీ రమేష్ కు అడిషనల్ ఎస్పీగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు 42వ డివిజన్ లో ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి లింగరాజు ట్రాఫిక్ ఏసీపీ ఎన్. రామోజీ రమేష్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎన్. రామోజీ రమేశ్ కు అదనపు ఎస్పీగా ప్రమోషన్ రావడంపట్ల 42వ డివిజన్ లో ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి లింగరాజు ఏసీపీ రామోజీ రమేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి లింగరాజు మాట్లాడుతూ.. ఉద్యోగరీత్యా తోటి సిబ్బందికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ ధైర్యం చెప్పి తన వంతుగా ఏరకమైన సాయం చేసేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాజుప్రసాద్ మిత్ర బృందం, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి పెంచాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ

నవతెలంగాణ-తల్లాడ

ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.272 చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. తల్లాడ మండలం పినపాక గ్రామంలో ఉపాధి హామీ పనులను బుధవారం పరిశీలించి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత రద్దు చేయాలని చూస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా 2014 నుండి నేటి వరకు కేంద్ర బడ్జెట్లో 98 వేల కోట్ల నుండి 63 వేల కోట్లకు బడ్జెట్ తగ్గించిందన్నారు. బడ్జెట్ 15 లక్షల కోట్ల నుండి 40 లక్షల కోట్లకు పెరిగిన ఉపాధి హామీ బడ్జెట్‌కు తగ్గించడం గమనార్హం అన్నారు. ఉపాధిలో కుల విభజన తెచ్చి రెండు పూటలా ఫోటో అప్లోడ్ చేయాలని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. పని ప్రదేశాల్లో మంచినీళ్లు, టెంటు, మెడికల్ కిట్టు, పారలు, గడ్డపారలు, బొచ్చెలు, పనిముట్లని సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ నన్నేసాహెబ్, చల్లా నాగేశ్వరరావు, మేస్త్రీలు ఎక్కిరాల యశోద, ఎక్కిరాల వెంకటేశ్వర్లు, మెరుగు జములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంపీ నామ పర్యటన

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగే దిశ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి పై కమిటీ సభ్యులతో కలిసి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. నేలకొండపల్లి మండలం చెన్నారం, చంద్రుగొండ, ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో నామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 26వ తేదీ శుక్రవారం ఖమ్మం, ముదిగొండ మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని, నామ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది..

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఏడిఏ నరసింహారావు

నవతెలంగాణ-వేంసూరు



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ నరసింహారావు డీలర్లను హెచ్చరించారు. మండలంలో బుధవారం విత్తనాల షాపుల యజమానులు వ్యవసాయ శాఖ, పోలీస్ సంయుక్తంగా జరిగిన సమావేశంలో ఏడిఏ నరసింహారావు మాట్లాడుతూ రేషన్ డీలర్లు లైసెన్సు ఉన్న కంపెనీల నుండి విత్తనాలను దిగుమతి చేసుకోవాలని ప్రతిరోజు నిలువల పట్టికలో ముందు ఉంచాలని, స్టాక్ రిజిస్టర్ లను నమోదు చేయాలని నిబంధనలు పాటించని షాపుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే షాపులపై నిఘా ఉంటుందని విక్రయించిన వారిపై 1966 విత్తన చట్టం ప్రకారం చర్యలతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సొసైటీ సీఈఓ ను అగ్రోస్ ప్రైవేటు డీలర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు.. ఎరువులను అందించాలి

మధిర సీఐ మురళి

నవతెలంగాణ-మధిర



రైతులకు న్యాయమైన విత్తనాలను ఎరువులను అందించాలని మధిర సీఐ వడ్డేపల్లి మురళి, మధిర ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు విత్తన డీలర్లను కోరారు. మధిర రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మధిర, బోనకల్, ఎర్రుపాలెం విత్తన డీలర్లకు నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రయించిన సరుకుకు సరియైన బిల్లులను ఇవ్వాలని సూచించారు. విక్రయాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ వారి నిఘా ఉంటుందని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్ట్ ను కూడా నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులకు స్టాకులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని రైతులను కోరారు. అలాగే వ్యవసాయ శాఖ వారు ధృవీకరించిన వ్యాపారులు వద్ద మాత్రమే నాణ్యమైన విత్తనాలు, ఎరువులను కొనాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై స్వప్న, మధిర రూరల్, బోనకల్, ఎర్రుపాలెం ఎస్సైలు శ్రీధర్, తేజావత్ కవిత, సురేష్, వ్యవసాయ శాఖ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్, ఏఈవోలు సింధూర్, వంశీకృష్ణ, నాగినేని నాగసాయి, బాలక్రిష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటాం

జడ్పీ చైర్ పర్సన్ కమల్ రాజు

నవతెలంగాణ - బోనకల్



టీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ప్రతి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లింగాల కమల్ రాజు అన్నారు. మండల పరిధిలోనే లక్ష్మీపురం గ్రామం లో దాసరి నాగయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం తో పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును మతిని సతీమణి(నామిని) దాసరి స్వరూప కు బుధవారం లక్ష్మీపురం గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఏదైనా ప్రమాదంలో మృతిచెందితే రెండు లక్షల రూపాయల కుటుంబానికి పార్టీ చెల్లిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందజేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాదరావు, మాజీ జెడ్పిటిసి బానావత్ కొండ, రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్మారపు బ్రహ్మయ్య, ఆ పార్టీ నాయకులు బంధం శ్రీనివాసరావు, షేక్ సైదా, కేతినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతతత్వ విధానాలపై
సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ- బోనకల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ముష్టికుంట సిపిఎం కార్యాలయంలో ముష్టికుంట జోన్ సమావేశం పిల్లల మరి వెంకట అప్పారావు అధ్యక్షతన మంగళవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ సామాన్య ప్రజలపై విచ్చలవిడిగా భారాలు మోపుతుందని విమర్శించారు. బీజేపీ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం వామపక్షాలు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటాయన్నారు. దేశాన్ని మతతత్వం ఆధారంగా బిజెపి పరిపాలన చేస్తుందని, ఈ విధానం దేశ ప్రయోజనాలకు ఎంతో ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. దేశ ప్రజలు బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో తామే అధికారంలోకి వస్తామని బిజెపి కలలకు అంటుందని ఆ కలలు కలలో గానే మిగిలిపోతాయి అన్నారు. ఈ సమావేశంలో జోన్ కన్వీనర్ బంధం శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, నాయకులు కిలారు సురేష్, నిమ్మల రామారావు, కందికొండ శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, షేక్ నజీర్, పిల్లలు మర్రి నాగేశ్వరరావు, చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల పార్టీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్యలు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే విధంగా తమ కృషిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. వాసం సాయిరాం 9.8 జిపిఏ, ఆకుల దిలీప్ 9.7 జిపిఏ, శ్రీశాంత్ 9.7 జిపిఏ, జి.అక్షయ 9.2 జిపిఏ సాధించి మండలంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరానికి గాను 67 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 99 శాతం ఫలితాలు సాధించి మండలంలోని అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా తెల్దారుపల్లి పాఠశాల నిలిచింది. వాసం సాయిరాం 9.8 జిపిఏ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ విధంగా మంచి ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులను కృషి చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య, విద్యా కమిటీ చైర్మన్ రామారావు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. తెల్దారుపల్లి పాఠశాల ఎల్లప్పుడూ కూడా ఫలితాలలో మండలం లోనే కాకుండా,జిల్లాలో కూడా మొదటి స్థానంలో నిలుస్తుందని,ఇదే కృషిని కొనసాగించాలని సర్పంచ్ సిద్దేనేని కోటయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వీరబాబు, ఈ.యాదగిరి, జి.వెంకటేశ్వర్లు, కే.వెంకటేశ్వరరావు, సి.హెచ్ శాంతి శ్రీ, జి.రవి, కిషోర్, ఎం.మహేందర్, కే.బాబురావు, నాగభూషణం, జావేద్ పాల్గొన్నారు.

ఉక్కపోతలతో జనం సతమతం

ఎండలకు సొమ్మసిల్లుతున్న ప్రజానీకం

ఉదయం ఎండ.. సాయంత్రం వాన

నవతెలంగాణ-ముదిగొండ



ఉదయం ఎండ సాయంత్రం మబ్బులు పట్టి అకాల గాలి వానకు రైతులు, మండల ప్రజలు సతమతమవుతూ ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్నారు. కల్లాలలో, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న యాసంగి సాగు పంటలు అకాల వానలకు తడిసి ముద్దవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులు కొనుగోలు గోస ప్రభుత్వానికి పట్టడం లేదు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని కేంద్రాలు ఏర్పాటు చేసి ఎకరానికి 25 క్వింటాలు చొప్పున కొనుగోలు అంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ ఏడాదిలో ఎన్నికలు సమయం సమయపిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల డ్రామాలో భాగంగా ఈ కొనుగోలు కేంద్రాలు పేరుతో రాజకీయం చేస్తుందని విమర్శలు వినపడుతున్నాయి. ఈ నెలలో ఎండలో పెరిగి మండుతూ ఉక్క పోతలతో జనం సొమ్మసిల్లుతున్నారు. పెరిగిన ఎండలతో ప్రజానీకం ఉక్కిరిబిక్కిరై ఉడికి పోతున్నారు. ఒక పక్క ఎండలు, మరో పక్క అకాల వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు బీఎల్ఓ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

కలెక్టర్ వినతి

నవతెలంగాణ-ఖమ్మం



ఐసిడిఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సూపర్ వైజర్లను, జిల్లాలో పలు చోట్ల బీఎల్ఓ సూపర్ వైజర్‌గా నియమించిన ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఇవ్వవలిసిందిగా, అదేవిధంగా 20 రకాల విధులతో అదనపు భారంగా ఉందని టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్‌ల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ఫోరమ్ బాధ్యులు కత్తుల రవి, శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం ఐడీఓసిలో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఐసీడీఎస్ సూపర్ వైజర్ల సమస్యల గూర్చి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తక్షణమే సూపర్ వైజర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేస్తూ లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇవ్వడంపట్ల టీఎన్జీవో యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ ,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఐసిడిఎస్ లో విధులు నిర్వహిస్తున్న మహిళఉద్యోగులకు రేషన్ షాపులలో నుంచి బియ్యం ను అంగన్వాడీ సెంటర్ల కు ట్రక్ లలో సరఫరా చేయటం సమస్యగా మారిందని జిల్లా కలెక్టర్ కు టీఎన్జీవో యూనియన్ దష్టికి తీసుకెళ్లగా, ఈ విషయంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రావు ని కలిసి సమస్యను వివరించాలని వారికీ తగు ఆదేశాలు ఇస్తామని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హామీ ఇవ్వడంతో టీఎన్జీవో అధ్యక్ష,కార్యదర్శులు అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ లు ఐసిడిఎస్ ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్, రూరల్ యూనిట్ ఉపాధ్యక్షురాలు షాకీరా, సర్వే అండ్ ల్యాండ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, మురళి, టౌన్ బాధ్యులు వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీనివాసరావు డిమాండ్

నవతెలంగాణ-నేలకొండపల్లి

ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిర్వహణ పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇటీవల బడ్జెట్లో ఉపాధి హామీ పనికి నిధులు తగ్గించడంతోపాటు 333 జీవో తీసుకువచ్చి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేసిందని మండిపడ్డారు. అనంతరం రావెళ్ల భవనం నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కే జమలారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పడిశాల పుణ్యవతి, మున్నంగి లక్ష్మి, పెదపాక మల్లేశ్వరరావు, ముకరాల నరసింహారావు, మార్తి గోవిందు, భూక్య జ్యోతి, పోతనబోయిన పెరుమాళ్ళు, ఎడవల్లి సైదమ్మ, వెంకటప్పయ్య, జి మధు, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి ఏడాదిలోనే బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ

మాజీ మంత్రి సంభాని

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్లాక్ పోస్టులు మొదటి సంవత్సరంలోనే భర్తీ చేస్తామని మాజీ మంత్రి టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. క్రిష్టయ్య బంజర, యజ్ఞ నారాయణపురం గ్రామాల్లో 48వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ గారి సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, పోతురాజు నరేంద్ర, కల్లేపల్లి రమేష్, గోపాలరావు, మాలోతు హుస్సేన్ నాయక్, మంగోతు నగేష్, చుక్కా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయట్లేదు

నవతెలంగాణ-ముదిగొండ

కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయట్లేదని మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కొనుగోలు కేంద్రంలో బుధవారం రైతు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం నూర్పిడి చేసి కొనుగోలు కేంద్రంలో ఆరబోసి 40 రోజులైందన్నారు. నేటి వరకు వడ్లు కాటాలు వేయకుండా రైతులను అరిగోశ పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు దఫాలుగా అకాల గాలి వర్షం కురిసి ధాన్యం తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల బతుకు ఎవరికి అర్ధం కావడం లేదని రైతు కృష్ణ వాపోయారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ధాన్యం బస్తాలను ఎగుమతి చేసే విధంగా చర్యలు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేడే వైరా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-వైరా

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ మీటింగ్ హాలులో జరుగుతుందని ఇంచార్జీ ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన జరిగే సమావేశం లో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని తెలిపారు. సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-బోనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ దీపికలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ దీపికలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు గత కొన్ని రోజులుగా నిరసన దీక్ష నిర్వహిస్తున్నారు. ఈ దీక్షా శిబిరాన్ని బుధవారం బోయినపల్లి వీరబాబు సందర్శించి సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు షేక్ పర్జన, కే రమాదేవి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

ఇల్లందు : తమ విధులు నిర్వహిస్తునే మహిళా ఉద్యోగులు కీడల్లో రానించాలని డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ఎం.షాలెం రాజు ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలు అండ్ గనులలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు జీఎం కార్యాలయంలో బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా త్రో బాల్, బల్ ఇన్ ద బకెట్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు జూన్-2న సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే రాష్ట్రఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతలు ప్రదానం చేస్తారు.

ఇంటర్ విద్యార్థినులకు కలెక్టర్ సత్కారం



నవతెలంగాణ-ములకలపల్లి

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినులను కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ బుధవారం కలెక్టరేట్లో శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కాకి అనూష ఎంపీసీలో 984, ఎస్.కె. అజ్మతున్నీసా బైపీసీలో 984 అత్యధిక మార్కులు సాధించినందుకు డీఐఈవో సులోచనారాణి సమక్షంలో కలెక్టర్ వీరితో పాటు తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో మరింత చదివి తల్లిదండ్రులు, గురువులు, ఊరికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- ఎంపీపీ రేగా కాళిక



నవతెలంగాణ-కరకగూడెం

డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ రేగా కాళిక అన్నారు. కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనిలో మలిపెద్ది సంధ్య (22) డెంగ్యూ జ్వరంతో మంగళవారం రాత్రి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని ఆమె అన్నారు. గ్రామంలో బుధవారం ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించడంతో ఎనిమిది మందికి జ్వరం ఉన్నట్టు తేలడంతో ఆ గ్రామంలో శానిటైజేషన్, క్లోరినేషన్ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వైద్యాధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు.

ఉద్యోగాలు ఇవ్వకుండా ఉన్మాదులుగా మారుస్తున్న హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు

- పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-ఇల్లందు

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చాయని ఉద్యోగాలు ఇవ్వకుండా ఉన్మాదులుగా హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు చేస్తున్నాయని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి మోకాళ్ళ రమేష్ అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభల సందర్భంగా బుధవారం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జూన్ 5, 6లలో ఖమ్మంలోజరగనున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీవైఎల్ రాష్ట్ర రెండో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు పి.వరదయ్య అధ్యక్షత వహిస్తారని సభలకు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రముఖ సినీ డైరెక్టర్, నటుడు ఆర్.నారాయణ మూర్తి, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి కేంద్రకమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు గోవర్ధన్, పిడబ్ల్యూ జాతీయ కన్వీనర్వి సంధ్య హాజరు కానున్నారని తెలిపారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-మణుగూరు

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు మణుగూరు వీవోఏలు వినతిపత్రం సమర్పించారు. బుధవారం 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం బయలుదేరి వెళుతున్న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మొదట కలెక్టర్ వినతిపత్రం స్వీకరించేందుకు నిరాకరించారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని అన్నారు. కానీ వివోఏలు పట్టు విడవకుండా చివరకు వినతిపత్రం సమర్పించారు. సమ్మె 38వ రోజు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం, సమస్యలు పరిష్కరించాలని కోరడం సమ్మెలో భాగమేనని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఐకెపి వివోఏ సంఘం) భద్రాద్రి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనుగోపాల్, మణుగూరు మండల కమిటీ అధ్యక్షురాలు సులోచన, మణెమ్మ రాము, స్రవంతి, లక్ష్మి, శ్రీదేవి, వెంకటరమణ, లలిత, జరీనా, అనురాధ మిగిలిన వారు పాల్గొన్నారు.

5 లక్షలు ప్రమాద బీమా చెల్లించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



నవతెలంగాణ-సుజాతనగర్

ఉపాధి హామీ కూలీలకు ప్రమాదం జరిగితే ఐదు లక్షల ప్రమాద బీమా చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని ఉపాధి కూలీలు పనిచేసే స్థలాలను పరిశీలించి మాట్లాడుతూ రోజువారి వేతనం ఆరు వందలు చెల్లించాలని, నిత్యవసర ధరలు రోజు రోజుకి ఆకాశాన్ని అంటుతుంటే రూ.200 దేనికి సరిపోవని అన్నారు. పనిచేసే ప్రదేశాలలో కనీస మౌలిక సదుపాయాలు తాగునీరు, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండ మల్ల భాస్కర్, ఉడుగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు

- చింతవర్రే గ్రామంలో 40 కుటుంబాలకు వీడని జ్వరాలు



నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైలారం గ్రామ పంచాయతీ, ఉపఆరోగ్య కేంద్రం పరిధి చింతవర్రె గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులకు తెలియజేయడంతో అధికారుల సూచనల ప్రకారం బుధవారం చింతవర్రె గ్రామంలో ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిభిరంలో మొత్తం 82 మందిని పరీక్షించి వారికి మందులు సరఫరా చేసినట్టు వైద్యులు తెలిపారు. అలాగే జ్వరంతో ఉన్న 8 మందికి రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ఎవరికి కూడా మలేరియా లేదని, వీరితో పాటు గతంలో జ్వరం వచ్చి తగ్గిన వారికి డెంగీ నిర్ధారణ కోసం రక్త నమూనాలు సేకరించి కొత్తగూడెం కేంద్రం నందు గల టీ-హబ్‌నకు పంపినట్టు తెలిపారు. అలాగే గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇంటి చుట్టూ నీటి నిలువ లేకుండా గ్రామస్తులు చూసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మైలారం సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీ దీపిక, సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్స్, సిస్టర్స్, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఘనంగా నిర్వహించాలని సింగరేణి అధికారులు నిర్ణయించారు. బుధవారం ఏరియా ఎస్ఓటు జీఎం కొత్తగూడెం ఏరియా చీఫ్ కో-ఆర్డినేటర్ సమక్షంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సివిల్ సూపర్వైజర్, ఏరియా వర్క్ షాప్ ఇన్ చార్జ్ లకు కేటాయించిన పనులను త్వరితగతిన నిర్వహించాలన్నారు. కొత్తగూడెం ఏరియాలోని సేవా సమితి సభ్యులకు, మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, రంగోలి పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజీఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, డీజీఎం (ఐఈడి) యస్.యోహాన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణారెడ్డి, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, ఎస్ఇ (ఇ అండ్ఎం) శ్రీకాంత్, సివిల్ సూపర్వైజర్ బెనహర్, ట్రిబుల్ ఎక్స్ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, ఆఫీస్ సిబ్బంది కె.శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామాల ప్రసాద్ పాల్గొన్నారు.

యువత క్రీడలల్లో రాణించాలి

- కిట్ల పంపిణీ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం



నవతెలంగాణ-ఇల్లందు

నవయువకులు క్రీడలలో రాణించాలని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. బయ్యారం మండలం, కాచనపల్లి గ్రామంలో అతి త్వరలో వాలీబాల్ పోటీలను ప్రారంభించనున్న సందర్భంగా బుధవారం పట్టణంలో గల జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య మాట్లాడారు. వాలీబాల్ క్రీడా పోటీలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే క్రీడా పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ భాహుమతులకు ప్రైజ్ మనీ తానే అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, నాయకులు చిట్టిబాబు, మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, ధనుంజయ్, నాగార్జున, సతీష్, కుంటా రాజు, ప్రసన్న కుమార్ యాదవ్, బండి ఆనంద్, అజ్జు భాయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు

- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



నవతెలంగాణ-మణుగూరు

ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలుపై నా బిర్ అంబేర్కల్ సెక్రటరియేట్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో-కాన్ఫరెన్స్‌లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని అన్నారు. రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ అదనపు కలెక్టర్, పౌర సఫరాలు, సహకారశాఖ, డిఆర్‌డిఓ జెసిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 25 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా కేటాయించిన-ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ జాప్యం చేయకుండా దిగుమతి చేయాలని చెప్పారు. మిల్లుల్లో స్టాకు ఉందన్న సాకుతో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ మధుసూదన్ రాజు, జీసీసీ డియం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వల్లూరి

- రాష్ట్ర కమిటీలో మణుగూరు నుంచి ఆరుగురు ఎన్నిక



నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వల్లూరి వెంకట రత్నంను 16వ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ నెల 21, 22 తేదీలలో గోదావరిఖని ఆర్జీ 1లో రాష్ట్ర 16వ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో సీఐటీయూ అఖిలభారత కోశాధికారి ఎం.సాయి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన మంద నరసరావుతో మణుగూరు నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వల్లూరు వెంకటరత్నం, రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన నెల్లూరి నాగేశ్వరరావు, నందం ఈశ్వరరావు, మాచర్ల లక్ష్మారావు, టీవీఎంవి.ప్రసాద్ రావు, ఎన్.విల్సన్ రాజు, మొత్తం ఆరుగురు మణుగూరు నుండి ఎన్నికైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో యూనియన్ బలోపేతానికి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల కోసం క్రియాశీలక పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

మోడీకి ఇవి చివరి గడియలు

- కాషాయ కుయుక్తులను తిప్పికొట్టే సత్తా ఎర్ర జెండాకే ఉంది
- ప్రజా ఘోషను వినిపించేందుకు జూన్ 4 ప్రజాగర్జన
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ-పాల్వంచ

ప్రజా సంపదను దోచిపెడుతూ, మతం, కులం పేరుతో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలు చివరి ఎన్నికలను, కర్ణాటక ఎన్నికల ఫలితాలతో బీజేపీకి పతనం ప్రారంభమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశిరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు బస్తీలలో, కార్మిక సంఘాల కార్యాలయాలు వద్ద జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే లక్ష మందితో ప్రజాగర్జన సభ విజయవంతం కోరుతూ విస్తృత ప్రచారం పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలకు రక్షణ లేక ప్రమాదంలో పడ్డారని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అవినీతి పరులు, అక్రమార్కులు బీజేపీ పాలనలో పెరిగిపోయారని, వారంతా బిజేపి, ఆర్ఎస్ఎస్ శక్తులే అన్నారు. మహిళా రెజ్లర్లు రోడ్డెక్కి ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి అర్థమవుతోందన్నారు. దేశ ప్రజలకోసం కాకుండా రేపిస్టులకు, లక్షల కోట్లు ఎగనామం పెట్టే వారికి మోడి సర్కార్ బాసటగా నిలుస్తోందని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గెద్దనెక్కి బిజేపి ఉద్యోగాలు కల్పించక పోగా ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాశారని చెప్పారు. అదాని, అంబానీల జమం చేస్తూ దేశాన్ని కారు చౌకగా కార్పొరేట్ల చేతల్లో పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడి రంగం సిద్ధం చేసిందన్నారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను, హామీలను విస్మరించిన పాలకులపై పోరాటాలకు ప్రజలను సంసిద్ధం చేసేందుకు జూన్ 4న పోరాటాల గడ్డ కొత్తగూడెం కేంద్రంగా సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ నాయకత్వం హాజరు కాబోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు రాహుల్, గుండాల నాగరాజు,. సుధాకర్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ప్రణాళికబద్ధంగా నిర్వహించాలి

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు
- ఎస్పీ వినీత్.జి



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వినీత్.జి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖ సాధించిన విజయాలను, ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసే విధంగా ఒక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను గురించి, నేరాలను అదుపుచేయడానికి అవలంబిస్తున్న విధి విధానాలను చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగులో ఉన్న కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలన్నారు. అనంతరం వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనపరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థకు పుస్తకాల వితరణ

- స్టడీ మెటీరియల్ అందించిన లక్ష్మీ



నవతెలంగాణ-కొత్తగూడెం

పోటీపరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థుల కోసం పట్టణానికి చెందిన మునిపల్లె లక్ష్మి విలువైన పుస్తకాలను అందజేసి అందజేశారు. సుమారు రూ.3,500 విలువచేసి పుస్తకాలను లక్ష్మి జిల్లా గ్రంథాలయ సంస్థకు బుధవారం గ్రంధ పాలకులకు అందజేశారు. కొత్తగూడెంకు చెందిన ఆమె వాణిజ్య గణాంక శాస్త్రమునకు చెందిన పుస్తకాలను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం, పాఠకుల సౌకర్యార్థం కోసం సమకూర్చినట్లు తెలిపారు. ఈ పుస్తకాలను ఉపయోగించుకుని విద్యార్థినీ, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడి మంచి ఫలితాలు సాధించాలని, జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. పుస్తకాలను అందజేసిన లక్ష్మికి గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల, గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయాభివృద్ధికి సహకరిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని వారు కోరారు.

స్వచ్ఛభారత్ పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఫేస్ టులో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవడం, ఇంకుడు గుంటలు నిర్వహించుకోవడం ద్వారా రోగాలను అరికట్టుకోవడం, భూగర్భ జలాలు పెంపొందించుకోవడం గురించి, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ద్వారా ఘన వ్యర్థము నిర్వహణ, ప్లాస్టిక్ మేనేజ్మెంట్ అంశాలు, మలవెర్ధా నిర్వహణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఎంపీడీవో ముత్యాలరావు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, మాస్టర్ ట్రైనర్స్ సునీల్, సందీప్ కార్యదర్శులు, టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు రిపోర్ట్ నమ్మొద్దు

నవతెలంగాణ-భద్రాచలం టౌన్

ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపసంచాలకులు డిప్యూటేషన్లో ఉపాధ్యాయులకు న్యాయం చేయకుండా అన్యాయం చేశారంటూ వాటిమీద విచారణ కోసం వేసిన త్రీసభ్య కమిటీ ఇచ్చిన తప్పుడు రిపోర్టును నమ్మొద్దని, అది కేవలం కల్పితం అని అందులో వాస్తవాలు తక్కువగా, అవాస్తవాలు ఎక్కువగా ఉన్నాయని, కావాలని అక్రమ పద్ధతుల్లో ఉపాధ్యాయులు డిప్యూటేషన్లు పొంది అధికారికి వేల రూపాయలు చెల్లించారని తప్పుడు రిపోర్టులు, వాట్సప్, మొబైల్ రికార్డులు అందులో చూపించి రిపోర్ట్ పొందుపరిచారని దీన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.భుపెందర్ కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో క్షేత్రస్థాయిలో ఉన్న విద్యార్థులకు విద్యాభివృద్ధిలో చదువు నేర్పడం కోసం వారి వారి స్థాయిలో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసుకున్న డిప్యూటేషన్లని వేరే రకంగా చిత్రీకరించి కావాలని ఆ డీడీ కుర్చీని లాగేసుకోవడం కోసం త్రిసభ్యా కమిటీలోని కొందరు సభ్యులు ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. తప్పుడు పద్ధతుల్లో రిపోర్టు తయారుచేసిన త్రిసభ్య కమిటీపై కూడా ఇంకొక కమిటీ వేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

వాయు కాలుష్యాన్ని నియంత్రించండి

నవతెలంగాణ-మణుగూరు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ జీవన విధానాన్ని పర్యావరణ హిత జీవనశైలిగా మార్చుకోవాలని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పర్యావరణ రహిత జీవనశైలి అవగాహన సదస్సులో బుధవారం పేర్కొన్నారు. మిషన్ లైఫ్‌లో భాగముగా కార్ పూలింగ్ ప్రోగ్రాంని సీ టైప్ కాలనీ నుంచి జీఎం ఆఫీస్ వరకు సి టైప్‌లో నివశిస్తున్న జీఎం ఆఫీస్‌లో పని చేస్తున్న హెచ్‌ఓడిలు, ఇతర అధికారులను కార్ పూలింగ్ విధానములో రావాలని సూచించారు. ఈ విధానం వల్ల ఇంధన పొదుపు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించుకోవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం లలిత్ కుమార్ డిజిఎం (పర్సనల్), సలగల రమేశ్ డిజిఎం, శ్రీనివాస మూర్తి ఏరియా పర్యావరణ అధికారి, శ్రీనివాస్ రాజేంద్ర ప్రసాద్, ఈఈ (సివిల్), వివిఎన్ ప్రవీణ్, సీనియర్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర రావు పాల్గొన్నారు.

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం

- ఐటీడీఏ పీవో



నవతెలంగాణ-భద్రాచలం

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలకు ఎటువంటి రహదారి ఇబ్బందులు లేకుండా చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం కల్పించడానికి అటవీ అనుమతుల కోసం త్వరితగతిన అటవీ అధికారులు సర్వే చేసి నివేదిక అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు సంబంధిత అటవీ, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్.అండ్.బి అధికారులతో పీఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ములకలపల్లి, గుండాల, భద్రాచలం రేంజ్ పరిధిలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి అడవులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా, గిరిజన గ్రామాలకు గిరిజనులు సురక్షితంగా చేరుకోవడానికి రోడ్డు నిర్మాణం తప్పనిసరి అని, వచ్చేది వర్షాకాలం కావున గిరిజనులు వారి గ్రామాలకు చేరుకోవడానికి చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నదని, అందుకు ఒక హెక్టార్ లోపు ఫారెస్ట్ భూమి డైవర్షన్ కోసం ఫారెస్ట్ అధికారులు రోడ్ల నిర్మాణం కొరకు అనుమతులు తప్పకుండా ఇవ్వాలని, దానికి సంబంధించిన నివేదిక త్వరలో తనకు సమర్పించాలని ఆయన అన్నారు. సంబంధిత గిరిజన సంక్షేమ, ఆర్ అండ్ బి ఈఈలు, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి ఫారెస్ట్ అనుమతులు రాగానే పనులు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ డిఈ రాములు, అశ్వారావుపేట డిఈ రామిరెడ్డి, చెర్ల ఏఈ ప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ సొసైటీ ద్వారా సబ్సిడీపై జీలుగు విత్తనాలు

- జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వైస్ చైర్మన్ కొత్వాల



నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా జీలుగు (పచ్చిరొట్ట) విత్తనాలు పంపిణీ చేస్తున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు జీలుగులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 30 కిలోల బస్తా అసలు ధర రూ.2407.50లు ఉండగా రూ.1564.80లు సబ్సిడీ పోను రైతుకు రూ.842.70లకే పంపిణీ చేయనున్నామన్నారు. జీలుగులు తీసుకునే రైతు కేసీఆర్ పాస్ బుక్కు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లతో వచ్చి, సొసైటీ కార్యాలయంలో పొందవచ్చని పాల్వంచ మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి శంభో శంకర్, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాం బాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, సీఈఓ జి.లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

- పలు వేడుకల్లో పాల్గొన్న పాయం



నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండలంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం వి స్తృ తం గా పర్యటించారు. అందులో భాగంగా రాయిపాడు, ముత్తాపురం, అనంతోగు, ఆళ్లపల్లి, కొమ్ముగూడెం, రాఘవాపురం, మర్కోడు, సుద్దరేవు, నడిమిగూడెం, లొద్దిగూడెం తదితర గ్రామాల్లో పలు వివాహ వేడుకలకు హాజరై, నూతన వధువరులకు వస్త్రాలను ప్రధానం చేసి, ఆశీర్వదించారు. అనంతరం రాయిపాడు గ్రామంలో నూతన నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పర్యటనలో భాగంగానే పలు గ్రామాల్లో మృతి చెందిన వ్యక్తుల ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. మండలంలో పలువురి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, వారికి కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీకాంత్, గొగ్గల భాస్కర్, పాయం సత్యనారాయణ, కోనేటి వీరభద్ర చారి, భరత్, ఊకే ఎర్రయ్య, పాయం సూరయ్య, పెనక హుస్సేన్, తెల్లం జానీ, సతీష్, శ్రీనివాస్, బత్తిని శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం

నవతెలంగాణ-మణుగూరు



రాష్ట్రంలోని పేదలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వం ధ్యేయమని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేశారు కలెక్టర్ రేగాతో కలిసి ఆసుపత్రి పరిసరాలను కలియతిరిగి వార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు రాష్ట్రంలో 33 జిల్లాలలో 33 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో నిమ్స్‌ను మరింత ఆధునికరించేందుకు సీఎం చర్యలు చేపడుతున్నారు అన్నారు. ఎలాంటి మహమ్మారి వచ్చినా తట్టుకునే విధంగా అశ్వరావుపేట, ఇల్లందు, భద్రాచలం, చెర్ల, మణుగూరు ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. రికార్డు స్థాయిలో ఒకేసారి 1000 మంది డాక్టర్లను నియమించడం రాష్ట్ర పాలనలో చరిత్రగా నిలిచిపో తుందన్నారు. గతంలో కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం హైదరాబాదులోని ఉస్మానియా గాంధీ నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఉండగా తాజాగా మణుగూరులో ప్రారంభించడం జరిగిందని త్వరలో ఇల్లందు, అశ్వరావుపేటలో కూడా డయాలసిస్ కేంద్రాలు ప్రారంభిస్తామని వివరించారు. మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో అత్యవసరమైన రోగులకు రూ.14 లక్షలతో త్వరలో బ్లడ్ బ్యాంక్ సైతం ఏర్పాటు చేస్తున్నట్లు రేగా స్పష్టం చేశారు. డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ రేగాతో కలిసి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రసూతి సేవలు కోసం భద్రాచలం వెళ్లాల్సి వచ్చేదని నేడు ఆ పరిస్థితి లేకుండా ఇక్కడే పూర్తిస్థాయి వసతులు కల్పించామన్నారు. అన్ని రకాల పరికరాలను ఏర్పాటు చేసి వైద్యులను పూర్తిస్థాయిలో భర్తీ చేసి సేవలందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రవిబాబు, తహసీల్దార్ నాగరాజు, ఆసుపత్రి సూపరింటెంట్ రాంప్రసాద్, ఆర్ఎంఓ సునీల్, ఆసుపత్రి వైద్యులు నరేష్, సర్జన్, విజయ్ కుమార్, ఆనందరావు, జడ్పీటీసీ పోశం నరసింహారావు, ఎంపీపీ కారం విజయ కుమారి, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, సమతి సింగారం సర్పంచ్, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖకు చేరిన పాఠ్యపుస్తకాలు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం జిల్లా మండలాలకు చేరుకుంటున్న పాఠ్య పుస్తకాలు చేరాయి. సర్కారు బడిలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించేదుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం పాఠశాల పునఃప్రారంభం రోజున విద్యార్థుల చేతుల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు అందే ఏర్పాట్లులో భాగంగా పాఠ్య పుస్తకాల పంపిణిని ప్రారంభించారు. జిల్లాకు పార్ట్-1 పుస్తకాలు 569,950 పుస్తకాలు అవసరం కాగా ఇప్పటికీ 372,000 పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. మండల కేంద్రాలకు, సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, కస్తూరిబా పాఠశాలలకు పాఠ్యపుస్తక పంపిణీ జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ చేతుల మీదుగా ప్రారంభమైనది. జిల్లాలోని అన్ని పాఠశాలలకు జూన్ 7 నాటికి జిల్లా పాఠ్య పుస్తకాలు చేరుకోనున్నాయి. పాఠ్య పుస్తక పంపిణీ ప్రారంభ కార్య క్రమములో మండల విద్యాధికారి గుగులోత్ వెంకట్, గోదాము ఇన్చార్జ్ రవి ప్రతాప్, బాలు, వెంకట్ లు పాల్గొన్నారు.

రాముని హుండీ ఆదాయం రూ.1 కోటికి పైనే

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం హుండీ ఆదాయంను బుధవారం లెక్కించారు. భద్రాచలం రామాలయంలో హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం రూ.1,62,13,534 లభించింది. నగదుతోపాటు బంగారం 182 గ్రాములు, వెండి 1 కేజీ 800 గ్రాములు కానుకలుగా భక్తులు సమర్పించారు. ఇది 48 రోజుల హుండీ ద్వారా వచ్చిన ఆదాయమని దేవస్థానం ఈఓ రమాదేవి తెలిపారు

టైలరింగ్ కేంద్రాలను సందర్శించిన డీఈవో

ములకలపల్లి : ములకలపల్లి మండలంలో పలు ప్రాంతాల్లో టైలరింగ్ కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫాం 2023-24 విద్యాసంవత్సరానికి గాను జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ముందస్తు ప్రణాళికతో మార్చి నెలలోనే యూనిఫాం క్లాత్లను పాఠశాలకు అందించడం జరిగిందని తెలిపారు. అయితే ప్రధానోపాధ్యాయులు టైలర్ల వద్దకు వాటిని చేర్చి నూతన డిజైన్ల ప్రకారం రెండు జతల యూనిఫాంను పాఠశాలలు తెరిచేలోగా ముందస్తు ప్రణాళికతో కుట్టిస్తుండటంతో టైలరింగ్ కేంద్రాల్లో దుస్తుల నాణ్యతను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎ.కె.సైదులు, అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజుశేఖర్, గణాంక అధికారి ఎస్.సతీష్ కుమార్, టైలర్లు, కాంప్లెక్స్ రిసోర్సుపర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

విధులలో నిర్లక్ష్యం సహించం

- పర్యటనలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్

ఇల్లందు : సెక్యూరిటీ గార్డ్స్ తమకు కేటాయించినటువంటి విధులను అప్రమత్తంగా నిర్వహించాలని విధుల నందు చెక్ పోస్ట్ విడిచి పోరాదని, విధుల నందు ఎటువంటి నిర్లక్ష్యం సహించమని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సిహెచ్. శశిధర్ రాజు అన్నారు. ఏరియాలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఏరియాలోని సి.హెచ్.పి వద్ద ఉన్నటువంటి సెక్యూరిటీ చెక్ పోస్టును తనిఖీ చేసారు. తదుపరి వారు బొగ్గు లారీల ఇన్ అండ్ అవుట్ బుక్, అక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్‌ను తమ విధులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి



బూర్గంపాడు : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులకు విక్రయించే విత్తనాలు ఎరువులు నాణ్యత ప్రమాణాలకు పాటించేలా ప్రభుత్వం అధికారులు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఫెర్టిలైజర్ దుకాణం యజమానులను డీలర్లతో ప్రత్యేకంగా సమావేశం అధికారులు నిర్వహించాలని ఆయన సూచించారు. నాణ్యతమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుమందులు అమ్మేవారిపై పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులు కఠినమైన నిర్ణయాలు తీసుకోకపోతే రైతులు ఘోష దేశానికి, రాష్ట్రానికి కూడా రైతుల శాపంగా మారుతుందని ఆయన అన్నారు.

తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్

- సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

నవతెలంగాణ-కొత్తగూడెం



కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూ పోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 26వ వర్ధంతి బుధవారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు శేషయ్య, కంచర్ల జమలయ్య, యువజన, విద్యార్థి సమాఖ్యల జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ఉపేందర్, నాయకులు కె.సోమయ్య, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

27న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

- విజయవంతం చేయాలి ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-ఇల్లందు

పట్టణలోనీ జెకె సింగరేణి గ్రౌండ్‌లో 27న శనివారం సాయంత్రం 4 గంటలకు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నామని జయప్రదం చేయాలని ఎంఎల్ఏ హరిప్రియ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేలానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని తెలిపారు. పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలని కోరారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయయండి : కార్తిక్

27న జెరగబోయే పట్టణ బీఅరెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పెద్ద ఎత్తున యువత, కార్యకర్తలు పాల్గొని అదేవిదంగా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పట్టణ యువజన అధ్యక్షులు మెరుగు కార్తిక్ కోరారు. పలు వార్డులలోని బుధవారం యువతను, వార్డు కౌన్సిలర్ వార రవి, కటకం పద్మావతి, తార ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లలిత్, శ్రావణ్, శ్రీకాంత్ రాము, గోపి ఒకటవ వార్డ్ యువత పాల్గొన్నారు.

జల సంరక్షణలో జిల్లాకు జాతీయ పురస్కారం

జగన్నాధపురం పంచాయతీకి అవార్డు

- జాతీయ స్థాయిలో మొదటి స్థానం
- సర్పంచ్‌ను సన్మానించిన కలెక్టర్

నవతెలంగాణ-కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జాతీయ స్థాయిలో పలు అవార్డులు సొంతం చేసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, జల సంరక్షణ, హెల్దీ పంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్, హరితహారం, మౌళిక సదుపాయాల కల్పన, సాంఘీక భద్రత, డిజిటలైజేషన్, మహిళా సాధికారత, స్వచ్ఛా భారత్ లాంటివాటితో కూడిన 9 అంశాలలాంటి కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న జిల్లా గ్రామ సర్పంచులు పలు అవార్డులు సాధించి పెట్టారు. తాజాగా జల సంరక్షణకు చేపట్టిన చర్యలు ఫలితంగా కేంద్ర జలసంరక్షణకు గాను జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించి మొదటి స్థానంలో నిలవడం జిల్లా ప్రజలకు గర్వకారణం. జిల్లాలోని ముల్కలపల్లి మండలంలోని, జగన్నాధపురం గ్రామ పంచాయతీకి జల సంరక్షణ విభాగంలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం లభించడం జరిగింది. జల సంరక్షణకు మన జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శమవుతున్నాయి. అడుగంటి పోతున్న భూగర్భ జలాలు పరిరక్షణకు చేసిన చర్యలు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసేందుకు కేంద్ర బృందం 2023 ఫిబ్రవరిలో పరిశీలించారు. వారి నియమావళి ప్రకారం తనిఖీ చేయడం జరిగింది.

జల సంరక్షణకు చర్యలు

ఉపాధిహామీ పథకంలో చెరువులు, పెద్ద, చిన్న ఊటకుంటలు, చెక్ డ్యామ్‌లలో 62 పూడికతీత పనులు చేశారు. 2020-21, 2021-22 సంవత్సరాలలో చేపట్టిన పనులతో 79, 618 క్యూసిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగినట్లు గుర్తించారు. మిషన్ కాకతీయలో16 చెరువులను, వాటర్‌షెడ్‌లో 2 ఊట కుంటలను, మిషన్ అమృత్ సరోవర్‌లో ఒక నీటి ఊటకుంట పునరుద్ధరించడం జరిగింది. జగన్నాధపురం గ్రామ పంచాయితీలో జిల్లా ఏర్పాటు తదుపరి ఆగస్టు 2022 వరకు 402 ఎకరాలలో హార్టికల్చర్, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పనులను చేపట్టడం జరిగింది. 2020-21 నుండి ఆగస్టు, 2022 వరకు 235 ఎకరాలను మైక్రో ఇరిగేషన్ పద్ధతిలోసాగు చేయడం జరుగుతుంది. 2020-21,2021-22 సంవత్సరములలో పచ్చదనం పెంచడానికి 50 వేలకు పైగా మొక్కలను హరితహారంలో నాటారు. వాటర్ షెడ్ కార్యక్రమములో భాగంగా 134 వివిధ రకాల నీటి సంరక్షణ పనులు అనగా ఊటకుంటలు, చెక్ డ్యాంలు, బోర్ వెల్ రీచార్జి నిర్మాణాలను చేపట్టడం ద్వారా 6.50 లక్షల క్యూసిక్ మీటర్లకు పైగా నీటి నిల్వ సామర్థ్యాన్ని కల్పించడం జరిగింది. ఇరిగేషన్ శాఖ ద్వారా 31 యం.ఐ. ట్యాంకుల కింద 1.98 మిలియన్ క్యూసిక్ మీటర్ల సామర్థ్యంతో 1087 ఎకరాల భూమి సాగులో ఉపాధిహామీలో చేపట్టిన 22 నీటి సంరక్షణ పనుల ద్వారా సుమారు ఒక లక్ష క్యూ.మీ. నీటి సామర్థ్యాన్ని స్థిరీకరించడం విజయంగా చెప్పవచ్చు. ఈ గ్రామములో చేపట్టిన వివిధ నీటి సంరక్షణ పనుల ద్వారా 27.63 లక్షల క్యూ.మీ. నీటి సామర్థ్యాన్ని కల్పించడం జరిగింది. 2020 సంవత్సరములో 2553 ఎకరాలుగా వున్న సాగునీటి సౌకర్యం, 2022 కి 5356 ఎకరాలకు పెరిగింది. ఏకంగా అదనంగా 2803 ఎకరాలకు పెరిగింది. అలాగే అన్ని రకాల పంటలు కలిపి 2020 లో 6332 ఎకరాలు ఉండగా 2022 లో అది 10,095 ఎకరాలకు అనగా 3763 ఎకరాలలో అదనంగా సాగు విస్తీర్ణంపెరిగింది.



సర్పంచ్ భవానిని అభినందిస్తున్న కలెక్టర్

కలెక్టర్ అభినందనలు....

ములకలపల్లి మండలం, జగన్నాధపురం పంచాయతీకి జల సంరక్షణ చర్యలకు గాను జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన సందర్భంగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గ్రామ సర్పంచ్ గడ్డం భవానిని శాలువాతో ఘనంగా సత్కరించారు. జల సంరక్షణ చర్యల్లో మీ కృషికి జాతీయ స్థాయిలో గౌరవం లభించిందని, మన జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తం చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఇందుకు కృషి చేసిన డిఆర్‌డిఏ, పంచాయతీ రాజ్ తదితరఅధికారులను ప్రతేకంగా అభినందించారు.



ఇంటర్మీడియట్ విద్యార్థినికి కలెక్టర్ సన్మానం

నవతెలంగాణ-అశ్వాపురం

కలెక్టరేట్‌లో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్న జక్క నాగ అక్షయ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థినిని భద్రాద్రి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ శాలువాతో సన్మానించి ఐఐటీ జేఈఈ పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి కార్పొరేట్ కాలేజీలతో పోటీపడి మార్కులు సాధించడం గర్వకారణమని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చదివించి మంచి భవిష్యత్తుని పిల్లలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. మంచి ఫలితాలు సాధించడం పట్ల అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

ఫ్రీజింగ్‌తో లాభదాయకం

- వేతన ఒప్పందం బాగాలేదని తప్పడు ప్రచారం చేసేవారికి సవాల్
- సీఐటీయూ జేబిసిసిఐ సభ్యులు మంద
- విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడి

నవతెలంగాణ-కొత్తగూడెం




కోల్ కత్తాలో ఈనెల 19, 20 తేదీల్లో జరిగిన 11వ వేతన ఒప్పందం కార్మికులకు లాభదాయకం అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబిసిసిఐ సభ్యులు మంద నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం సిఐటియూ కార్యాలంయలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ అలవెన్స్ 9 శాతం నుంచి 11.25 శాతం, స్పెషల్ అలవెన్స్ 4 శాతం నుంచి 5 శాతం, ఇంటి అద్దె 2 శాతం నుంచి 2.5 శాతం పెంచి ఫ్రీజింగ్ చేయడం వల్ల కార్మికులకు లాభదాయకం జరిగిందన్నారు. బేసిక్ 49 శాతం పెరగడంతో ఈ మూడు అలవెన్స్‌లు బేసిక్‌తో లింక్ అప్ అయి ఉండడం వల్ల 85 శాతం పెరిగాయని వివరించారు. ఈ ఒప్పందంలో 5 జాతీయ కార్మిక సంఘాలలో సిఐటియు, ఏఐటీయూసీ, బిఎంఎస్ అంగీకరించిన ఎచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి అంగీకరించ కూడా మీనా మీసాలు లెక్కించాయన్నారు. కానీ సిఐటియు లెక్కలు వేసి ఫ్రీజింగ్‌తో లాభమే కలిగిందని వివరించడంతో అన్ని కార్మిక సంఘాలు అంగీకరించి సంతకాలు చేశాయని గుర్తుచేశారు. అండర్ గ్రౌండ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్ 2021 జూలై నుంచి కార్మికులకు లెక్క కట్టిస్తారని పేర్కొన్నారు. అన్ని అలవెన్సులు కూడా 25 శాతం పెంచుకోవడం జరిగిందన్నారు. అగ్రిమెంట్‌పై సంతకాలు చేసి కొన్ని సంఘాల ఒత్తిడితో అంగీకరించామని ఫ్రీజింగ్ వల్ల కార్మికులకు నష్టం కలుగుతుందని ప్రచారం చేయడం సిగ్గు చేటు అని, ఏ విధంగా నష్టం కలుగుతుందని కార్మికుల మధ్యలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలగొండ రఘు, వై.వెంకటేశ్వరరావు, గాజుల రాజారావు, గడల నరసింహారావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాటాల ఫలితమే పోడుకు పట్టాలు..

- సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్ మచ్చా

నవతెలంగాణ-భద్రాచలం



సీపీఐ(ఎం) నిర్వహించిన ప్రజా, గిరిజన పోరాటాల ఫలితం గానే నేడు సాగుదారులందరికీ హక్కుపత్రాలు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, ఈ నిర్ణయం అమలు కోసం తేదీలు కూడా ప్రకటించడం హర్షించదగిన పరిణామం అని సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. తాతల కాలం నుంచి గిరిజనులు, గిరిజనేతరులు తమ సాగులో ఉన్న భూములను సాగు చేసుకుంటున్నారని అట్టి భూములకు హక్కు పత్రాలు లేని కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని, అనేక సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా నేడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మంచిదేనని అన్నారు. అయితే ఇప్పటివరకు సాగులో ఉన్న లబ్ధిదారులకు అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వేలు నిర్వహించిన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. సర్వేల సందర్భంగా కొన్ని సమస్యలు వచ్చినందున కొన్ని గ్రామాల్లో వేల ఎకరాలకు సంబంధించినటువంటి భూములను సర్వేలో పరిగణించకుండా పక్కన పెట్టారని వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు సాగులో ఉన్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. లేదంటే పట్టాలు రానివారు నిరాశకు గురయ్యే అవకాశం ఉన్నదని తెలిపారు. పట్టాలు ఇచ్చిన తర్వాత సాగులో ఉన్న అన్ని భూములను సదును చేసుకోవడానికి ల్యాండ్ డెవలప్మెంట్ స్కీం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పట్టా హక్కులు ఉన్నవారికి వివిధ కారణాల చేత పట్టా హక్కులు రానివారికి కూడా మానవతా దృక్పథంతో రైతుబంధు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎటువంటి ఉన్నవారందరికీ బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా సొంత స్థలం ఉన్న వారికి అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని రూ.3 లక్షల నిర్మాణం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఉన్నది. గ్రామాలలో, పట్టణాలలో అర్హులుగా ఉండి ఇంటి స్థలం లేని పేదలు లక్షల్లో ఉన్నారని వారిని కూడా గుర్తించాలని కోరారు. సొంత స్థలం ఉన్న వారికి అందరికీ నిర్మాణ వ్యయం కనీసం రూ.ఐదు లక్షలు మంజూరు చేయాలని కోరారు.

ప్రయివేట్‌తో పోటీ పడుతున్న గురుకుల విద్య

నవతెలంగాణ-అశ్వారావుపేట



ప్రయివేట్ విద్యతో ప్రభుత్వ గురుకుల విద్య పోటీ పడుతుందని, నిరుపేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసిందని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి స్పష్టం చేశారు. స్థానిక మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ఆయన సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 లక్షలు వెచ్చిస్తుందని, దానికి అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కళాశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సహకారంతో తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నూరు శాతం ఫలితాలు సాదించటంలో కీలక పాత్ర పోషించిన కళాశాల అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రగతి సాదించటానికి సహకరిస్తున్న ఎంపీపీని అధ్యాపకులు, విద్యార్థినీలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారా లిల్లీ, బీఆర్ఎస్ నాయకులు మందపాటి రాజ మోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, సతీష్ రెడ్డి, అద్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో జిల్లా కీర్తి చాటాలి

- ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు
- గెలిచిన క్రీడాకారులకు బహుమతులు
- అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కొత్తగూడెం



క్రీడాకారులు మరింత పట్టుదలతో రానించి రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు బహుమతులు తేవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 15 నుండి 36 ఏండ్ల వయస్సు గల యువతీ, యువకులకు స్థానిక ప్రకాశం స్టేడియంలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహించిన గెలుపొందిన విజేతలు 22 నుండి 24వ తేదీ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. ఆటల్లో క్రీడా కారులు తమ స్ఫూర్తిని నింపారని, ఉత్తమ ప్రదర్శన ఇచ్చారని చెప్పారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన క్రీడాకారులను ఈ నెల28 నుండి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మూడు రోజులు పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. పాల్గొన్న క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని చెప్పారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. మూడు రోజుల పాటు ఎంతో గనంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించుకున్నామని పిఈటీలను, పిడీలను, వలంపిక్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి సీతారాం, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు పుట్టా శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సంఘం కార్యదర్శి స్టెల్లా, పిఈటీలు, పిడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు.

కమ్మని మామిడి రుచులు

వేసవి కాలం అంటే మామిడి కాయలు, పండ్ల సీజన్.. మామిడితో రకరకాల ప్రయోగాలు చేయని వారుండరు. మామిడి రుచికి ఫిదా కాని వారుండరు. వీటితో అనేక వంటకాలను తయారు చేసి ఆస్వాదించవచ్చు. పచ్చళ్ళు, పప్పు, సాంబర్, జ్యూస్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వెరైటీలే ఉన్నాయి. ప్రాంతాన్ని బట్టి మామిడికాయలతో చేసే వంటకాలు మారుతుంటాయి.

సౌత్ ఇండియన్ స్పెషల్ మామిడికాయ సాంబార్



కావాల్సిన పదార్థాలు : కందిపప్పు - కప్పు, మామిడికాయ - ఒకటి, చింతపండు : కొద్దిగా, సాంబార్ మసాలా పౌడర్ - రెండు టేబుల్ స్పూన్‌లు, ధనియాల పొడి - ఒక టేబుల్ స్పూన్, కారం - ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర - టేబుల్ స్పూన్, ఆవాలు - టేబుల్ స్పూన్, ఎండు మిర్చి - మూడు, కరివేపాకు - రెండు రెమ్మలు, ఉల్లిగడ్డ - రెండు (సన్నగా తరిగి పెట్టుకోవాలి) దోసకాయ, సొరకాయ ముక్కలు : అర కప్పు (ఉడికించుకోవాలి) టమోటో: ఒకటి, కొత్తిమీర తరుగు - టేబుల్ స్పూన్, వెల్లుల్లి రెబ్బలు - 2-3, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - తగినంత

తయారు చేయు విధానం : మామిడికాయ తొక్క తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. ప్రెషర్ కుక్కర్‌లో కందిపప్పు, టమోటో ముక్కలు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి మెత్తగా ఉడికించుకోవాలి. కుక్కర్‌లో ఆవిరి తగ్గిన తర్వాత పప్పును మెత్తని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టుకోవాలి. ఈ పప్పులోనే మిగిలిన ఉల్లిగడ్డ ముక్కలు, టమాటో, వెల్లుల్లి ముక్కలు వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు డీప్ బాటమ్ పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేడయ్యాక అందులో పోపు గింజలు, కరివేపాకు, ఉల్లిగడ్డ, దోసకాయ, సొరకాయ, టమోటో, మామిడికాయ ముక్కలు కూడా వేసి రెండు నిముషాలు వేయించుకోవాలి. తర్వాత ఇందులో చింతపండు గుజ్జును వేసి రెండు నిముషాలు మరిగించాలి. రెండు నిముషాలు ఉడికిన తర్వాత ముందుగా ఉడికించి పెట్టుకొన్న పప్పును ఈ పోపు మిశ్రమంలో వేసి సరిపడా నీళ్ళు పోసి బాగా మిక్స్ చేసి తక్కువ మంట మీద మరో 5-10 నిముషాల పాటు ఉడికించుకోవాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి స్టౌ ఆఫ్ చేయాలి. అంతే మామిడికాయ సాంబార్ రెడీ. వేడి వేడిగా అన్నంతో సర్వ్ చేస్తే చాలా టేస్టీగా ఉంటుంది.


తియ్యని మామిడి రవ్వ లడ్డు



కావాల్సిన పదార్థాలు : బొంబాయి రవ్వ - అర కిలో, మామిడిపండ్లు - రెండు, యాలకులు - రెండు, జీడిపప్పు, కిస్‌మిస్‌లు - గుప్పెడు, నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు, పచ్చి కొబ్బరి తురుము - రెండు కప్పులు, పంచదార - 200 గ్రాములు,

తయారు చేయు విధానం : ముందుగా బొంబాయి రవ్వను మాడకుండా సన్న మంట మీద కమ్మని వాసన వచ్చే వరకు వేయించి పెట్టుకోవాలి. జీడిపప్పు, కిస్‌మిస్‌లు నేతిలో వేయించి పక్కన పెట్టుకోవాలి. కొబ్బరి తురిమి పెట్టుకోవాలి. తర్వాత స్టౌ మీద పాన్ పెట్టి కొద్దిగా నీరు పోసి బొంబాయి రవ్వను బాగా మెత్తగా ఉడికించాలి. అందులోనే పంచదార పోసి మరి కాసేపు ఉడికించి కొద్దిగా నెయ్యి వేసి బాగా కలియబెట్టాలి, స్టౌ ఆఫ్ చేసి పచ్చికొబ్బరి తురుము కూడా వేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లు నేతిలో వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇందులో కలుపుకోవాలి. తర్వాత కొద్దిగా చల్లారాక మామిడిపండు రసం కూడా పోసి బాగా తిప్పాలి. యాలకుల పొడిని ఇందులో వేసి మిశ్రమం గట్టిపడ్డాక నిమ్మకాయ పరిమాణంలో ఉండల్లా చేసుకొని ప్లేటులో అమర్చుకోవాలి. అంతే కమ్మని రవ్వతో కలిసిన మామిడి రవ్వలడ్డూలు రెడీ.. ఆ రోజు తినడానికి ఇవి చాలా రుచిగా ఉంటాయి.

ఆంధ్ర స్పెషల్ మామిడికాయ పప్పు



కావాల్సిన పదార్థాలు :

పప్పు తయారు చేసేందుకు... పచ్చిమిర్చి - రెండు (పొడవుగా కోసుకోవాలి), కంది పప్పు - కప్పు, పసుపు పొడి - అర టీ స్పూన్, ఉప్పు - రుచికి సరిపడా

మామిడికాయలు వండడానికి... మామిడికాయ - ఒకటి (తొక్క తీసి ముక్కలుగా చేసుకోవాలి), పసుపు పొడి - పావు టీస్పూన్, మిరియాల పొడి - ఒక టేబుల్ స్పూన్, నీరు - అర కప్పు, ఉప్పు - రుచికి సరిపడా,

పోపు కోసం... నెయ్యి - ఒక టేబుల్ స్పూన్, ఆవాలు - అర టీ స్పూన్, వెల్లుల్లి - రెండు రెబ్బలు, ఎండుమిర్చి - రెండు, కరివేపాకు - కొద్దిగా, కొత్తిమీర - కొద్దిగా

తయారు చేయు విధానం : ముందుగా కుక్కర్‌లో కడిగిన పప్పు, రెండు కప్పుల నీళ్లు, ఉప్పు, పసుపు, పచ్చిమిర్చి వేసి స్టౌ మీద పెట్టి కుక్కర్ మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. కుక్కర్‌లో ప్రెజర్ దానంతట అది పోయే వరకు అలా ఉంచాలి. తర్వాత పప్పును మెత్తగా చిదిమేసి పక్కన పెట్టుకోవాలి.

మామిడికాయ ఉడకబెట్టేందుకు కుక్కర్‌లో మామిడి కాయ ముక్కలు, కాస్త ఉప్పు, పసుపు, కారం, అర కప్పు నీళ్ల పోసి స్టౌ మీద పెట్టి పది నిముషాలు ఉడికించుకోవాలి. కుక్కర్‌లో అయితే ఒక విజిల్ వచ్చిన తర్వాత దించాలి.

తాలింపు కోసం స్టౌ మీద ఫ్రైయింగ్ పాన్ పెట్టి అందులో నెయ్యి పోసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర వేసి తాలింపు వేయాలి. తర్వాత ఎండు మిర్చి, వెల్లుల్లి వేసి కొద్దిగా రంగు మారే వరకు వేయించి, కరివేపాకు వేసి వేయించి, ఉడకబెట్టిన మామిడికాయ, మెత్తగా రుద్ది పెట్టుకున్న పప్పు వేసి, అవసరమైనంత నీరు పోసి, రుచికి సరిపడా ఉప్పు వేసి, 3-4 నిమిషాలు బాగా మరిగించి, కొత్తిమీర చల్లితే, రుచికరమైన ఆంధ్రా పచ్చి మామిడి పప్పు రెడీ.

మామిడి తురుము పచ్చడి



కావాల్సిన పదార్థాలు : మామిడికాయలు - రెండు, కారం - రెండు టేబుల్ స్పూన్‌లు, ఆవపిండి - ఒక టేబుల్ స్పూన్, మెంతిపిండి - అర టేబుల్ స్పూన్‌లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - తగినంత, తాలింపుకు - శనగ పప్పు, మినప్పప్పు - రెండు టేబుల్ స్పూన్‌లు, ఆవాలు - ఒక టేబుల్ స్పూన్, ఎండుమిర్చి - నాలుగు, కరివేపాకు - రెండు రెమ్మలు, వెల్లుల్లి - ఆరు రెమ్మలు

తయారు చేయు విధానం : మామిడికాయలు చెక్కు తీసి తురుముకోవాలి. ఈ తురుములో కారం, ఉప్పు, ఆవపిండి, మెంతిపిండి అన్నీ వేసి బాగా కలపాలి. నూనె వేడి చేసి తాలింపు వేసి ఇందులో కలిపితే తురుము పచ్చడి రెడీ. ఈ ప్రాసెస్‌లో నీళ్ళు తగలకుండా చేసుకోవాలి.

సమ్మర్ స్పెషల్ మ్యాంగో ఫిర్నీ



కావాల్సిన పదార్థాలు : బియ్యం - రెండు కప్పులు, పాలు : ఒక కప్పు, మామిడి పండు గుజ్జు - ఒక కప్పు, బాదం - ఒక కప్పు, పిస్తా పప్పు - ఒక కప్పు, యాలకులు పొడి: చిటికెడు, పంచదార - ఒక కప్పు

తయారు చేయు విధానం : బియ్యాన్ని కడిగి నానబెట్టుకోవాలి. కొద్దిసేపు నాననిచ్చిర నీళ్ళు లేకుండా వడకట్టి, కాసేపు ఆరబెట్టాలి. తడి పూర్తిగా ఆరిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. తర్వాత స్టౌమీద మందపాటి పాన్ పెట్టి అందులో పాలు పోసి బాగా కాగనివ్వాలి. పాలు మరిగేటప్పుడు పంచదార కూడా వేసి బాగా కలపాలి. వేరొక స్టవ్ మీద గిన్నె పెట్టి కొద్దిగా నీళ్ళు పోసి అందులో బియ్యం పిండిని పోసి కలుపుతూ ఉడకనివ్వాలి. బియ్యంపిండి ఉడకుతూ చిక్కబడే సమయంలో మామిడి పండు గుజ్జును, మరిగించిన పాలను అందులో వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమం ఇంకాస్త చిక్కబడ్డాక అందులో యాలకల పొడి వేయాలి. చల్లారక ఈ మిశ్రమాన్ని మరో పాత్రలోకి తీసుకుని బాదం పప్పు, పిస్తా పప్పుతో అలంకరించి సర్వ్ చేయాలి. అంతే సమ్మర్ స్పెషల్ మ్యాంగో ఫిర్నీ రెడీ.

ప్రసవానంతరం...

ఎండల తీవ్రత బాగా పెరిగింది. ఇంట్లో ఉండే వారు సైతం వేడి తీవ్రతను భరించలేకపోతున్నారు. ఈ తీవ్రత కొత్తగా ప్రసవం అయిన వారి మీద ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో వారు ఎక్కువగా అలిసిపోతారు. కాస్త అసౌకర్యంగానూ ఉంటారు. అందువల్ల ఎక్కువ జాగ్రత్తలు పాటించాలి. లేకుంటే వారితో పాటు పుట్టిన బిడ్డలు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఆరోగ్యంగా, ఎనర్జిటిక్‌గా ఉండొచ్చు. ఆ చిట్కాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



- బాలింతలు ఎల్లప్పుడూ శిశువు కోసమే కాకుండా తమ కోసం కూడా కొంత సమయాన్ని వెచ్చించాలి. తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. వాకింగ్ చేయడం, తేలికపాటి వార్మప్స్ వల్ల శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు.
- మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉండటానికి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలి. ఎప్పుడూ ఇంటిపట్టునే ఉండకుండా సమయం దొరికనప్పుడు బయటకు వెళ్లి ప్రకృతిలో కాసేపు గడపడానికి ప్రయత్నించాలి. బాల్కనీలో, పెరట్లో, దగ్గరే ఉన్న గార్డెన్‌లో నడవాలి. తెల్లవారుజామున లేదంటే సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత బయటకు వెళ్లాలి.
- వేసవికాలంలో పుష్కలంగా నీరు తాగాలి. కాలంతో సంబంధం లేకుండా హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం. దాహం వేయకపోయినా కొద్ది కొద్దిగా నీరు తాగుతుండాలి. కెఫిన్, కూల్స్ డ్రింక్స్ అస్సలే తాగొద్దు. వీటి వల్ల మరింత వేగంగా డీహైడ్రేషన్‌కు గురవుతారు. అలాగే ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తినడం మానేయాలి.
- ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం చాలా కీలకం. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. తాజా పండ్లు, కూరగాయలు పుష్కలంగా ఉండేలా డైట్ ప్రిపేర్ చేసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్, షుగర్ ఫుడ్స్, కార్బొనేటెడ్ వాటర్ లాంటివి తీసుకోవద్దు.
- ఇతర తల్లులతో మాట్లాడటం వల్ల వారి నుంచి చాలా టిప్స్ తెలుసుకోవచ్చు. ఒకరి అనుభవాలను ఒకరితో పంచుకోవచ్చు. శిశువు ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యంపై ఉండే అనుమానాలు చాలా వరకు నివృత్తి అవుతాయి. దాని వల్ల లేనిపోని విషయాలపై ఆందోళన పడాల్సిన అవసరం ఉండదు.

మీకు అండగా ఉంటాం..

పార్లమెంట్ ముట్టడికి సంఘీభావం

- మల్లయోధులకు మహిళా మహాపంచాయతీ మద్దతు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవం రోజున (ఈనెల 28న) రెజ్లర్లు తలపెట్టిన మహిళ మహా పంచాయతీకి మద్దతు కూడగడుతున్నారు. అందుకు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడి తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. ఈ ఆందోళన 31 రోజులు పూర్తి చేసుకుంది. మరోవైపు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, ప్రపంచంలో వివిధ దేశాల్లో రెజ్లర్లకు మద్దతు ఆందోళనలు జరుగుతున్నాయి. మే 28న ఉదయం 11 గంటల నుంచి కొత్త పార్లమెంట్ వద్ద కిసాన్ మహాపంచాయత్ నిర్వహించనున్నామని రెజ్లర్లు తెలిపారు.

మహాపంచాయత్ కోసం, ప్రజల మద్దతును క్రీడాకారులు సమీకరిస్తున్నారు. ఈ మహాపంచా యత్‌లో దేశప్రజలు, ముఖ్యంగా మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని న్యాయం చేయాలని క్రీడాకారులు పిలుపునిచ్చారు. ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ బుధవారం హిసార్, ఫతేహాబాద్ చేరుకున్నారు. మే 28న కొత్త పార్లమెంటు ముందు జరగనున్న మహిళా మహాపంచాయత్ నిర్వహణకు సాక్షి మాలిక్ మద్దతు కూడగడుతున్నారు. గురువారం ఖత్కర్ టోల్ జింద్‌లో జరిగిన మహాపంచాయత్‌లో రెజ్లర్ వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాలు పాల్గొనున్నారు.

నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదు : సాక్షి మాలిక్

సాక్షి మాలిక్ మాట్లాడుతూ.. ఇప్పటికే 40 సీరియస్ కేసులు నమోదై, హత్య చేసినట్టు బహిరంగంగా ఒప్పుకున్న నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగి స్తోందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం చట్టాన్ని తుంగలో తొక్కుతోందని విమర్శించారు. బ్రిజ్ భూషణ్ సింగ్ సాధారణ వ్యక్తి అయితే, ఆయన ఈపాటికి కటకటాల వెనక్కి వెళ్లేవాడని అన్నారు. కానీ అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడం వల్లే ఆయనకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నారని విమర్శించారు. నిందితుడు బహిరంగంగా మీడియాలో ఇంటర్వ్యూలు ఇస్తూ దేశ పుత్రికల పరువు తీస్తున్నాడని, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేయడం లేదని, అరెస్టు చేయడం లేదని విమర్శించారు. ఈ పోరాటం ఏ ఒక్క కూతురిది కాదని, దేశంలోని ప్రతి కూతురి పోరాటంగా మారిందని అన్నారు. గురువారం రెజ్లర్ల ఆందోళనకు జాట్ మహాసభ రాజస్థాన్, సర్వ కర్మచారి సంఘ్ ఆల్ ఇండియా ఫెడరేషన్, నగర్ పాలికా సంఘ్ హర్యానా, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (సీఐటీయూ), రాష్ట్రీయ లోక్ దల్ చురు రాజస్థాన్, పీఎస్ఎస్‌ఈ సైంటిఫిక్ ప్రెసిడెంట్ పంజాబ్, పలు సంఘాలు, పార్టీలు మద్దతు తెలిపారు.

వైసీపీ, టీడీపీ హాజరు... నేడు తేల్చనున్న బీఆర్ఎస్

(మొదటిపేజీ తరువాయి)

టీఆర్ఎస్ మాత్రం ఇప్పటి వరకూ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో పాల్గొనాలా..? లేక ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాలా..? అనే దానిపై తాము గురువారం నిర్ణయించుకుంటామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావు తెలిపారు.

గుడిసెల కూల్చివేత.. ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

మూడు నెలల కిందట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారు. అప్పటి నుంచి అధికార యంత్రాంగం ఐదుసార్లు వాటిని తొలగించినప్పటికీ మళ్లీ పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామునే ఆర్డీఓ కొమురయ్య, డీఎస్పీ రమణబాబు, సీఐ రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాన్ని తీసుకొని గుడిసెల ప్రాంతానికి వచ్చారు. విషయం తెలుసుకున్న పేదలు కూడా పెద్దఎత్తున తరలివచ్చి అధికారులను అడ్డుకున్నారు. ప్రొక్లైనర్‌ను, డోజర్ కదలకుండా మహిళలు అడ్డంగా కూర్చు న్నారు. అయినా పోలీసుల సహకారంతో అధికారులు గుడిసెలను కూల్చివేస్తుండగా అడ్డుపోయిన అయ్యగారిపెల్లి గ్రామానికి చెందిన జున్ను నరసమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. కంచర్లగూడెం శ్రీను సొమ్మసిల్లి పడిపోయాడు.

సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్దపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, ఎమగాని వెంకన్న, తోట శ్రీను, బూరుగుల లక్ష్మణ్, బానోతు శ్రీరామ్, గుడిసె వాసులు అధికార యంత్రాంగంతో వాగ్వాదానికి దిగారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వందలాదిగా వచ్చిన పోలీసులు గుడిసెవాసులను లాక్కెళ్లి డీసీఎంలో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు ఆకుల రాజు, అలువాల వీరయ్య, సమ్మెట రాజమౌళి, దెడ్డెల రాంమూర్తితో పాటు పేదలను అరెస్టు చేశారు. అనంతరం నాయకులు సోమయ్య ఆధ్వర్యంలో డీఎస్పీ,



ఆర్డీవోలతో చర్చలు నిర్వహించారు. గుడిసెలను తొలగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆర్డీవో కొమురయ్య మాట్లాడుతూ.. పూర్తి ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే.. ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. కానీ, ప్రభుత్వ భూములను ఆక్రమించడం సరికాదన్నారు. మూడు నెలలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నామని, ఎమ్మార్వో కార్యాలయంలో ఎన్నోసార్లు దరఖాస్తు ఇచ్చినా కనీసం పరిశీలించ లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పోలీసు, అధికార యంత్రాంగం వెనుదిరిగారు.

రాష్ట్రపతే ఎందుకు ప్రారంభించాలి?

(మొదటిపేజీ తరువాయి)

సహాయకారిగా ఉంటూ సలహాలు ఇవ్వాలి. ఆ సలహాల మేరకు రాష్ట్రపతి నడుచుకోవాలి. అయితే ఆ సలహాలను మరోసారి పరిశీలించాలని మంత్రి మండలిని రాష్ట్రపతి కోరవచ్చు. మంత్రిమండలి దానిని పాటించవచ్చు. పాటించకపోవచ్చు. పున:పరిశీలన తర్వాత మంత్రిమండలి ఇచ్చే సలహా ప్రకారం రాష్ట్రపతి నడుచుకోవాల్సి ఉంటుంది'. ఇక 87వ అధికరణ ప్రకారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ప్రతిసారీ రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఆమోదం పొందిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకపోతే అవి చట్టరూపం దాల్చవు. ఈ విధంగా భారత రాజ్యాంగం పార్లమెంట్ పనితీరులో రాష్ట్రపతికి ప్రముఖ పాత్ర ఇచ్చింది.

జార్ఖండ్‌లో రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా సదస్సులో పాల్గొంటారు. నుమ్‌కుమ్‌లో జరిగే రాంచీ ఐఐఐటీ రెండవ స్నాతకోత్సవ కార్యక్రమానికి కూడా హాజరవుతారు. ముర్ము గౌరవార్థం రాజ్‌భవన్‌లో జార్ఖండ్ ప్రభుత్వం ఏర్పాటు చేసే పౌర సన్మాన కార్యక్రమంలోనూ పాల్గొంటారు.

డీయూ ప్రతిపాదన వివాదాస్పదం

(మొదటిపేజీ తరువాయి)

తత్వశాస్త్రంపై యూజీ కోర్సును తొలగించకూడదనీ, దానిని భావి తరాలకు అందేలా చూడాల్సిన బాధ్యత విద్యా సంస్థలపై ఉన్నదని తెలిపారు. అయితే, ఈ విషయంలో తుది నిర్ణయాన్ని మాత్రం ఇంకా తీసుకోలేదని స్టాండింగ్ కమిటీ సభ్యుడొకరు వెల్లడించారు. అకడమిక్ కౌన్సిల్‌కే ఆ నిర్ణయాన్ని తీసుకునే అధికారం ఉంటుందని చెప్పారు.



నియంతృత్వ ఆర్డినెన్స్‌ని వెనక్కి తీసుకోవాలి

- మోడీ నిరంకుశ పాలనను అంతం చేయాలి
- ఢిల్లీలో వామపక్షాల ఆందోళన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజలు చేత ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నియంతృత్వ ఆర్డినెన్స్‌ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (ఎన్సీటీ) ప్రభుత్వం దేశ రాజధానిలో పరిపాలనా సేవలు, శాసన, కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్, సీజీపీఐ ఢిల్లీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. మహిళలు సహా వందలాది మంది ప్రజలు ఆందోళనలో పాల్గొన్నారు. హెూం మంత్రిత్వ శాఖ వైపు కవాతు చేయకుండా నిరోధించడానికి ఢిల్లీ పోలీసులు అన్ని వైపుల నుంచి బారికేడ్లు వేశారు. నిరసనకారులను ఉద్దేశించి కెఎం తివారీ మాట్లాడుతూ పదే పదే ఎన్నికల పరాజయాలు ఎదురైనప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్ తో ఢిల్లీని పాలించే మోడీ ప్రభుత్వం తాజా చర్యను ఖండించారు. ఈ నిరంకుశ, నియంతృత్వ పాలనను అంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ 'సహకార సమాఖ్య నిర్మాణం'పై ఆర్ఎస్ఎస్, బీజేపీ చర్యలు, విరుద్ధమైన ప్రవర్తనను కూడా బహిర్గతం చేశారు. వామపక్షాలన్నీ ఈ ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఈ ఆర్డినెన్స్ ఢిల్లీ ప్రజల హక్కులపై దాడి చేయడమేనని సీపీఐ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ దినేష్ వర్షణ్యే అన్నారు. ఢిల్లీలో పరోక్ష పూర్తి పాలనను లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతించమని, ఢిల్లీలో ఎన్నికైన ముఖ్యమంత్రిని చీఫ్ సెక్రెటరీ, బ్యూరోక్రాట్ ఎలా అధిగమిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ సమాఖ్య లక్షణానికి విరుద్ధమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శులు రవి రాయ్ (సీపీఐ ఎంఎల్), ఆర్ఎస్ దాగర్ (ఆర్ఎస్‌పీ), ధర్మేంద్ర కుమార్ వర్మ (ఏఐఎఫ్‌బీ), బిర్జు నాయక్ (సీజీపీఐ), సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఆశాశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్బీ సంస్థకు టెండర్ ఎలా ఇస్తారు..?

(మొదటిపేజీ తరువాయి)

30 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే చెల్లించాల్సిన 10 శాతం చెల్లించకుండా ఇంకా సమయం కోరుతున్నది.. ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంస్థపై చర్యలు తీసుకోకుండా దానికి అనుకూలంగా ఉండేలా అధికారులపై కేటీఆర్ ఒత్తిడి తీసుకువస్తున్నారు " అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నిబంధనల మేరకు 10 శాతం నిధులు కూడా చెల్లించలేని ఐఆర్బీ సంస్థకు టెండర్ ఎలా ఇస్తారు..? అని ప్రశ్నించారు. తక్షణమే ఈ టెండర్లను రద్దు చేయాలి అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రేవంత్ రెడ్డి సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల సంపద అయిన ఓఆర్ఆర్‌ను ముంబయికి చెందిన ఐఆర్బీ డెవలప్‌మెంట్ సంస్థకు కేసీఆర్, పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్, మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, అప్పటి సీఎస్ సోమేశ్ కుమార్ పర్యవేక్షణలో తెగనమ్మారని ఆరోపించారు. టెండర్ ప్రక్రియ మొదలు పెట్టినప్పటి నుంచి టెండర్‌కు సంబంధించిన లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేంత వరకు జరిగిన దోపిడీని, దీని వెనుకాల ఉన్న పెద్దల ఆలోచనను పదే పదే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరిస్తూ వచ్చిందని గుర్తుచేశారు.

"ఏప్రిల్ 27న హెచ్ఎండీఏ ఐఆర్బీ సంస్థకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. దీని ప్రకారం మే 26లోపు ఐఆర్బీ సంస్థ 738 కోట్లను చెల్లించాలి. లక్ష కోట్ల రూపాయల విలువైన ఓఆర్ఆర్ ప్రాజెక్టును రూ.7 వేల కోట్లకే దక్కించుకున్నా. కేటీఆర్, ఐఆర్బీ, సోమేశ్ కుమార్, అర్వింద్ కుమార్ ధనదాహం తీరలేదు. ఒప్పందాన్ని ఉల్లంఘించి చెల్లించాల్సిన 10 శాతం చెల్లించకుండా ఇంకా సమయం కావాలని ఐఆర్బీ సంస్థ అడుగుతున్నది. మా దగ్గర నిధులు లేవు. ఇంకో 120 రోజుల సమయం కావాలని ఐఆర్బీ సంస్థ హెచ్ఎండీఏకు ఉత్తరం రాసింది. అయినా ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంస్థకు అనుకూలంగా ఉండేలా అధికారులపై కేటీఆర్ ఒత్తిడి తెస్తున్నారు.... " అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

"సంస్థ ఫైనాన్షియల్ స్టేటస్, ఆస్తుల విలువను చూసిన తర్వాతే ఐఆర్బీ సంస్థకు టెండర్ కట్టబెట్టామని కేటీఆర్, కేసీఆర్ గొప్పగా చెప్పుకున్నారు. ఇప్పుడు హడావుడిగా వాయిదాల పద్ధతిలో చెల్లించేలా ఐఆర్బీ సంస్థకు వెసులుబాటు ఇచ్చేలా అధికారులపై కేటీఆర్ ఒత్తిడి తెస్తున్నారు అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇటీవలి కాలంలో వివిధ నిర్ణయాలు విమర్శలపాలు కావటంతో అర్వింద్ కుమార్ సంతకాలు పెట్టడానికి సంశయిస్తుంటే..ఐఏఎస్ అధికారి సంతోష్ స్థానంలో హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్‌గా పని చేసి రిటైర్ అయిన బీఎల్ఎన్ రెడ్డిని హెచ్‌జీసీఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్) ఎండీగా హడావుడిగా తీసుకొచ్చి అవసరమైన సంతకాలు చేయించారు. గతంలో ఇదే అధికారి తెల్లాపూర్లో రూ.10 వేల కోట్ల విలువ చేసే 400 ఎకరాల భూమిని ఒక ప్రయివేటు సంస్థకు నింబంధనలకు విరుద్ధంగా కేటాయింటారు. అప్పటి నుంచి కేటీఆర్, బీఎల్ఎన్ రెడ్డి మధ్య బంధం బలపడింది. ఐఏఎస్ అధికారి సంతోష్‌ను బదిలీ చేసినప్పుడు..టీఎస్పీఎస్సీలో పరీక్షల నిర్వహణకు మంచి అధికారి ఉండాలి...అని బదిలీ చేశామని చెప్పారు. మరీ మంచి అధికారి హెజీసీఎల్‌కు అవసరం లేదా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఐఏఎస్ అధికారి నిర్వహించాల్సిన బాధ్యతలను ఎప్పుడో పదేండ్ల క్రితం పదవీ విరమణ తీసుకున్న బీఎల్ఎన్ రెడ్డికి ఎందుకు అప్పజెప్పారు.... " అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బండి సంజయ్ మౌనమెందుకు?...

భారీ స్థాయిలో దారిదోపిడీ జరుగుతున్నా బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎందుకు ఫిర్యాదు చేయరు? బండి సంజయ్ ఓఆర్ఆర్ అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదు? బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న అవగాహన ఏమిటి? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఓఆర్ఆర్ టెండర్ ముసుగులో జరుగుతున్న దోపిడీని ప్రజాక్షేత్రంలో, చట్టపరమైన చర్యల ద్వారా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని రేవంత్ రెడ్డి తెలిపారు.

గూడెం మున్సిపాలిటీలో అనిమల్ బర్త్ కంట్రోల్

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం మున్సిపాలిటిలో ప్రత్యేక శానిటేషన్‌లో భాగంగా పలు వార్డులో ఉన్న కుక్కలను పట్టుకుని అనిమల్ బర్త్ కంట్రోల్, వాక్సిన్ చేయించారు. బుధవారం మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి వార్డుల వారీగా వీధి కుక్కలని పట్టించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ సీతాలక్ష్మి మాట్లాడుతూ వార్డుల వారీగా పట్టిన కుక్కలకు అనిమల్ బర్త్ కంట్రోల్, వాక్సిన్ చేయించి విడిచి పెట్టాలని ఆదేశించారు. పెంపుడు కుక్కలను ఇంట్లో నుంచి బయటకి రాకుండా ఇంటి యజమానులు చూసుకోవాలని, యాజమానుల పరివెక్షణలో మాత్రమే పెంపుడు కుక్కలను బయటకి విడిచి పెట్టాలని, ప్రజలకి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు వీరభద్ర చారి, అశోక్, జవాను రామారావు, డాగ్ క్యాచర్స్ పాల్గొన్నారు.



BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 264 OF 2017

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 8-2-216, Kothagudem Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Banoth Thrimurthulu, & 4 others
To
Opponent No.1. Banoth Thrimurthulu, S/o. Sivaiah, Age: 41 years, Occ: Car Owner & Driver, R/o. H.No. 9-2-57/1, Madhura Basthi, Kothagudem Mandal, Bhadradri Kothagudem District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,56,478=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 270 OF 2017

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 8-2-216, Kothagudem Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Shiva Kumar, & 3 others
To
Opponent No.3. Bollampalli Vijay Kumar, S/o. Emanuel, Age: 36 years, Occ: Mechanic, T.S.R.T.C., Kothagudem Depo, R/o. H.No. 9-7-23, Sanyasi Basthi, Kothagudem Mandal, Bhadradri Kothagudem District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 72,795=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 350 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Kota Hanumanthu, & 3 Others
To
Opponent No.2. Thadikamalla Venkateswara Rao, S/o. Chinna Ramulu, Occ:Grade II-Driver, TSRTC Bhadrachalam Depot, Staff No:E 827113. R/o. H.No:6-94, Gollagudem, Mandalapadu,Penubally Mandal, Khammam District.
Opponent No.4. Narumalla Pulla Rao, S/o. Narayana, Occ: Grade II-Driver, TSRTC Sathupally Depot, Staff No:826251 R/o. H.No:4-55/1, Kistaram (post), Sathupally Mandal, Khammam District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 73,546=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 296 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ramnagar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Mohammad Khaja Moinuddin, & 3 Others
To
Opponent No.1. Mohammed Khaja Moinuddin. S/o. Mastan. R/o. H.No. 4-1-83, RamNagar, Chunchupally, Kothagudem, Bhadradri Kothagudem District.
Opponent No.4. Mallela Hanumantha Rao S/o. Komaraiah. Occ :B.R. Manger In Kapil Kosta Pvt LTD Singareni Branch. R/o. H. No.9-8-199,200 Birlipit, Kothagudem, Bhadradri Kothagudem District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,08,348=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 138 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Vudugu Baskar Rao, & 2 Others
To
Opponent No.1. Vudugu Bhaskar Rao, S/o. Veeraiah, Age: 51 years, Occ: TSRTC, Driver, Manuguru, Staff No. 326717, R/o. H.No. 6-154/1, Tekulaboru Village, Kunavaram Mandal, East Godavari District.
Opponent No.2. Purushotham Madhu, S/o. Venkateswarlu, Age: 52 years, Occ: TSRTC Driver, Manuguru, Staff No. 827176, R/o. Muthyalamma Nagar, Samitha Singaram, Manuguru(M), Bhadradri Kothagudem District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 58,014=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHITARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 239 OF 2021.

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age: 38 Years, Occ: Foreman Of above, ...DISPUTANT

VERSUS

Mr.Maragani Balakrishna, & 6 Others
To
Opponent No.2. Bathula Srinivasa Rao, S/O. Narasimha Rao, Age:35 years, OCC: Police Constable at Khammam, R/O. H.No.15-8-341/A, Road No.3, Srinagar Colony, Khammam Town & District.
Opponent No.3. Cherukupalli Nagender Babu, S/O. Veeraiah, Age: 42 years, OCC: Police Constable-I Town at Khammam, R/O. H.No.4-1-316, Rotary Nagar, Khammam Town & Dist.
Opponent No.4. Bala Bathula Venu Gopal, S/O. Bhaskar Rao, Age: 37 years, OCC: Police Constable-I Town at Khammam, R/O. H.No.3-87/A, 10th Street, Jaya Nagar Colony, Ballepalli, Khammam Town & District.
Opponent No.7. Kunduri Venkat Reddy, S/O. Narsi Reddy, Age: 38 years, OCC: Police Constable-I Town at Khammam, R/O. Q.No.DA-1076, Nagaiah Gadda, Ramavaram, Gareebpeta(Rural), Bhadradri Kothagudem District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.2,03,178=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 13-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 263 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Poleboina Laxmi Narayana, & 6 Others
To
Opponent No.1. Poleboina Laxmi Narayana, S/o. Nageswar rao, Age: 31 years, Occ: Police Constable, PC. No. 1336, R/o. H.No. 9-846, Thatigudem Village, Pinapaka Mandal, Bhadradri Kothagudem Dist.
Opponent No.2. Komaram Ram Babu, S/o. Muthaiah, Age: 32 years, Occ: Police Constable,PC.No.1181, R/o. H.No. 1-105, Kotthuru Village, Anantharam Post, Pinapaka Mandal,Bhadrari Kothagudem District. 507117
Opponent No.4. Kanithi Rajesh, S/o. Venkat Raju, Age: 35 years, Occ: Head Constable-445, R/o. H.No. 1-44, Peddanallaballi, Dummu gudem Mandal, Bhadradri Kothagudem District. 50
Opponent No.7. Ade Upender, S/o. Sakaram, Age: 30 years, Occ: Police Constable, R/o.H.No.1-111, Ganpur Village,Both Mandal, Adilabad District.504304 ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,68,715=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 355 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Yaganti Ganesh, & 2 Others
To
Opponent No.1. Pitta Kanta Rao, S/o. Yacob, Age: 49 years, Occ: Self Employee, Auto Driver(Own Auto But RC not in his Name), R/o. H.No. 2-79, Chityala, Sriniketan, Krishna District.
Opponent No.2. Shaik Hussain, S/o. Pentu Saheb, Age: 45 years, Occ: M.P.P. Penuballi Office Sub Ordinate, R/o. H.No. 4-155, Kalluru Mandal, Khammam District.
Opponent No.3. Sarikonda Kanusanyal, S/o. Srinivasa Raju, Age: 43 years, Occ: M.P.P. Office Sub Ordinate, Penubally, R/o. H.No. 1-165/1, Main Road, Kalluru Mandal, Khammam District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 45,033=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 373 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Mulakala Komaraiah, & 4 Others
To
Opponent No.1. Mulakala Komaraiah, S/o. Rajam, Age: 44 years, Occ: General Mazdoor, SCCL, Manuguru, R/o. H.No. RajeevGandhi Nagar, Manuguru Mandal, Khammam District.
Opponent No.3. Muthyala Jampaiah, S/o. Durgaiah, Age: 55 years, Occ: General Mazdoor,SCCL, Munuguru, R/o. Q.No. T2-319, Bombay Colony, Munuguru Mandal, Khammam District.
Opponent No.5. Chava Koteswara Rao, S/o. Sangaiah, Age: 51 years, Occ: EP Operator, SCCL, Manuguru, R/o. Q.No. SPL-D-243, Gandhi Nagar, Manuguru Mandal, Khammam District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 2,60,377=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 374 OF 2015

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ramnagar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mrs. Pakanati Manasa, & 4 Others
To
Opponent No.1. Pakanati Manasa, W/o.Sheik Rafi, Age: 25 Years, Occ: P.S Depend on S1. R/o.NearJamal Cloth Stores, Palvanch Post and Mandal, khammam District.
Opponent No.2. Shaik Rafi, S/o.Sk. Muslim, Age: 32 Yrs., Occ: Vidio Grapher (worker), R/o.H.No.21-1-75, New palvanch, Palvancha Mandal, Khammam District.
Opponent No.5. Mohammad Dilawar Hussain, S/o.Kharim, Age:43 Yrs., Occ:Record Asst Govt Degree & P.G College R/o.H.No:14-2-75, Venkateswar Colony, Bhadrachalam Post and Mamdal,Khammam District ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,36,617=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 396 OF 2016.

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age: 38 Years, Occ: Foreman Of above, ...DISPUTANT

VERSUS

Mr.Dumpala Lakshmi Narayana, & 4 Others
To
Opponent No.3. Basapongu Kiran Kumar, S/o. Osha Rao, Age 34 years, Occ: Lab Asst, ZPSS, V.V.Palem R/o.H.No. 6-3-115, Pakabanda Bazar, Khammam Town & District.
Opponent No.5. Inampudi Jaipaul, S/o.Subba Rao, Age 35 years, Occ: Railway Constable, Bhadrachalam, R/o.H.No. 8-3-24, UPH Colony, Khanapuram Haveli,Khammam Town & District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.16,399=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 13-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 389 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Kota Hanumanthu, & 3 Others
To
Opponent No.3. Edupulapati Jaipal, S/o. Vijaya Rao, Age: 41 Years Occ: RTC Driver,Sathupally Depto, R/o. H.No.1-28, Bethupally(V), Gangaram(p), Sathupally Mandal, Khammam District 507303. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 72,796=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 141 OF 2019

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ramnagar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Jangam Rambayamma, & 2 Others
To
Opponent No.1. Jangam Rambayamma, W/o. Basavaiah, Age: 60 years, Occ: Chicken Shop in Enkoor, R/o. H.No. 3-112, Indira Nagar Coloy, Thuthakka Lingampeta, Enkoor Mandal, Khammam District. 507168. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 79,995=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 83 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mrs. Tejavath Krishna Kumari, & 3 Others
To
Opponent No.1. Chintakayala Dhana Laxmi, W/o. Ch. Nehemya, D/o. Chalapathi Appalaiah,Age: 31 years, Occ: House Wife, Depend on Nehemya , R/o. Q.No. 4, Police Quarters,Dammapeta Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.2. Chintakayala Nehemya, S/o. Ijrayal, Age: 50 years, Occ: Police Constable-454, Dammapeta PS, R/o. Q.No. 4, Police Quarters, Dammapeta Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.4. Shiak Hyder, S/o. Abdul Jaleel, Age: 57 years, Occ: Chain lan, O/o. Dy. Tahsildar, Dammapeta, R/o. H.No. 1-2, Mandalapally Village, Dammepeta Mandal, Bhadradri Kothagudem District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 43,230=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 6-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 07 OF 2020.

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age: 38 Years, Occ: Foreman Of above, ...DISPUTANT

VERSUS

Mr.Banoth Narasimha Rao, & 3 Others
To
Opponent No.2. Bunga Rama Krishna, S/O, Hanumantha Rao, Age: 29 years, OCC: Track MNTR-III, SC Railway, Jagayyapet, R/O H.No.4-81/A, Pallipadu Village, Konijerla Mandal, Khammam District.
Opponent No.3. Yanamala Rama Krishna, S/O, Pullaiah, Age: 31 Years, OCC:Office Assistant At Telangana Grameena Bank, Sirisilla , R/O H.No.3-304, UPS Road, Kalluru, Khammam District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.76,831=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 13-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 80 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Karaka Abbulu, & 2 Others
To
Opponent No.1. Karaka Abbulu, S/o. Somaraju, Age: 32 years, Occ: Head Constable-594, Govt. of Telangana, Police Department, T.S.S.P. 15th Battalion HC-594, R/o. 15th Battalion, TSSP, Bethupally, Gangaram, Sathupally Mandal, Khammam District.
Opponent No.2. Haribariki Laxmana Rao, S/o. Balanna, Age: 33 years, Occ: Head Constable-677, Govt. of Telangana, Police Department, T.S.S.P., 15th Battalion, HC-677, R/o.15th Battalion, TSSP, Bethupally, Gangaram, Sathupally Mandal, Khammam District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 31,635=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 403 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex,Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Jonnalagadda Shantha Kumar, & 2 Others
To
Opponent No.2. Karri Srinivasa Rao, S/o.Satyam, Age:50, Occ: Junior Assistant,SRLIP Division, Sathupally, R/o. H.No.40-26, Kalingulabazar, Aswaraopeta Mandal, Bhadradri Kothagudem District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,33,231=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 82 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Bhukya Kishan, & 2 Others
To
Opponent No.3. Amgoth Ramesh, S/o.Sevya, Age: 47 years, Occ:Pollice Constable-882,T.S.S.P. 15th Battalion, B.Gangaram, Sathupalli, R/o. Munya Thanda, Enkoor Mandal, Khammam District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 16,099=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 138 OF 2019

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ramnagar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Lingala Vijay Kumar, & 4 Others
To
Opponent No.1. JLingala Vijay Kumar, S/o.Danaiah, Age:31 years, Occ:Team Leader, Srivishnu Associates, Kothagudem, R/o. H.No.7-9-123,New Gollagudem Kothagudem Mandal, Bhadradri Kothagudem District. 507101
Opponent No.2. Nunshavath Veeranna, S/o.Shanker, Age:33 years , Occ: Plant Attendant,CHP-1, KTPS Palvancha. R/o.Q.No.G-173, A-Colony, KTPS, Palvancha Mandal,Bhadradri Kothagudem District. 507115
Opponent No.3. Naishadham Anjaneya Sastri, S/o. Krishna Murty, Age: 54years, Occ: Value Operator,Civil Eng Dept, SCCL., Kothagudem, R/o.H.No.DA-352, Babu Kamp, Chuchupally Mandal, Bhadradri Kothagudem District.507101
Opponent No.5. Namiraddy. Narasimha Reddy, S/o.Venkat Reddy, Age:42 years, Occ: JPA, TSGENCO, Civil-2, KTPS, R/o. Q.No.H-39,4-147 KTPS A-Colony, Palvancha Mandal, Bhadradri Kothagudem District. 507115 ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,00,394=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 347 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex,Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Budigelli Anil Kumar,& 2 Others
To
Opponent No.2. Karri Srinivasa Rao, S/o: Satyam, Age:50 Years, Occ:Junior Assistant, SRLIP 04, Sathupally, R/o. H.No.40-26, Kalingula Bazar, Aswaraopet Post & Mandal, Bhadradri Kothagudem District.507301. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 89,842=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT : KHAMMAM
DISPUTE NO. 129 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Sayed Nagoor, & 2 Others
To
Opponent No.1. Sayed Nagoor, S/o. Mastan, Age: 25 years, Occ: Car Driver, R/o. H.No. 4-11, Lalitha Kumari Hospital Road, Sathupally Mandal, Khammam District.Opponent No.2. Banavathu Mahesh Babu, S/o. Babu Rao, Age: 25 years, Occ: PoliceConstable-2005, T.Narsapuram Police Station, Chinthalapudi Mandal, R/o. H.No. 7-121, T.Narsapuram Police Station, Chinthalapudi Mandal, West Godavari District ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 47,801=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matterwill be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 332 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch ....Disputant
And
Harilal Bhukya & Others ...Opponents
TO,
1. Bhukya Harilal, S/o. Bhadya, Age: 40years, Occ : Business, R/o. H. No: 1-87/1, Vill :Bhagyanagar Thanda, Mdl: Singareni, Dist: Khammam-507123. Cell No: 9397823444.
4. Vankudoth Nageshwara Rao, S/o. Hari Sing, Age: 39years, Occ: Police Constable-2721, at Khammam P.S, R/o. H. No: 1-122, Vill: Bhagyanagar Thanda, Mdl: Singareni, Dist: Khammam-507123. Cell No: 7901145936 ....Opponent No.1 & 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount,the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 07-06-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 160 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Yaganti Ganesh, & 3 Others
To
Opponent No.2. Thati Prasad, S/o. Kotesh, Age: 30 years, Occ: Police Constable-404, 15th Battalion, HQ Company, R/o. Ralla Banjara Village, Ganesh Padu(P), Dhammapeta Mandal, Khammam District.
Opponent No.3. Yaganti Nageswara Rao, S/o. Sri Ramulu, Age: 52 years, Occ: Trades Man-E, ECIL, Hyderabad, R/o. B-3/5, Dae Colony, ECIL Post, Hyderabad, Hyderabad City.
Opponent No.4. Yaganti Santhosh Kumar, S/o. Nageswara Rao, Age: 30 years, Occ: Assistant Accountant, SARC Department, SBI, Nampally, Hyderabad, R/o. B-3/5, Dae Colony, ECIL Post, Hyderabad, Hyderabad City ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 11,773=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 153 OF 2020


M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 8-2-216, Kothagudem Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Sheelam. Madhusudhan, & 5 others
To Opponent No.1. Sheelam. Madhusudhan, S/o.Janakiram , Age: 25 years, Occ: Painter, R/o. H.No. 4-1-10/1, Sudimalla, Yellandu Mandal, Bhadradri Kothagudem District. 507123.
Opponent No.2. Islavath BalaRaju, S/o. Bhagvan, Age: 30 years, Occ: Police Constable SPL Party, R/o. H.No.4-77, Islavath Thanda, Mohammadpuram Mandal, Khammam District.
Opponent No.4. Daida Prasad, S/o. Subbaiah, Age: 52 years, Occ: Conveyor Operetor, SCCL,Bhupalpally, R/o.H.No.4-110/2, Sudimalla, Yellandu Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.5. Ballem Prabhakar, S/o. Joseph, Age: 45years, Occ: Survey Mazoor, S.C.CO.LTD.,Kothagudem, R/o.H.No.6-1-17, Writer Basthi, Kothagudem Town & Mandal, Bhadradri Kothagudem District 507101
Opponent No.6. Sheelam Kalavathi, W/o.Janakiram, Age:42 years, Occ: House Wife, R/o.H.No.4-1-10/1,Sudimalla, Yellandu Mandal, Bhadradri Kothagudem District. 507123. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 56,279=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 06-06-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.



www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

ఖమ్మం

గురువారం 25 మే 2023

11



సీతారామ' ముప్పు తప్పడంతో రైతుల సంబురం

- పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి సన్మానం
- జిల్లా నీటిపారుదల శాఖ అధికారులకు కూడా..
- హాజరైన ఆరు పంచాయతీల రైతాంగం
- సెప్టెంబరు 2024 నాటికి టన్నెల్ నిర్మాణం పూర్తి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీతారామ ప్రాజెక్టు 16వ ప్యాకేజీలో కాల్వకు బదులుగా టన్నెల్ ఏర్పాటుకు కృషి చేసిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి భూ సేకరణ ముప్పు తప్పిన రైతులు బుధవారం సన్మానం చేశారు. తాళ్ళచెరువు క్రాస్ రోడ్ సమీపంలోని ప్రాజెక్టు బాధ్యతలు నిర్వహించే కంపెనీ స్థలంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని బీరోలు, తాళ్లచెరువు, మేడిదపల్లి, ఏలువారిగూడెం, పాతర్లపాడు, కూసుమంచి మండలం పోచారం తదితర గ్రామాలకు చెందిన సుమారు 300 మందికి పైగా రైతులు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే తో పాటు ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన నీటి పారుదల శాఖ అధికారులు చీఫ్ ఇంజినీర్ శంకర్ నాయక్, ఎస్ ఈ నర్సింగరావు, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ బాణాల రమేష్ రెడ్డి, ఇతర ఇరిగేషన్ అధికారులను సైతం సన్మానించారు. సొరంగ మార్గంతో భూసేకరణ నుంచి విముక్తి పొందిన రైతులు ఏకమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంట వార్పుతో పండుగ వాతావరణం లో సన్మానోత్సవం నిర్వహించడం గమనార్హం. టన్నెల్ కు అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. రైతుల భూములు మిగలడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. సొరంగ మార్గం ఏర్పాటుకు నీటిపారుదల శాఖ అధికారులు చూపించిన అంకిత భావాన్ని అభినందించారు.

546 ఎకరాలు మిగులు.. రూ.370 కోట్లు ఆదా

16వ ప్యాకేజీలో కాల్వకు బదులుగా సొరంగ మార్గం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు 546 ఎకరాల భూములు మిగులుతున్నాయని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. అలాగే ప్రభుత్వానికి రూ. 370 కోట్లు ఆదా అవుతాయని తెలిపారు. 2024 సెప్టెంబర్ నాటికి ఈ టన్నెల్ పూర్తి చేయడానికి లక్ష్యంగా నిర్ధారించినట్లు చెప్పారు. భూసేకరణ తగ్గడం ద్వారా ప్రభుత్వానికి రూ 110 కోట్లు ఆదా అవుతాయని వెల్లడించారు. కాల్వ తీస్తే 14.2 కిలోమీటర్లు తీయాల్సి వచ్చేదని, టన్నెల్ 12.17 కిలోమీటర్లు తీస్తే సరిపోతుందని చెప్పారు. 38 యూటీల బదులు ఆరింటితో సరి పెట్టవచ్చు అన్నారు. ఇలా ఏరకంగా చూసినా అటు రైతులకు ఇటు ప్రభుత్వానికి ఈ సొరంగ మార్గం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, బీఆర్ఎస్ మండల, రూరల్ మండలం అధ్యక్షులు వీరన్న, బెల్లం వేణు, బీరోలు, కొక్కిరేణి ఎంపీటీసీలు మాలతి, అంబేద్కర్, ఏలువారిగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రైతు నాయకులు బాలకృష్ణారెడ్డి, చావా వేణు, రావుల వెంకటరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, అప్పయ్య, కమల్ హాసన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గర్జనకు తరలి రండి

సీపీఐ పట్టణ కార్యదర్శి సునీల్ కుమార్

నవతెలంగాణ భద్రాచలం రూరల్

జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ప్రజాగర్జనలో భద్రాద్రి ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ భద్రాద్రి ప్రజల గోడు ప్రజాగర్జనలో వినిపిద్దామని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ రోడ్లో జగదీష్ కాలనీ లంబాడి కాలనీ సుందరయ్య నగర్ ఆదర్శనగర్ రాజీవ్ నగర్ మెడికల్ కాలనీ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, కల్లూరి శ్రీరాములు, గుంజ ఏడుకొండలు, గోసుల శీను, గుంజ బాలరాజు, సోము సుశీల, వంకపాటి తిరుపతి, బద్ది బాబి, హరీష్, సాయి, పండు, జాను, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సున్నం

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని పోకల గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాట వేసిన ధాన్యాన్ని టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం తరపున ధాన్యాన్ని కాటా వేసి 12 రోజులు అవుతున్నా, రైతుల దగ్గర నుంచి ధాన్యం తీసుకెళ్లలేదని, వర్షానికి ధాన్యం తడిసిపోయే పరిస్థితి ఏర్పడిందని, పోకల గూడెం రైతులు సున్నం నాగమణి దృష్టికి తీసుకురావడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వరరావుకి చారవాణి ద్వారా దృష్టికి ఆమె తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించి రైతుల దగ్గర్నుంచి ధాన్యాన్ని రేపు తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందరెడ్డి, మాజీ ఎంపీపీ, గుగులోతు బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు రెడ్డి పోగుల సురేష్, రంగిశెట్టి రాము, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల తిరుగుబాటు మూలంగానే నిధుల ప్రకటన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల

నవతెలంగాణ-పినపాక

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ పనితీరు మేకపోతు గాంభీర్యానికి దగ్గరగా ఉందని, సంక్షేమ పథకాలు అమలు విషయంలో ఉద్యోగస్తుల జీతాల విషయంలో ఎదురవుతున్న నిధుల కొరతను చూస్తే రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేసే విధంగా ప్రభుత్వ పాలన ఉందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ప్రకటనలను చూస్తే ఎన్నికల భయం పట్టుకుందని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు కష్టమని పార్టీ పెద్దలకు, ప్రతినిధులకు అర్థమైందన్నారు. దీని మూలంగానే అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రభుత్వ ఉద్యోగులను ప్రసన్నం చేసుకునే విధంగా అనేక రకాల తాయిలాలను ప్రకటిస్తున్నారని దీనిలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో 2019 స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా గెలిచిన నాటినుండి గ్రామంలో గల ప్రజల సౌకర్యాల కొరకు అప్పులు తెచ్చి అభివృద్ధి చేసి లక్షలలో ఖర్చులు పెట్టి ఎప్పుడొస్తాయా అని ఎదురుచూపులు చూస్తున్న సర్పంచులు ఒక్కసారిగా గుర్తుకురావడం, నిధుల విడుదల ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్ని రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సమస్య కనిపించలేదా అని సూటిగా ప్రశ్నించారు. పల్లె ప్రగతి కోసం 1190 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా కానీ ఆ డబ్బులను సర్పంచులు తెచ్చిన అప్పులకు మిత్తికి కూడా సరిపోయే పరిస్థితి లేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకి ఇచ్చిన నిధులు విడుదల వాస్తవమా....? కాదా....ఆ నిధులు ఏమైనట్లు అని అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర సర్పంచుల సంఘం బెదిరింపు ప్రకటనలతో బేజారైన ప్రభుత్వ పెద్దలు ఆర్థిక మంత్రి హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించిన నిధులు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులను నమ్మించే విధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

నిబంధనల ప్రకారమే డీలర్లు విక్రయాలు జరపాలి

- సత్తుపల్లి సీఐ కరుణాకర్, సత్తుపల్లి ఏడీఏ నరసింహారావు

నవతెలంగాణ-సత్తుపల్లి

ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్లు ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి విక్రయాలు జరపాలని సత్తుపల్లి సీఐ తాటిపాముల కరుణాకర్, సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యూ.నరసింహారావు డీలర్లను ఆదేశించారు. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని రైతువేదికలో పోలీసు,వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డీలర్లు, సరుకు రావాణా కార్యాలయాల యాజమాన్యాలకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్‌వాయిస్‌లు, బిల్లులు లేకుండా ఎవరూ విక్రయాలు జరపరాదన్నారు. డీలర్లు దుకాణంలో స్టాకు వివరాలు, ధరల పట్టికలను పొందుపరచాలన్నారు. క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో సంబంధిత అధికారులకు అందజేయాలని ఆదేశించారు. నిబంధనలు ఏమాత్రం ఉల్లఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వై.శ్రీనివాసరావు, టాస్కఫోర్స్ ఏఎస్ఐ జయబాబు, ఏఈవో, టి.నరేశ్ పాల్గొన్నారు.



కేంద్రంలో బీజేపీ పెట్టుబడిదారుల, కార్పొరేట్ల ప్రభుత్వం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ -బోనకల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల, కార్పొరేట్ల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వాన్ని అధికారానికి దూరంగా ఉంచకపోతే దేశ ప్రజలందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నారాయణపురం జోన్ సమావేశం బుధవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తుందని, ఈ ప్రభుత్వం మరికొంత కాలం పరిపాలనలో ఉంటే మతతత్వం ఆధారంగా దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా ఉండేందుకే లౌకిక పార్టీలతో కలిసి పని చేయాలని సిపిఎం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రధానంగా వామపక్షాలు ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కలిసి వచ్చే లౌకిక పార్టీల అందరితో కలిసి పనిచేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా చేయటమే వాము పక్షాల ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఒకవైపు తాము రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటూనే రైతులకు వ్యతిరేకమైన చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి వస్తే మతతత్వం ఆధారంగా ఈ దేశాన్ని ముక్కలు ముక్కలుగా చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తో కలిసి పోటీ చేసినా ఆ ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట తప్పదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు వెంటనే ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఎలా పోరాటం చేస్తుందో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కూడా సిపిఎం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమస్య ఎక్కడ ఉంటే సిపిఎం అక్కడ ఉంటుందని, ఆ సమస్య పరిష్కారం కోసం అవసరమైన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు సిపిఎం నాయకులు కూచిపూడి మురళీకృష్ణ, పెద్ద ప్రోలు కోటేశ్వరరావు, కుక్కల కోటేశ్వరరావు వివిధ గ్రామాల పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మంగాపురంతండలో 20 కుటుంబాలకు చెందిన

యువత సీపీఐ(ఎం)లో చేరిక

సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా తేజావత్ కిరణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నేలకొండపల్లి

మండలంలోని మంగాపురంతండా సీపీఐ(ఎం) గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా తేజావత్ కిరణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని 20 కుటుంబాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా సిపిఐ(ఎం) పట్ల ఆకర్షితులై బుధవారం పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలో యువత సిపిఎం పట్ల ఆకర్షితులు కావడం, పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. గ్రామంలో యువకులు, మహిళలు, రైతులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక పోరాటాలు, ఆందోళనల ఫలితంగా యువత స్వచ్ఛందంగా సీపీఐ(ఎం) విధానాల పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. గ్రామంలో పూర్వ వైభవం దిశగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య కృష్ణ, నూతన గ్రామ శాఖ సహాయ కార్యదర్శి భూక్య సంజీవ్ గాంధీ, సభ్యులు ఇస్లావత్ రామారావు, ధీరావత్ నాగేశ్వరరావు, గుగులోతు వెంకటేశ్వర్లు, డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





కల్లాల్లో కల్లోలం

- అకాల వర్షాలకు తడుస్తున్న ధాన్యం
- మిల్లర్ల తరుగు దోపిడీ
- కాంటా వేసినా దించుకోని మిల్లర్లు
- సివిల్ సప్లరు అధికారుల ఆదేశాలు బేఖాతర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం పండించిన రైతుల పరిస్థితి దీనంగా మారింది. యాసంగి సీజన్ పంటల సాగు ఆశాజనకంగా సాగినా అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఉన్న ధాన్యాన్ని అమ్ముకుందామంటే తేమ, తాలు పేర కొనుగోళ్ల ప్రక్రియ సవ్యంగా సాగట్లేదు. తరుగు పేర మిల్లర్లు దోపిడీకి పాల్పడుతుండటంతో అన్నదాత అరిగోశ పడుతున్నాడు. తరుగు తీస్తే తప్ప కాంటా వేసిన ధాన్యం బస్తాలను దించుకోబోమని మిల్లర్లు బెదిరిస్తున్నారు. దీంతో కల్లాల్లో ధాన్యం రాసులు కదలట్లేదు. దిక్కులేని పరిస్థితుల్లో రైతులు రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారు. ఈ సమస్యతో రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట ఆందోళనలు జరగని రోజంటూ లేదు. సివిల్ సప్లరు అధికారుల ఆదేశాలను మిల్లర్లు బేఖాతర్ చేస్తుండటం గమనార్హం.

ధాన్యం పండించడం కంటే అమ్ముకోవడమే కష్టంగా మారింది. వర్షాలకు తోడు మిల్లర్ల ఇష్టారాజ్యం.. అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వర్షాలకు ధాన్యం తడిసి రంగు మారడం, మొలకెత్తడాన్ని ఆసరా చేసుకుంటున్న మిల్లర్లు బహిరంగంగానే దోపిడీకి పాల్పడుతున్న ఉదంతాలున్నాయి. వారు చెప్పిందే వేదం అన్నట్టుగా సాగుతోంది. అధికారుల మొక్కుబడి పర్యటనలు తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మెదక్ జిల్లాలో 2.24 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. జిల్లా వ్యాప్తంగా 411 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 407 కేంద్రాల ద్వారా 25880 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. లక్షా 7300 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని మిల్లర్లకు అప్పజెప్పారు. ఇంకా 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు రావాల్సి ఉంది. సంగారెడ్డి జిల్లాలో 1.01 లక్ష ఎకరాల్లో వరి సాగైంది. 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు లక్ష మెట్రిక్ టన్నుల వరకే కాంటా వేశారు.

సవ్యంగా సాగని కొనుగోళ్లు

ప్రతి గింజ కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నా ఆచరణ ముందుకు సాగట్లేదు. ఏప్రిల్ నుంచే ధాన్యం మార్కెట్‌కు వచ్చినా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అకాల వర్షాలు పడటంతో తడిసిన ధాన్యం కాంటా వేయకూడదని కొనుగోళ్లల్లో జాప్యం జరిగింది. వర్షాలు తగ్గుముఖం పట్టాక మే మొదటి నుంచి వేగం పెంచారు. అప్పటికే ధాన్యం తడిసి పోయింది. రంగు మారడం, మొలకెత్తడం వల్ల కాంటా వేయలేదు. వాతావరణం అనుకూలించాక కాంటా వేయడంలో వేగం పెంచినా ఆ మేరకు ధాన్యం బస్తాలను వెనువెంటనే మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదు. దాంతో మళ్లీ కాంటాలు నెమ్మదించాయి. కల్లాల్లో ధాన్యం రాసులు కదలని పరిస్థితి ఏర్పడింది. మళ్లీ వర్షాలు పడుతుండటంతో కాంటా వేసిన బస్తాలు, రాసులు తడిసిపోతున్నాయి. తూప్రాన్, నర్సాపూర్, నంగునూరు, హత్నూర్, చిలిపిచేడు, మెదక్, సదాశివపేట, సంగారెడ్డి, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో రైతులు ఆందోళనలు చేయాల్సి వచ్చింది.

మిల్లర్ల తూకం దోపిడీ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసేటప్పుడే బస్తాకు కొంత తరుగు తీస్తున్నారు. 40 కిలోల తూకం వేస్తున్నారు. ఖాళీ బస్తా 650 గ్రాముల బరువుతోపాటు 5 నుంచి 8 కిలోల వరకు ధాన్యం అదనంగా జోకుతున్నారు. రైతుల ఆందోళనతో మిల్లర్లు కొంత పంథా ఎంచుకున్నారు. కాంటా వేసే సమయంలో కాకుండా లారీ లోడును మిల్లులో అన్‌లోడ్ చేసే సమయంలో లారీకి టోక్‌గా 18 క్వింటాళ్ల వరకు తరుగు తీసేందుకు అంగీకరిస్తేనే ధాన్యం దించుకుంటున్నారు. రైతులు అంగీకరించకపోతే లారీలను మిల్లు బయటే ఉంచుతున్నారు. దీంతో నర్సాపూర్, మెదక్, కౌడిపల్లి, తూప్రాన్, రామాయంపేట ఇతర మిల్లుల వద్ద 20 నుంచి 30 లారీల వరకు ధాన్యం లోడుతో ఉండిపోతున్నాయి. ఐదారు రోజుల వరకు దించుకోని పరిస్థితి ఉండటంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా వేసే పని ఆపేస్తున్నారు. దీంతో ఎక్కడి ధాన్యం రాసులు అక్కడే ఉంటున్నాయి.

ధాన్యం కొనుగోళ్లలో వేగం: వనజాత, డీఎస్‌ఓ, సంగారెడ్డి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. ధాన్యాన్ని కాంటా వేసిన వెంటనే ఎగుమతి చేసేందుకు అసరమైన లారీలను ఏర్పాటు చేస్తున్నాం. మిల్లర్లు ఎప్పటికప్పుడూ ధాన్యాన్ని దించుకునేలా చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం. తూకం పేర అదనంగా కాంటా వేయడం, మిల్లు పాయింట్ వద్ద తరుగు తీయడం జరగకుండా చూస్తున్నాం.

ధాన్యం కొనుగోళ్లల్లో సమస్యలు: జయరాజు, సీపీఐఎం జిల్లా కార్యదర్శి

తేమ పేరిట కాంటా వేయకపోవడంతో రైతులు వారాల తరబడి కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఆరబెట్టుకోవడానికి స్థలం లేదు. కొద్దిపాటి తేమ ఉన్నా కాంటా వేసేందుకు నిరాకరిస్తున్నారు. యుద్ధప్రాతిపాదికన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మళ్లీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలి. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు రోజువారీగా పర్యవేక్షించి రైతులు నష్టపోకుండా చూడాలి.

యాసంగి పంటలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

యాసంగి పంటల సాగును ముందుకు జరిపేందుకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగింది. దీనికి వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాకతో వ్యవసాయ రంగ స్వరూపం పూర్తిగా మారిపోయిందనీ, సాగు నీరు, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, పంటల కొనుగోళ్లతో రైతులో ఆత్మస్థైర్యం పెరిగిందని అభిప్రాయపడ్డారు. కానీ యాసంగి వరి పంట కోతల ఆలస్యం కారణంగా అకాల వర్షాలతో రైతులతో పాటు ప్రభుత్వానికీ నష్టం జరుగుతుందని చెప్పారు. దీని నివారణకు యాసంగి పంట కాలాన్ని ముందుకు జరిపేందుకు ఏ రకమైన విధానాలు అవలంబించాలో



సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారుల్ని కోరింది. యాసంగి సాగులో యాజమాన్య పద్ధతులు, తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఇచ్చే వరి రకాల సాగు తదితర అంశాలపై చర్చించారు. దీనిపై శాస్త్రవేత్తలు, నిపుణులు, అధికారుల అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించారు. మరోసారి సమావేశమై మరింత లోతైన అధ్యయనం చేసి, సీఎం కేసీఆర్‌కు నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు.

బీజేపీ ప్రభుత్వ తిరోగమన నిర్ణయాలను సమీక్షిస్తాం

- కర్నాటక మంత్రి ప్రియాంక ఖర్గే

బెంగళూరు : పాఠ్యపుస్తకాల్లో మార్పులతో సహా గత బీజేపీ ప్రభుత్వం తీసుకున్న అన్ని తిరోగమన నిర్ణయాలను సమీక్షిస్తామని కర్నాటకలో నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ మంత్రి ప్రియాంక ఖర్గే బుధవారం తెలిపారు. మత మార్పిడి నిరోధక చట్టం, గో హత్య నిరోధక చట్టంతో సహా బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అన్ని చట్టాలను కాంగ్రెస్ సమీక్షిస్తుందని చెప్పారు. కర్నాటకలో హిజాబ్ వివాదంపై కూడా మంత్రి స్పందించారు. హిజాబ్ సమస్యను చట్టపరంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శ్రేయస్సు, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

ఆటలు

నిర్ణయానికి సమయమున్నది

రిటైర్మెంట్‌పై ఊహాగానాల నేపథ్యంలో ధోనీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ విషయంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) కెప్టెన్ మహేంద్ర సింగ్ అనేక ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రకటనలలో అంతరార్థం ఇప్పటికీ ఎవరికీ అంతు చిక్కటం లేదు. అసలు ధోని మనసులో ఏమున్నదో అన్నదానిపై క్రీడాలోకంలో తీవ్ర ఆసక్తి నెలకొన్నది. ఈ తరుణంలో ధోని కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ టైటాన్స్‌తో క్వాలిఫైయర్ మ్యాచ్‌లో విజయం అనంతరం ఆయన మాట్లాడుతూ.. "నిర్ణయం తీసుకోవడానికి ఇంకా సమయం ఉన్నది. ఎందుకంటే తదుపరి ఐపీఎల్ వేళం ఈ ఏడాది డిసెంబర్‌లో ఉన్నది. నాకింకా 8 నుంచి 9 నెలల సమయం ఉన్నది. ఆ తలనొప్పి ఇప్పుడెందుకు?" అని ధోని అన్నాడు. అయితే, ధోని ప్రకటనతో ఐపీఎల్ నుంచి ఆయన నిష్క్రమిస్తారన్న వార్తలకు తాత్కాలికంగా తెరపడిందని క్రీడా నిపుణులు కొందరు తెలిపారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ మ్యాచ్‌లో విజయం సాధించిన సీఎస్‌కే.. పదోసారి ఐపీఎల్ ఫైనల్‌లో అడుగు పెట్టింది. చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్స్‌ను 15 పరుగుల తేడాతో ఓడించిన సీఎస్‌కే.. ఐపీఎల్ ట్రోఫీ రేసులో మరోసారి నిలిచింది.




విండీస్ క్రికెటర్ డెవాన్ థామస్‌పై ఐసీసీ సస్పెన్షన్ వేటు


న్యూఢిల్లీ : శ్రీలంక ప్రీమియర్ లీగ్ 2021లో ఫిక్సింగ్ పాల్పడ్డాడన్న అభియోగాల నేపథ్యంలో వెస్టిండీస్ వికెట్‌కీపర్, బ్యాటర్ డెవాన్ థామస్‌పై ఐసీసీ సస్పెన్షన్ వేటు వేసింది. థామస్‌పై సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని.. శ్రీలంక క్రికెట్, ఎమిరేట్స్ క్రికెట్ బోర్డ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్ యొక్క అవినీతి నిరోధక కోడ్‌ల ప్రకారం అతనిపై ఏడు అభియోగాలు మోపినట్టు వెల్లడించింది. వీటిపై విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని తెలిపింది. డెవాన్ థామస్ గతేడాదే టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతను విండీస్ తరపున ఒక టెస్ట్, 21 వన్డేలు, 12 టీ20లు ఆడాడు. ఇందులో మొత్తంగా 320 పరుగులు, 36 క్యాచ్‌లు, 4 రనౌట్లు, 8 స్టంపింగ్‌లు చేశాడు. టెస్టుల్లో, వన్డేల్లో బౌలింగ్ సైతం చేసిన థామస్.. ఫార్మాట్‌కు 2 చొప్పున 4 వికెట్లు పడగొట్టాడు.

ఒక్కో డాట్ బాల్‌కు 500 మొక్కలు : బీసీసీఐ

ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్-16లో భాగంగా బీసీసీఐ వినూత్న కార్యక్రమానికి శ్రీకరం చుట్టింది. 2023 ప్లే ఆఫ్స్ మ్యాచుల్లో నమోదయ్యే ఒక్కో డాట్ బాల్‌కు 500ల మొక్కల చొప్పున నాటాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్టు సమాచారం. మంగళవారం గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఎలిమినేటర్, క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచుల్లోనూ నమోదయ్యే డాట్ బాల్స్ లెక్కల ప్రకారం బీసీసీఐ మొక్కలు నాటనుంది. పర్యావరణ పరిరక్షణను బీసీసీఐ తీసుకున్న నిర్ణయం పట్ల నెటిజన్లు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మంగళవారం గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టీం.. 34 డాట్ బాల్స్, చెన్నై 38 డాట్ బాల్స్ వేశారు. ఈ లెక్కల ప్రకారం బీసీసీఐ 36 వేల మొక్కలు నాటనుంది. బుధవారం జరిగే లక్నో సూపర్ జెయింట్స్, ముంబయి మధ్య జరిగే ఎలిమినేటర్ మ్యాచ్, శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2, ఆదివారం జరిగే ఫైనల్లో వేసే డాట్ బాల్స్‌నూ బీసీసీఐ పరిగణనలోకి తీసుకోనుంది



నవచిత్రం



నాగశౌర్య

హీరో నాగశౌర్య తాజాగా నటిస్తున్న చిత్రం 'రంగబలి'. నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్‌ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోనాగశౌర్యకి జోడిగా యుక్తి తరేజ నటిస్తోంది.

మన ఊరిలో ఎవడ్రా ఆపేది..

పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'మన ఊరిలో ఎవడ్రా అపేది..' పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాట లోకల్‌గా ఉండే ప్రాముఖ్యతను వివరిస్తుంది. అనురాగ్ కులకర్ణి ఈ పాటని డైనమిక్‌గా పాడారు. నాగశౌర్య తన మాస్ డ్యాన్స్‌లతో పాటలో గ్రేస్ చూపించారు. జానీ మాస్టర్ అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. పవన్ బాసంశెట్టి, శ్రీ హర్ష ఈమని కలిసి సాహిత్యం అందించారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం జూలై 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. నాగ శౌర్య, యుక్తి తరేజ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: డీవోపీ: దివాకర్ మణి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్.



రవితేజ

ప్రభాస్ లేటెస్ట్‌గా నటిస్తున్న చిత్రం 'ఆదిపురుష్'. ఓమ్ రౌత్ డైరెక్షన్‌లో రూపొందిన ఈ చిత్రాన్ని రామాయణ ఇతిహాసంలోని ఓ ఘట్టంగా తెరకెక్కించారు. ప్రభాస్ రాఘవుడుగా, కృతి సనన్ సీతగా నటించిన ఈ చిత్రంలో సన్ని సింగ్ హనుమంతుడుగా, సైఫ్ అలీఖాన్ రావణుడు పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఈ మూవీ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఓ గొప్ప కథను వెండితెరపై చూడబోతున్నాం అనే ఆసక్తిని అందరిలోనూ క్రియేట్

జూన్ 6న తిరుపతిలో ప్రీ రిలీజ్ వేడుక

చేసింది. జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల్లో భారీ స్థాయిలో విడుదల కాబోతున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తిరుపతి వేదిక అవ్వడం విశేషం. జూన్ 6న తిరుపతిలో అత్యంత వైభవంగా ఈ వేడుకను మేకర్స్ నిర్వహించబోతున్నారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా మరికొన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్స్ చేయనున్నప్పటికీ శ్రీ వెంకటేశ్వరుడు కొలువైన తిరుపతి క్షేత్రంలో తొలి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగడం మరో విశేషం. భూషణ్ కుమార్, క్రిష్ణకుమార్, ఓమ్‌రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫైల్స్ రాజేష్ నాయర్, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్ ఈచిత్రానికి నిర్మాతలు.



కృతిసనన్, ప్రభాస్, సన్నిసింగ్

తెలుగులోనూ బ్లాక్‌బస్టర్ ఖాయం..

ఈనెల 5న విడుదలైన మలయాళం సినిమా '2018'. ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్‌తో ముందుకు సాగుతూ అద్భుతమైన వసూళ్ళను రాబడుతోంది. ఈ సినిమా మొదటి రోజు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కలెక్షన్స్ కేవలం రూ.1.85 కోట్లు మాత్రమే. కానీ అనూహ్యంగా ఈ సినిమా కేవలం మౌత్ టాక్‌తోనే పదిహేను రోజుల్లో 150 కోట్లకు పైగా వసూలు చేసింది. మలయాళంలో సంచలనం సృష్టిస్తున్న ఈ సినిమాను తెలుగులో నిర్మాత బన్నీ వాసు రిలీజ్ చేయనున్నారు. తెలుగులో ఈనెల 26న భారీ స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్రాన్ని మీడియా వారికి ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం జరిగిన



'2018'లో ఒక దృశ్యం

విలేకరుల సమావేశంలో చిత్ర దర్శకుడు జూడ్ ఆంథోనీ జోసెఫ్, సినిమాటోగ్రాఫర్ అఖిల్ జార్జ్, ఎడిటర్ చమన్ చక్కో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందని, నాది హామీ అని అన్నారు. 2018 ఆగస్టు నెలలో ఋతుపవనాల కారణంగా కురిసిన అధిక వర్షాలు వలన కేరళలో అధిక వరదలు సంభవించి, సుమారు 164 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కేరళ చరిత్రలో సుమారు ఓ శతాబ్దంలో ఇవే అతి పెద్ద వరదలు. దీన్ని బేస్ చేసుకుని దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. కేరళలోని ఒక మారుమూల పల్లెటూరు నేపథ్యంలో ఈ కథ జరుగుతుంది. టొవినో థామస్, కున్చాకో బోబన్, వినీత్ శ్రీనివాసన్, ఆసిఫ్ అలీ, లాల్, అపర్ణ బాలమురళి.. లాంటి ప్రముఖ నటీనటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు.

పులుల్ని వేటాడే పులిని ఎప్పుడైనా చూశావా...?

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై రవితేజ టైటిల్ రోల్ పోషిస్తున్న పాన్ ఇండియా సినిమా 'టైగర్ నాగేశ్వరరావు'. వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ప్రమోషన్‌లు వినూత్న పద్ధతిలో ప్రారంభమయ్యాయి. ఫియర్స్ అండ్ మెజెస్టిక్ ఫస్ట్-లుక్ పోస్టర్, ఆసక్తికరమైన కాన్సెప్ట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. రాజమండ్రిలోని ఐకానిక్ హేవ్‌లాక్ బ్రిడ్జ్ (గోదావరి) వద్ద గ్రాండ్‌గా ఈ ఫస్ట్-లుక్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రవితేజ ఫెరోషియస్ టైగర్‌లా రగ్గడ్ గెటప్‌లో కనిపించారు. ఈ పోస్టర్ వీడియోలో తెలుగు వెర్షన్‌కి వెంకటేష్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, జాన్ అబ్రహం, శివ రాజ్‌కుమార్, కార్తీ, దుల్కర్ సల్మాన్ వరుసగా హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషలలో అగ్ర హీరోలు టైగర్ నాగేశ్వరరావు ప్రపంచాన్ని పరిచయం చేశారు. ఇందులో 'జింకల్ని వేటాడే పులుల్ని చూసుంటావ్. పులుల్ని వేటాడే పులిని ఎప్పుడైనా చూశావా?' అని రవితేజ చెప్పిన డైలాగ్ ఆయన పాత్ర స్వభావాన్ని తెలియజేస్తోంది. సూపర్‌స్టార్ల వాయిస్ ఓవర్‌లు ప్రజంటేషన్‌ని మరింత ఆసక్తికరంగా మార్చాయి. ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వంశీ మాట్లాడుతూ,'ఫస్ట్‌లుక్‌ని ఇంత గ్రాండ్‌గా లాంచ్ చేసిన నిర్మాతలకు కృతజ్ఞతలు. రవితేజ అభిమానుల ఆకలి తీరేలా ఈ సినిమా ఉంటుంది. ఈ సినిమా చాలా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను. అక్టోబర్ 20న సినిమాని మిస్ కావద్దు' అని అన్నారు. 'కొన్ని దారి రాస్తుంది. కొన్ని నేను రాస్తాను .వాళ్ళు కష్టాలు రాస్తూ ఉంటారు. నేను గమ్యం రాసేస్తాను. నా రెక్కలు మీరు కోసేసిన నేలపై వుండి నింగిని రాసేస్తాను' ఇదీ మా టైగర్ నాగేశ్వరరావు' అని నిర్మాత అభిషేక్ అగర్వాల్ చెప్పారు. మయాంక్ మాట్లాడుతూ, 'ఫస్ట్ లుక్‌లో రవితేజ మునుపెన్నడూ కనిపించని విధంగా, డేంజరస్ లుక్‌లో కనిపిస్తున్నారు' అని తెలిపారు.

ఛాలెంజింగ్ రోల్ చేశా..

తేజ దర్శకత్వంలో అభిరామ్ హీరోగా అరంగేట్రం చేస్తున్న యూత్ ఫుల్‌లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి కిరణ్ నిర్మిస్తున్నారు. జూన్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ గీతికా తివారీ మీడియాతో ముచ్చటించారు. 'మాది మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్. గ్రాడ్యుయేషన్ తర్వాత కొన్ని కమర్షియల్ యాడ్స్ చేశాను. తర్వాత సినిమాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను.



గీతికా తివారి

టాలీవుడ్‌లో ఆడిషన్స్ ఇచ్చే క్రమంలో దర్శకుడు తేజని కలిస్తే, ఆయన ఈ సినిమా ఆడిషన్స్‌కి పిలిచారు. కొత్త వారిని పరిచయం చేయడంలో ఆయనది లక్కీ హ్యాండ్. ఆయన సినిమా ద్వారా లాంచ్ కావడం అదృష్టం. ఇందులో నా పాత్ర పేరు అహల్య. అమాయకత్వం నుంచి స్ట్రాంగ్‌అండ్ పవర్‌ఫుల్‌గా ఎదిగే పాత్ర. తనకి ప్రేమపై నమ్మకం ఉంటుంది. నాది చాలా కీలకమైన పాత్ర. చాలా కష్టాలు ఎదుర్కొంటూ వెళ్ళే ఈ పాత్ర ప్రయాణం నాకు చాలా నచ్చింది. అలాగే సవాలుగా అనిపించింది. తేజ హీరోయిన్‌లను అద్భుతంగా చూపించే మార్క్‌లోనే ఉంటుంది. అభిరామ్‌తో వర్క్ చేయడం ఎలా హ్యాపీగా అనిపించింది. ఆర్పీ పట్నాయక్ వండర్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో సదా అడ్వకేట్ పాత్రలో, చాలా స్ట్రాంగ్ రోల్ చేశారు.

మెప్పించే ది ట్రయల్

ఎస్ఎస్ ఫిల్మ్స్, కామన్ మేన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ది ట్రయల్'. స్పందన పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి రామ్ గన్నీ దర్శకుడు. స్మృతి సాగి, శ్రీనివాస్ కె నాయుడు నిర్మాతలు. లేటెస్ట్‌గా ఈ చిత్ర టీజర్‌ను రచయిత శ్రీకాంత్ విస్సా, సంగీత దర్శకుడు రఘు కుంచె, హీరో రక్షిత్ అట్లూరి చేతుల మీదుగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గన్నీ మాట్లాడుతూ, 'ఇదొక లేడీ ఓరియంటెడ్ కథ. ఓ మహిళ, ఆమె భర్త చుట్టూ జరిగే ఓ కాన్స్పిరసీ. ఒక సంఘటన జరుగుతుంది. ఆ సంఘటన చుట్టూ కథనం సాగుతుంది' అని తెలిపారు.

హీరో యుగ్‌రామ్ మాట్లాడుతూ,'మా దర్శకుడు,



వంశీ కోటు, స్పందన పల్లి, యుగ్ రామ్

ప్రొడ్యూసర్స్, నా తోటి ఆర్టిస్టులతో పాటు టెక్నీషియన్స్ అందరం చాలా కష్టపడి చేశాం. చిన్న సినిమాలా అస్సలు కనిపించదు. ట్రైలర్ ఇంకా బావుంటుంది. సినిమా కూడా మీ అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'ప్రతి హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయాలనుకుంటుంది. థ్రిల్లర్ సినిమా అయినా చాలా ఫన్‌గానూ ఉంటుంది' అని హీరోయిన్ స్పందన చెప్పారు. హీరో వంశీ కోటు మాట్లాడుతూ, 'ఈ సినిమాకు అసలు హీరో అంటే స్పందన. టీజర్ మాదిరిగానే సినిమా కూడా అందరినీ ఎట్రాక్ట్ చేస్తుంది' అని అన్నారు.

'మా డైరెక్టర్ రామ్ అద్భుతంగా వర్క్ చేశాడు. శర్వా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. మా ఆర్టిస్టులంతా చాలా బాగా నటించారు. స్పందన ఇంకా బాగా యాక్ట్ చేసింది. ఈ మూవీ మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని నిర్మాత సతీష్ వర్మ అన్నారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886